

S & D



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
సంపుటి 11 | సంచిక 71
మంగళవారం | 2 జనవరి 2018 | హైదరాబాద్ | పేజీలు 12+12 | వెల: రూ. 5.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత రుతువు, పుష్య మాసం, శుక్ల పక్ష తిథి : పౌర్ణమి ఉ.8.56, బహుళ పాడ్యమి తె.4.26, ఆరుద్ర మ.1.40, వర్జ్యం రా.10.19 నుంచి 11.43 వరకు, రాహుకాలం: మ.3.00 నుంచి 4.30 వరకు; దుర్ముహూర్తం: మ.8.24 నుంచి 9.12 వరకు తిరిగి రా.10.46 నుంచి 11.36 వరకు, సూర్యోదయం : ఉ. 6.50 గం; సూర్యాస్తమయం: సా. 5.49 గం.

ఉద్యోగుల గొప్పతనమే

- విద్యుత్ ఉద్యోగుల ప్రతిభ • 24 గంటల విద్యుత్‌కు రాత్రింబవళ్లు కృషి • ఉద్యోగులకు ప్రత్యేక ఇంక్రిమెంట్ • ఈ విద్యుత్ సంస్థల ఉద్యోగులదే • దేశం చూపు తెలంగాణావైపు • సీఎండీ ప్రభాకర్‌రావును ఆలింగనం చేసుకున్న సీఎం • విద్యుత్ ఉద్యోగులకు సీఎం కేసీఆర్ కితాబు

రైతులకు 24 గంటల పాటు ఉచితంగా నాణ్యమైన విద్యుత్ అందించిన ఘనత రాష్ట్ర విద్యుత్ సంస్థల ఉద్యోగులకే దక్కుతుందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. మూడున్నరేళ్ల వయస్సున్న సరికొత్త రాష్ట్రమైన తెలంగాణ సాధించిన అద్భుత విజయమని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అభివర్ణించారు. తీవ్ర సంక్షోభంలో ఉన్న విద్యుత్ రంగాన్ని నేడు అన్ని రంగాలకు 24 గంటల నిరంతరాయ, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసే విధంగా తీర్చిదిద్దిన ఘనత రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల ఉద్యోగులకే దక్కుతుందని ముఖ్యమంత్రి కితాబునిచ్చారు.దేశమంతా తెలంగాణవైపు చూసే విధంగా విద్యుత్ రంగంలో విప్లవాత్మక విజయాలు సాధించారని అభినందించారు.



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలంగాణ రాష్ట్రానికి ఇంత గొప్ప ఖ్యాతిని సముపార్జించి పెట్టిన విద్యుత్ ఉద్యోగులకు అభినందన పూర్వకంగా జనవరి 2018 నుంచి వర్తించేలా ప్రత్యేక ఇంక్రిమెంటు ఇస్తున్నట్లు సిఎం కేసీఆర్ ప్రకటించారు. తెలంగాణ ప్రజానీకమంతా విద్యుత్ శాఖ పనితీరు పట్ల తృప్తిగా, ఆనందంగా ఉన్నారని సిఎం చెప్పారు. జనవరి 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న నేపథ్యంలో సోమవారం ప్రగతి భవన్ లో జెన్ కో- ట్రాన్స్ కో సిఎండి డి.ప్రభాకర్ రావుతో జెన్ కో, ట్రాన్స్ కో, ఎస్.పి. డి.సి. ఎల్.,ఎన్.పి.డి.సి.ఎల్. అధికారులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ప్రభాకర్ రావును ఆలింగనం చేసుకుని అభినందించారు. విద్యుత్ సంస్థల డైరెక్టర్లు, సీనియర్ ఉద్యోగులను పేరు పేరునా పలకరించి ప్రత్యేక అభినందనలు తెలి పారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. విద్యుత్ శాఖ ఉద్యోగులు రాష్ట్రంలోని రైతులతోపాటు అన్ని వర్గాల నూతన సంవత్సర ఆనందాన్ని రెట్టింపు చేశారని, అందుకోసం విద్యుత్ ఉద్యోగులకు నూతన సంవత్సర కానుకగా ఒక ప్రత్యేక ఇంక్రిమెంటు ఇస్తున్నట్లు విద్యుత్ అధికారుల హర్షధ్వానాల మధ్య సిఎం ప్రకటించారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయడంతో ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలకు నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ అందిస్తున్న రాష్ట్రంగా చరిత్రలో నిలిచిపోతుందని సీఎం తెలిపారు. దశాబ్దాల పాటు రైతులు అనుభవించిన కరెంటు కష్టాలకు శాశ్వత విముక్తి కలిగించాలనే లక్ష్యంతో వ్యయ, ప్రయాసలకోర్చి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందించాలని నిర్ణయించాం. టిఆర్ఎస్ ఎన్నికల మానిఫెస్టోలో కూడా రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇవ్వలేదు. మానిఫెస్టోలో చెప్పక పోయినా రైతులకు అత్యంత అవసరమని

మిగతా 6లో







కిక్కు దించారు

మందుబాబులకు చుక్కలు చూపించిన పోలీసులు

- బ్రీత్ అనలైజర్ టెస్టులో దొరికిన టీవీ యాంకర్ ప్రదీప్ • 2,499 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు • ఢిల్లీలో 1,752, బెంగుళూరులో 1300 కేసులు • అడ్డంగా దొరికిన యాంకర్ ప్రదీప్

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడిపిన మందుబాబులకు పోలీసులు చుక్కలు చూపించారు. అర్ధరాత్రి హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు హల్‌చల్ చేశారు. మందుతాగిన వారిపై కేసులు నమోదు చేసి, వందలాది వాహనాలను సీజ్ చేశారు. న్యూయర్ వేడుకల సందర్భగా ఆదివారం రాత్రి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. సామాన్యులు నుంచి బడా బాబులు వరకు ఈ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికారు. చాలా వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. వారంతా రాత్రి విందు పార్టీల్లో పాల్గొని తిరిగి వెళుతూ పోలీసులకు పట్టుబడ్డారు. కొద్ది రోజులుగా న్యూయర్ వేడుకల సందర్భంగా తాగి కారు నడపొద్దని, నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ఈ హెచ్చరికలను ఎవరూ పట్టించుకోలేదు. తక్కువ మోతాదులో మందు తాగిన వారందరికీ మంగళవారం కుటుంబసభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చి, అనంతరం మేజిస్ట్రేట్ ముందు హాజరుపరుస్తారు. బ్రీత్ ఎనలైజర్ టెస్టులో నమోదు అయిన పాయింట్లనుబట్టి వారు శిక్షలు పడే అవకాశం ఉంది. బ్రీత్ అనలైజర్ టెస్టులో దొరికిపోయిన ప్రముఖుల్లో టీవీ యాంకర్ ప్రదీప్ కూడా ఉన్నారు.

ప్రదీప్‌కు జైలు తప్పదేమో! : ఈ క్రమంలోనే బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 45 వద్ద

మిగతా 6లో

రంజీ ట్రోఫీలో చరిత్ర సృష్టించిన విదర్భ

- ఏడు సార్లు చాంపియన్ ఢిల్లీని ఓడించి గెలిచిన జట్టు



గవర్నర్‌ను కలిసిన కేసిఆర్



- నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్ • నిరంతర విద్యుత్‌పై వివరణ • మర్యాదక పూర్వ భేటీయేనన్న సీఎంఓ

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్‌ను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సోమవారం సాయంత్రం కలిశారు. నూతన సంవత్సరం సందర్భంగా గవర్నర్‌ను సీఎం కేసీఆర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో 24గంటలపాటు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందించడంతో పాటు అన్ని రంగాలకు నిరంతర విద్యుత్ అందిస్తున్న విషయాన్ని గవర్నర్‌కు సీఎం వివరించారు. గవర్నర్‌కు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ పార్టీల నేతలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.

కేసిఆర్‌తో పవన్ మంతనాలు



- కొత్త పార్టీపై కేసీఆర్‌తో చర్చించిన పవర్ స్టార్ • వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అంశంపైనా మాటలు • రాజకీయ వర్గాల్లో మొదలైన కొత్త చర్చ • టీఎస్‌లో కేసీఆర్‌కు పవన్ మద్దతు?

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును జనసేన అధినేత, నటుడు పవన్ కళ్యాణ్ కలిశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు పవన్ కళ్యాణ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా కేసీఆర్‌ను పవన్ మర్యాదపూర్వకంగా కలిసినట్లు ప్రగతిభవన్ వర్గాలు వెల్లడించాయి. సీఎంతో భేటీ సందర్భంగా పవన్ కళ్యాన్ తాను కొత్తగా స్థాపించిన పార్టీ, వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ అంశాలు సైతం చర్చించినట్లు సమాచారం. కాగా, ఇలా అకస్మాత్తుగా పవన్ కల్యాణ్ స్వయంగా వెళ్లి కేసీఆర్‌ను కలవడంపై రాజకీయ వర్గాల్లో కొత్త చర్చ మొదలైంది. మరో ఏడాదిలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వానికి పవన్ మద్దతు పలికే అవకాశాలు ఉన్నాయని, అందుకే పవన్, కేసీఆర్ భేటీ జరిగిందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

విశ్వసనీయతకు పాతర



- ప్రజా సంకల్ప యాత్రలో వై.ఎస్.జగన్ ధ్వజం • మాట తప్పితే నేతలు ఇంటికి వెళ్లే రోజులు రావాలి • ప్రజలకు భయపడే టీడీపీ తన ఎన్నికల మ్యానిఫెస్టోను వెబ్‌సైట్ నుంచి తొలగించింది • మీ సలహాలతో నవరత్నాలను అమలుచేస్తా

(చిత్తూరు నుంచి సూర్య పొలిటికల్‌బ్యూరో ప్రత్యేక ప్రతినిధి) : విశ్వసనీయత అన్న పదానికి చంద్రబాబు నాయుడు పాతర వేశారని ప్రతిపక్ష నేత, వైసీపీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలు కొడతారేమో అనే భయంతో ఎన్నికల మ్యానిఫెస్టోను టీడీపీ తన పార్టీ వెబ్‌సైట్ నుంచి తీసేసిందని ఆయన అన్నారు. విశ్వసనీయత అనే పదాన్ని రాజకీయ నేతలు మర్చిపోయారని, మాట తప్పితే రాజీనామా చేసి ఇంటికి పోయే రోజు రావాలని అన్నారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా ఆయన సోమవారం చిత్తూరు జిల్లా చిన్నతిప్ప సముద్రంలో ప్రసంగించారు. "నాలుగేళ్ల చంద్రబాబు పాలన చూసిన తర్వాత సంతోషంగా ఎవరైనా ఉన్నారా? రైతులు, చేనేతలు, అక్కా చెల్లెమ్మలు, విద్యార్థులు, అవ్వాతాతలు ఎవరూ సంతోషంగా లేరు. చేనేతలకు ఇచ్చిన హామీ ఒక్కటి కూడా చంద్రబాబు నెరవేర్చలేదు. ప్రతి కులాన్ని ఎన్ని రకాలుగా మోసం చేయాలో అన్ని రకాలుగా ఆయన మోసం చేశారు. చేనేత కార్మికులకు ఒక్కటైనా మంచి జరిగిందా, వారికి రుణమాఫీ అయిందా అని అడుగుతున్నా. చేనేత కార్మికులకు బడ్జెట్‌లో రూ.1000 కోట్ల నిధిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లాకో చేనేత పార్క్ ఏర్పాటు చేస్తామని చెప్పి మాట తప్పారు. రుణమాఫీ విషయంలో అదే జరిగింది. రుణాలు కటలేదని బ్యాంకులు వడ్డీ మీద వడ్డీలను వేస్తున్నాయి. చంద్రబాబు వల్ల మంచి జరిగేది కూడా జరక్కుండా పోయింది. చేనేత కార్మికులు 35మంది చనిపోతే కనీసం 10మందికి కూడా రూ.5 లక్షలు ఇవ్వలేదు. ఏవిధంగా చేనేతలను చంద్రబాబు ఆదుకున్నాడో తెలియదు. బీసీలపై నిజమైన

మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

కొత్త ఏడాదైనా బతుకులు బాగుపడేనా?



- బీసీల సబ్ ప్లాన్ ఎక్కడ? • జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల పెంపు అమలు ఎప్పటికి? • అరకొర నిధులతో బీసీల సంక్షేమం సాధ్యమేనా? • బీసీల జనగణన ఎప్పటికి పూర్తవుతుంది? • అన్ని కుల సంఘాలకు భవన్‌లు, నిధులు కేటాయింపు సాధ్యం కాదా? • ఫెడరేషన్ల మాటే మరచిపోయిన సర్కార్ • బీసీ కార్పొరేషన్‌కూ నామమాత్రంగానే నిధులు • ఉపకార వేతనాలకై బడుగు విద్యార్థుల ఎదురు చూపులు • బిసిల రిజర్వేషన్లు 59 శాతానికి పెంచాలని డిమాండ్ • చట్ట సభలకు జనాభా ప్రకారం టికెట్లు కేటాయించాలి • స్థానిక సంస్థల కోటాలోనూ పెంచేలా చర్యలు చేపట్టాలి • బిసిలకు అన్ని జిల్లా కేంద్రాలలో 100 ఎకరాల స్థలం, నిధులు కేటాయించాలి • బిసి విద్యార్థుల పూర్తి ఫీజును ప్రభుత్వమే భరించాలి • విద్య, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రీమీలేయర్‌ను వెంటనే ఎత్తివేయాలని బీసీల డిమాండ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః కొత్త సంవత్సంంలోనైనా తమ బతుకులు బాగుపడతాయా? లేదా? అని బడుగులు సందేహం వ్యక్తం చేస్తు న్నారు. బీసీల సంక్షేమంపై గత ప్రభుత్వాల పాలనకంటే టీఆర్ఎస్ పాలనలో కొంత మెరుగైనప్పటికీ..పూర్తి స్థాయిలో ఆశించిన ఫలితాలు దక్కడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జనాభా దామాషా ప్రకారం చట్ట సభలకు రిజర్వేషన్లు కల్పించాలని బీసీలు చేస్తున్న ప్రధాన డిమాండ్‌ను అధికార టీఆర్ ఎస్‌తో పాటు విపక్షాలు సైతం పట్టించుకోవడం లేదు. జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచుకోవచ్చని ఓ తీర్పులో సుప్రీం కోర్టు వెల్లడించిన నేపథ్యంలో బడుగులు తమ రిజర్వేషన్లపై ప్రభుత్వాన్ని నిలదీ స్తూనే ఉన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం బీసీల జనగణను చేపట్టేందుకు వేసిన కమిటీ సైతం ఇంత వరకు ఆ వివరాలను వెల్లడించక పోవడంపట్ల ప్రభు త్వ చిత్తశుద్ధిని శంఖించాల్సిన పరిస్థితి ఏర్పడిందని బడుగులు వాపోతున్నారు. అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేయాలని చూస్తున్న సీఎం కేసీఆర్.. బీసీలలో అత్యధిక జనభా ఉన్న సామాజిక వర్గాలకే పట్టం గడుతున్నారని అత్యల్ప సంఖ్యాల వర్గాలు ఆరోపిస్తున్నాయి. కాగా.. బి.సి.ల సమస్యలపై చర్చించి వారి అభివృద్ధి చర్యలు తీసుకోవడానికి సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు

మిగతా 6లో

S & D

ఆరోగ్యశ్రీ పథకం బకాయిలు వెంటనే విడుదల చేయాలి: కిషన్ రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: టీఆర్‌ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆరోగ్య శ్రీ పథకం యొక్క లక్ష్యాలు నీరుగారిపోతున్నాయని బీజేఎల్పీ నేత జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేని కారణంగానే అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉమ్మడి రాష్ట్రంలో అమలవుతున్న ఈ పథకాన్ని నీరుగార్చడంలో ఉన్న ఔచిత్యమేమిటో అర్థం కావడం లేదన్నారు. ప్రచారార్భాటం కోసం రోజుకో కొత్త పథకాన్ని ప్రకటిస్తున్న ప్రభుత్వం, పేద ప్రజల ఆరోగ్యానికి ఉద్దేశించిన అత్యుత్తమమైన ఈ పథకంపై నిర్లక్ష్యం వహించడమంటే పేదల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నట్లేనని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య సేవలు అందిస్తున్న ప్రైవేటు వైద్యశాలలకు గత మార్చి 2017 నుండి ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదని తెలిపారు. దీంతో ఆరోగ్య శ్రీ పథకం కింద ఈ వైద్యశాలలకు రూ.600కోట్లకు పైగా బకాయిలు పేరుకపోయాయని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల ఆరోగ్య సేవల కోసం నిర్దేశించిన ఇహెచ్‌ఎస్ పథకం కింద రూ.250కోట్లకు పైగా బకాయిలు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. సకాలంలో వీటిని చెల్లించని కారణంగా అనేక ప్రైవేటు వైద్యశాలలు ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్య సేవలను నిరాకరిస్తున్నారని, దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ నెల 22లోగా ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించని పక్షంలో వైద్యసేవలను నిలిపిస్తామని ఆయా ఆసుపత్రుల యాజమాన్యం నిర్ణయం తీసుకున్నట్లు తెలిసిందని, వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని కిషన్ రెడ్డి సీఎం కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు.

ప్రగతిభవన్ కిటకిట

- భారీగా తరలివచ్చిన నేతలు, అధికారులు
- సీఎంకు వెల్లువెత్తిన శుభాకాంక్షలు
- శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీపడ్డ నేతలు







హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అధికార నివాసం ప్రగతిభవన్ సోమవారం కిటకిటలాడింది. కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపేందుకు ఉదయం నుంచే మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు, ఉన్నతాధికారులు ప్రగతిభవన్ బాట పట్టారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలియజేసేందుకు నేతలు పోటీపడ్డారు. ముఖ్యమంత్రిని కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన వారిలో శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్, డిప్యూటీ ముఖ్య మంత్రులు కడియం శ్రీహరి, మహమూద్‌అలీ, మంత్రులు లక్ష్మారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మహేందర్‌రెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి దంపతులు, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శేఖర్‌ప్రసాద్‌సింగ్‌తో పాటు పలువురు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీజీపీ మహేందర్‌రెడ్డి, సైబరాబాద్ కమీషనర్, సిటీ కమీషనర్, జీహెచ్‌ఎంసీ కమీషనర్ డాక్టర్ బి.జనార్ధన్‌రెడ్డి, ఐఏఎస్ అధికారులు ఎస్.కె. జోషి, సునీల్‌కుమార్, బీసీ కమీషన్ చైర్మన్ బీఎస్.రాములు, సభ్యుడు వకులాభరణం, ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు, డైరెక్టర్లు సల్లకొండ ఆశోక్‌కుమార్, ఆర్టీసీ ఎండీ రమణారావుతో పాటుపలువురు ఐఎఏస్, ఐపీఎస్ అధికారులు, సింగరేణి, ఆర్టీసీ అధికారులు,కార్పొరేషన్ల చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రముఖులు సిఎంకు శుభాకాంక్షలు తెలిపిన వారిలోఉన్నారు.



2018 సంగారెడ్డి సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సూర్య చైర్మన్ నూకారపు సూర్యప్రకాశరావు, ఆఫీసు సిబ్బంది.

చంద్రబాబుకు శుభాకాంక్షల వెల్లువ



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఉండవల్లిలోని తమ నివాసంలో చంద్రబాబు దంపతులు ముందుగా తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం సీఎస్ దినేశ్‌కుమార్, డీజీపీ మాలకొండయ్య, వివిధ శాఖల ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, టీడీపీ కార్యకర్తలు, మహిళా నేతలు సీఎంకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీ ఎండీసీ డైరీని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు.

త్వరలో ఉదయసముద్రం పూర్తి

- అప్రోచ్ కెనాల్ నిర్మాణం
- తుది దశలో టన్నెల్ నిర్మాణం
- సబ్ స్టేషన్, విద్యుత్ టవర్లు
- వారంలో పంపులు, మోటార్ల బిగింపు: హరీశ్‌రావు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ఉదయసముద్రం ప్రాజెక్టు పనులు వేగంగా సాగుతున్నాయి.త్వరలోనే ఈ ప్రాజెక్టు అందుబాటులోకి రానున్నది. ఫ్లోరైడ్ పీడిత, కరువు పీడిత ప్రాంతాల తాగు, సాగునీటి కోసం ఉద్దేశించిన ఉదయసముద్రం ప్రాజెక్టు ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి ఇరిగేషన్ అధికార యంత్రాంగం, ఏజెన్సీలు ప్రయత్నిస్తున్నాయి.నల్గొండ, నకిరేకల్, మునుగోడు,తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గాలలో లక్ష ఎకరాలకు ఈ ప్రాజెక్టు సాగునీరందించనున్నది.నల్లగొండ, నార్కెట్ పల్లి, చిట్యాల, మునుగోడు, రామన్నపేట, శాలిగౌరారం,నకిరేకల్ మండలాల్లోని 1 7 ఫ్లోరైడు పీడిత గ్రామాలకు సురక్షిత తాగు నీరుఅందించనున్నారు.ఉదయసముద్రం పూర్తయితే నల్లగొండ నియోజక వర్గంలో 24, 468 ఎకరాలు, నకిరేకల్ నియోజకవర్గం లో 62,476 ఎకరాలు, మునుగోడు లో 10,270 ఎకరాలు, తుంగతుర్తి అసెంబ్లీ సెగ్మెంటులో 2,784 ఎకరాలు సాగు లోకి రానున్నవి.ఎట్టి పరిస్తితులలోనూ ఈ ప్రాజెక్టు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి హరీష్ రావు ఇటీవల ఉదయ సముద్రం ప్రాజెక్టును సందర్శించినప్పుడు ఇరిగేషన్ అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులను ఆదేశించారు.దీంతో పనులు వేగవంతమైనవి. జనవరిలో బ్రాహ్మణ వెల్లంల రిజర్వాయర్ లోకి నీరు పడాలన్న హరీష్ రావు ఆదేశాల మేరకు ఈ రిజర్వాయర్ పనులు పూర్తి అవుతున్నాయి. 3 . 665 కిలోమీటర్ల పొడవనున్న కాలువకట్ట పనుల్లో 600 మీటర్ల రివిట్ మెంటు పనులు మినహా మిగతా పనులన్నీ పూర్తయ్యాయి.6.9 కిలోమీటర్ల అప్రోచ్ కెనాల్ పూర్తయింది. ,టన్నెల్ పనులు తుది దశలో ఉన్నవి.1 0. 625 కిలోమీటర్ల టన్నెల్ పనుల్లో 500 మీటర్లు మినహా టన్నెల్ పనులన్నీ పూర్తయ్యాయి.టన్నెల్ లైనింగ్ పనులు కూడా ముమ్మరంగా సాగుతున్నాయి.మోటార్లు, పంపుల బిగింపు పనులు ఈ వారంలో పూర్తి చేయ డానికి ప్రయత్నాలు జారుతున్నవి.ఉదయసముద్రం ప్రాజెక్టులో 92 మీటర్ల లోతున సర్జ్ పూల్ నిర్మాణం పూర్తవుతున్నది.ఉమ్మడి నల్గొండ జిల్లాలోని తాగునీటి, సాగునీటి పథకాల పురోగతిని హరీష్ రావు ప్రతి రోజూ వాట్స్ అప్ లో సమీక్షిస్తున్నారు. అధికార యంత్రాంగానికి తగిన సూచనలు చేస్తున్నారు.కాంగ్రెస్ హయాంలో పంపులు, మోటార్ల కొనుగోళ్ళు తప్ప సర్జ్ పూల్ నిర్మాణం, కాలువల తవ్వకాలు, సివిల్ పనులేవీ సాగలేదు.ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కు కావలసిన 220 కె.వి.సబ్ స్టేషన్ నిర్మాణం పనులు పూర్తయ్యాయి.33 విద్యుత్ టవర్ ల ఎరక్షన్ పనులు పూర్తయ్యాయి.ఉదయ సముద్రం ప్రాజెక్టు లెఫ్ట్ మెయిన్ కెనాల్ కింద 43, 000 ఎకరాలు, రైట్ మెయిన్ కెనాల్ కింద 57 ,000 ఎకరాలు సాగులోకి తీసుకురావాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.లెఫ్ట్ మెయిన్ కెనాల్ కింద మొదటి డిస్ట్రిబ్యూటరీ ద్వారా 40 చెరువులను నింపడానికి గాను ఫీడర్ చానళ్ళను తవ్వే పనులు ఊపందుకుంటున్నాయి. ముందుగా 50 వేల ఎకరాలకు సాగు నీరు అందించాలని , 60 చెరువులను నింపాలని మంత్రి ఆదేశించారు.ఈ మేరకు ఆయా పనులకు 'టైమ్ లైను' విధించారు. టార్గెట్ ప్రకారం పనులు పూర్తవుతున్నట్టు ఇరిగేషన్ అధికారులు చెప్పారు.50 వేల ఎకరాలకు సాకునీరందించడానికి మొత్తం 1500 ఎకరాల భూసేకరాన్ జరగవలసి ఉన్నది. ఇందులో 450 ఎకరాల భూసేకరణ పెండింగులో ఉంది.మంత్రి హరీష్ రావు సూచనల మేరకు జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ పెండింగ్ భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసేందుకు రెగ్యులర్ గా మానిటర్ చేస్తున్నారు.ఇక నల్లగొండ , కట్టంగూరు మధ్య అప్రోచ్ చానల్ పై 3.165 కిలోమీటర్ల మేర డబుల్ లైను రోడ్ బ్రిడ్జి పనులు వేగవంతం చేసారు. ఈ రోడ్ బ్రిడ్జి నిర్మాణం నెల రోజుల్లో పూర్తయ్యే అవకాశం ఉంది.



పోలవరం పనుల పురోగతిపై చంద్రబాబు సమీక్ష



అమరావతి, సూర్య బ్యూరో : పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై సీఎం చంద్ర బాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో 48వ సారి వర్చువల్ రివ్యూ జరిగింది. డిసెంబర్ 11 నుంచి డిసెంబర్ 31 మధ్య 21 రోజుల పాటు జరిగిన పనులను అధికారులు ముఖ్య మంత్రికి వివరించారు. రెండు నెలల విరామం తర్వాత పోలవరం ప్రాజెక్టు కోసం మళ్లీ తవ్వకం పనులను త్రివేణి సంస్థ తిరిగి మొదలుపెట్టిందని సీఎంకు తెలిపారు. జలవనరుల శాఖ అధికారులు ఈ 21 రోజులు 6.96 లక్షల క్యూబిక్ మీటర్ల మేర మట్టి తవ్వకం పనులు పూర్తిచేశామని చెప్పారు. 33,523 క్యూబిక్ మీటర్ల వరకు స్పిల్‌వే, స్టిల్లింగ్ బేసిన్ కాంక్రీట్ పనులు పూర్తయ్యాయని సీఎంకు తెలిపారు. 84.6 మీటర్ల మేర డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తయినట్లు సీఎంకు తెలియజేశారు. ఇప్పటివరకు 760.74 లక్షల క్యూబిక్ మీటర్ల వరకు తవ్వకం పూర్తి కాగా, మరో 286.44 లక్షల క్యూబిక్ మీటర్ల తవ్వకం పనులు జరగాల్సి ఉందని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు.

సాంకేతికతతో మనమే ముందుండాలి

- పాల దిగుబడి పెరగడం సంతోషం
- పంటదిగుబడులతో ప్రపంచ దృష్టి ఆకర్షించాలి
- అద్భుత సమయం అద్భుత కార్యక్రమాలు
- నీరు-ప్రగతి,వ్యవసాయంపై టెలికాన్ఫరెన్స్‌లో చంద్రబాబు

అమరావతి, సూర్య బ్యూరో : 2017 అద్భుతంగా సాగింది...2018 మరింత అద్భుతంగా ఉంటుందనడంలో సందేహం లేదు. రోజురోజుకూ రాష్ట్ర భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుంది. ఈ అద్భుత సమయంలో అద్భుత కార్యక్రమాలు చేపట్టడం నిజంగా అదృష్టం. ఈ స్ఫూర్తిదాయక కాలంలో రాష్ట్రంలో పనిచేయడం గొప్ప సంతృప్తిని ఇస్తుంది. అందరం ఆనందంగా, ఆరోగ్యంగా, ఒత్తిడి లేకుండా పనిచేద్దాం, అనుకున్న లక్ష్యాలను సాధిద్దాం అని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. నూతన సంవత్సరం మొదటిరోజైన సోమవారం నీరు-ప్రగతి, వ్యవసాయం పురోగతిపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గత ఏడాది మీ సహకారం అమోఘం..ఈ ఏడాది అంతకు రెట్టింపు సహకారం అందిస్తారని ఆశిస్తున్నాను. పని సంస్కృతి పెంచుకోండి.. పనిని ఆస్వాదించండి..పనిలో ఉల్లాసం పొందండి. గత ఏడాది జాతీయస్థాయిలో 40శాతం అవార్డులు మనకు వచ్చాయి,వచ్చే ఏడాది 60శాతం అవార్డులు మనరాష్ట్రానికే దక్కాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. నీరు,కరెంటు ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాం. ఊహించని ఫలితాలు సాధించాం. తాగేనీరు, తినే తిండి,పీల్చేగాలితో పాటు మన ఆలోచనల్లో కూడా స్వచ్ఛత ఉండాలన్నారు.

నీరు,విద్యుత్,గాలి సహకరిస్తే అద్భుతాలు : నీరు, విద్యుత్, గాలి సహకరిస్తే అద్భుతాలు సృష్టించవచ్చు. రాయలసీమలో గత డిసెంబర్ కన్నా 3.7మీటర్లు, గత మార్చితో పోలిస్తే 10మీటర్లు భూగర్భజలాలు పెరగడం నీరు-చెట్టు, నీరు-ప్రగతి విజయానికి నిదర్శనం. గత ఏడాది 30శాతం, ఈ ఏడాది 12.6శాతం వర్షపాతం తక్కువ నమోదు అయినా పంటల దిగుబడులు తక్కువగాకుండా చూశాం. సమర్ధ నీటినిర్వహణతో రూ.400కోట్లు విలువైన విద్యుత్ వినియోగం తగ్గించామని ముఖ్యమంత్రి అన్నారు.

పంటదిగుబడులతో ప్రపంచదృష్టి ఆకర్షించాలి : రబీలో ఈ ఏడాది 111% నాట్లు పడ్డాయంటూ, నాణ్యమైన దిగుబడులు రావాలన్నారు. శ్రీకాకుళం, ప్రకాశం,గుంటూరు జిల్లాలలో రబీ పంటరుణాల పంపిణీ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ ఏడాది 2లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు తక్కువ వాడారని, 1.01లక్షల టన్నుల క్రిమిసంహారక మందులు తక్కువ వినియోగించారని, మైక్రో న్యూట్రియంట్స్ ఉచితంగా అందించడం,సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. మన రాష్ట్రంలో నాణ్యమైన, పుష్టికరమైన పంట దిగుబడులు సాధించడం ద్వారా ప్రపంచదఎష్టిని ఆకర్షించాలని దిశానిర్దేశం చేశారు. రెయిన్ గన్స్ ఎన్ని ఉపయోగించారు? ఎంత ఫలితం సాధించారు? అనేది ఎప్పటికప్పుడు విశ్లేషించాలన్నారు.అవసరాన్ని బట్టి రాబోయే ఖరీఫ్ లో కూడా రెయిన్ గన్స్ వినియోగించి పంటలను కాపాడాలని సూచించారు. ఇప్పటివరకు 25వేల సోలార్ పంప్ సెట్స్ ఇచ్చామని, మరో 15వేల సోలార్ పంప్ సెట్స్ అందజేస్తున్నామని తెలిపారు. సోలార్ పవర్ వినియోగం వల్ల కాలుష్య సమస్యను అధిగమిస్తామన్నారు.

పాల దిగుబడి పెరగడం సంతోషం : ఆక్వాలో కాలుష్యం నియంత్రిం చాలి, ప్రజలు ఆంధ్రా ఆక్వాపైనే మొగ్గుచూపేలా చేయాలి. రాయలసీమలో నీరు అందుబాటులోకి రావడం వల్ల వ్యవసాయం పురోగతితోపాటు పాల దిగుబడి పెరిగింది. రోజువారీ పాల విక్రయాలు 50లక్షల లీటర్ల నుంచి 55లక్షల లీటర్లకు పెరిగాయి. ఏరువాక, జలసిరికి హారతి, వనం-మనం కార్యక్రమాల స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలి అని కోరారు.



సాంకేతికతతో మనమే ముందుండాలి : మన ఫైబర్ గ్రిడ్ ప్రారంభానికి వచ్చిన రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ట్వీట్ల ద్వారా రాష్ట్ర పురోగతిని ప్రశంసించడాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి. టెక్నాలజీ నమూనాగా మారాలి. ఉష్ణోగ్రతలు, గాలినాణ్యత, రోడ్డు ప్రమాదాలు అన్నింటినీ రియల్ టైమ్ లో పర్యవేక్షిం చాలి. విపత్తు నిర్వహణ సంస్థ మరింత క్రియాశీలం కావాలి అని సూచించారు. సమాజాన్ని సంతోషంగా ఉంచాలి : నరేగా నిధులను గరిష్టంగా వినియో గించుకోవాలి. గ్రామాలలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ పెంచుకోవాలి. మంగళవారం నుంచి జరిగే జన్మభూమి-మావూరు విజయవంతం చేయాలి. గ్రామస్థులు, వార్డు ప్రజలను భాగస్వాములను చేయాలి, అభివృద్ధి, సంక్షేమంపై చర్చించాలి. మనం సంతోషంగా ఉండాలి,సమాజాన్ని సంతోషంగా ఉంచాలి.కలిసి పనిచేద్దాం, లక్ష్యాలను చేరుకుందాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నూతన సంవత్సరం సందర్భంగా అధికార యంత్రాంగానికి మార్గదర్శకం చేశారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో వ్యవసాయం,అనుబంధ రంగాలు,విద్యుత్, జలవనరులు, గ్రామీణాభివృద్ధి, రియల్ టైం గవర్నెన్స్, అటవీశాఖల అధికారులు హరి జవహర్ లాల్, చిరంజీవి చౌదరి, రాంశంకర్ నాయక్, మురళి, అజయ్ జైన్, వెంకటేశ్వర రావు, రామాంజనేయులు, అహ్మద్ బాబు, ఇస్రో రాజశేఖర్, మల్లిఖార్జున రావు, ఇతర అధికారులు, జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

కోడెల కార్యాలయంలో కొత్త సంవత్సర వేడుకలు



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : నూతన సంవత్సరం సందర్భంగా నరసరావుపేటలోని స్పీకర్ కార్యాలయంలో అభిమానులు, నాయకులు, ప్రజల సమక్షంలో 100 కేజీల భారీ కేక్‌ను ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు, యువనాయకులు డాక్టర్ కోడెల శివరామ్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడున్నర సంవత్సరాలలో నరసరావుపేట ను ఎంతో అభివృద్ధి చేసుకున్నామని, ప్రజలు, మంత్రులు, అధికారుల సహకారంతో గత 70సంవత్సరాలలో జరగని అభివృద్ధి చేసి చూపించామన్నారు. కోటప్పకొండ, రైల్వే అండర్ బ్రిడ్జి ఇలా ఎన్నోచేసుకున్నామని, 2017లో చేసుకున్న అభివృద్ధి కన్నా 2018లో మరింత ముందుకు వెళదామని కోడెల పిలుపునిచ్చారు.

మత ఘర్షణలకు కాంగ్రెస్సే కారణం: బీజేపీ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: దేశంలో మత ఘర్షణలకు ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీనేనని అధికారం కోసం మత ఘర్షణలు సృష్టించే సంస్కృతి ఆ పార్టీదేనని బీజేపీ నేత నల్లు ఇంద్రసేనా రెడ్డి సంచలన ఆరోపణ చేశారు. సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కొత్త సంవత్సరంలోకి వచ్చినా కొత్త ఆలోచనలు మాత్రం ఆ పార్టీ నేతలు చేయడం లేదని, పాత ఆలోచనలతో రోత ఆరోపణలు చేస్తున్నా రని ఉత్తమ్‌పై మండిపడ్డారు. బీజేపీ మతకల్లోలాలు సృష్టించాలని చూస్తోందని ఉత్తమ్ అనడం విచారకరమన్నారు. ఎవరి హయాంలో మత ఘర్షణలు జరిగాయి...ఎంత మంది చనిపోయారు వీటికి కాంగ్రెస్ పార్టీ చర్చకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీది నీచమైన చరిత్ర అని స్వార్థ రాజకీయాల పార్టీ అని వ్యాఖ్యానించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నాడా? చర్చకు మీరు సిద్ధమేనా అంటూ ఇంద్రసేన సవాల్ విసిరారు. దేశాన్ని అనేక సంవత్సరాలు పాలించిన మీ కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు ఏం చేసిందో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ముస్లిం మహిళల గురించి ఏనాడైనా కాంగ్రెస్ నేతలు ఆలోచించారా? ముస్లిం మహిళల స్వేచ్ఛను కాపాడాలని ఎప్పుడూ కాంగ్రెస్ నేతలు ప్రయత్నం చేయలేదని ఇంద్రసేన దుయ్యబట్టారు.



అన్నదాతలను నిండా ముంచిన సర్కార్

- గిట్టుబాటు ధరకోసం నిలదీస్తే జైలుపాలు
- 24 గంటల విద్యుత్‌పై ప్రచార ఆర్భాటం
- సర్కార్ చేసిన నష్టాన్ని మరిపించడానికే ప్రచారాలు
- కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కోదండరెడ్డి

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: మూడున్నర ఏళ్ళలో తెలంగాణ ప్రభుత్వంలో రైతులు అనేక రకాల కష్ట నష్టాల పాలు అయ్యారని ఒక్క అంశంలో కూడా రైతులకు ప్రభుత్వం మేలు చేయలేదని రైతులు తీవ్రమైన అసహనం, ఆగ్రహంతో ఉన్నారని కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కోదండరెడ్డి ఆరోపించారు. ఈ విషయాన్ని తెలుసుకొని ఇప్పుడు 24 గంటల విద్యుత్ అంటు పెద్ద ఎత్తున ప్రచారాలు చేస్తూ కోట్లాది రూపాయలు వృదా చేస్తున్నారని, రైతులకు ఎలా మేలు చేస్తుందని కోదండరెడ్డి విమర్శించారు. సోమవారంనాడు గాంధీభవన్‌లో ఆయన ఉపాధ్యక్షులు అన్వేష్ రెడ్డితో కలిసి సమావేశంలో మాట్లాడారు.

కేసిఆర్ పాలనలో రైతులకు తీవ్రమైన అన్యాయాలు జరిగాయని, పెద్ద ఎత్తున రైతులు నష్టపోయారని కానీ రైతులను మభ్యపెట్టేందుకు కేసిఆర్ ఇప్పుడు 24 గంటల విద్యుత్ అంటు ప్రచార ఆర్భాటం చేస్తున్నారని, తెలంగాణలో విద్యుత్ సంస్కరణలను చేపట్టింది కాంగ్రెస్ అని ఆయన అన్నారు. టిడిపి హయాంలో విద్యుత్ ధరలు పెంచి, విద్యుత్ సక్రమంగ సరఫరా చేయకపోవడంతో పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగాయని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచిత విద్యుత్ను అందించడమే కాకుండా విద్యుత్ బకాయిలను, పాత కేసులను అన్ని రద్దు చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత రైతుల పరిస్థితి తీవ్ర అన్యాయం అయిపోయిందని, దేశంలో ఎక్కడా లేని విధంగా 3500 మంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారని, రైతులకు రైతు రుణ మాఫీ అంటు చెప్పిన కేసిఆర్ నాలుగు విడతలుగా చేయడంతో 36 లక్షల మంది రైతులకు ఇంతవరకు పట్టాదారు పాసు పుస్తకాలు అందలేదని ఆయన అన్నారు. ఆహార పంటలకు కానీ, వాణిజ్య పంటలకు కానీ సరైన గిట్టుబాటు ధరలు అందించలేదని, రైతులకు బేడీలు వేసి కేసులు పెట్టి జైళ్ళలో పెట్టారని విమర్శించారు. రైతులకు కేసులు పెట్టి వారిని దొంగలుగా చిత్రీకరించిన చరిత్ర కేసిఆర్ దేనని అలాంటి కేసిఆర్ రైతులను మభ్యపెట్టేందుకు 24 గంటల నిరంతర విద్యుత్ అంటు ప్రచారాలు రాజకీయ పబ్బం గడుపుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో 90 శాతం భూ గర్భజలాలు అడుగంటిపోయాయని నివేధికలు తేటతెల్లం చేస్తున్నాయని ముఖ్యమంత్రి జిల్లాతోపాటు, ముఖ్యమంత్రి నియోజకవర్గంలో కూడా భూగర్భజలాలు అడుగంటి పోయాయని ఇలాంటి పరిస్థితులో నిరంతర విద్యుత్ ఇవ్వడం వల్ల రైతులకు ఏ ప్రయోజనం ఉంటుందో కేసిఆర్ చెప్పాలని ఆయన అన్నారు. సాగునీటి సౌకర్యాలు అందుబాటులో లేకుండా విద్యుత్ ఉండడం వల్ల ప్రయోజనం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వ్యవసాయ పంటల భీమా విషయంలో ఇప్పటి వరకు సరైన విధానం లేదని భీమా విధానం వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం లేకపోగా, భీమా కంపెనీలు చాల లాభ పడ్డాయని అన్నారు. రైతులకు ఎకరాకు 4 వేల పెట్టుబడి పథకం అయినా, 24 గంటల విద్యుత్ అయినా ఇవన్నీ ఎన్నికల కోసం చేస్తున్న ఎత్తుగడలే తప్ప రైతుల ప్రయోజనాలను ఆశించి చేయలేదని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా, రైతులకు గౌరవం ఇవ్వకుండా ఓట్ల కోసం కేసిఆర్ రైతులను మభ్యపెట్టలని చూస్తున్నారని, కేసిఆర్ మాయ మాటలను రైతులు విశ్వసించరని ఆయన అన్నారు.



దేవాలయాల్లో పోటెత్తిన భక్తులు

- యాదాద్రిలో కిలోమీటర్ల మేర క్యూ
- చిలుకూరులో కిమీల మేర క్యూకట్టిన భక్తులు
- నాలుగు కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌కు అంతరాయం

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః కొత్త సంవత్సర వేడుకలను పురస్కరించుకొని దేవాలయాల్లో దేవుని దర్శించుకునేందుకు భక్తులు పొటెత్తారు. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలలో భక్తులు కిలోమీటర్ల మేర క్యూలో నిల్చొని స్వామివారిని దర్శించుకున్నారు. యాదాద్రి లక్ష్మినరసింహ్మస్వామిని దర్శించుకునేందుకు వేల సంఖ్యలో భక్తులు రావడంతో గుట్ట ఒక్కసారిగా భక్తులతో కిటకిటలాడింది. చిలుకూరు బాలాజీ ఆలయానికి భక్తులు పోటెత్తారు. అలాగే హైదరాబాద్ నగరంలోని ప్రముఖ దేవాలయాలు, రాష్ట్రంలోని అన్ని ప్రముఖ దేవాలయాల్లో భక్తుల సందడి కొనసాగింది. చిలుకూరులో సోమవారం ఉదయం 10గంటల వరకు సాధారణంగా కనిపించిన భక్తుల సంఖ్య అనంతరం ఒక్కసారిగా పెరిగిపోయింది. ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు వాహనాల్లో రావడంతో సుమారు నాలుగు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది. దీంతో బాలాజీని దర్శించుకొనేందుకు కిలోమీటర్ దూరం నుంచి భక్తులు కాలి నడకన ఆలయానికి చేరుకుంటున్నారు. మధ్యాహ్నం మూడు గంటల వరకు సుమారు 60 వేల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్టు ఆలయ అధికారులు వెల్లడించారు. మూడు వరుసల్లో స్వామి వారి దర్శనానికి భక్తుల్ని అనుమతించారు.

జన్మభూమి పవిత్ర కర్తవ్యం

- జన్మభూమి-మాఊరును విజయవంతం చేద్దాం
- సమస్యలు పరిష్కారం చెయ్యడానికి 1100 కాల్ సెంటర్ ఏర్పాటు
- చంద్రబాబు స్వీయ గళంతో విడుదల చేసిన శ్రవణ సందేశాలు
- స్వచ్ఛాంధ్రప్రదేశ్, విద్య-వికాసం, మౌలిక సదుపాయాలు

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 5వ విడత జన్మభూమి–మా ఊరు కార్యక్రమంతో మంగళవారం ప్రజల వద్దకు వెళుతోంది. పదిరోజుల పాటు కొనసాగే ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం సందర్భాం పాలనా యంత్రాంగమంతా అంతా ప్రజల ముంగిటకు తరలి వెళ్లనుంది. జనచేతనకు, సమస్యల తక్షణ పరిష్కారం కోసం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వీయ గళంతో ధ్వనిముద్రితం చేసి విడుదల చేసిన శ్రవణ సందేశ పాఠం ఇలా ఉంది. అందరికీ నమస్కారం..జన్మభూమి–మా ఊరుతో ఐదోసారి ప్రజల వద్దకు ప్రభుత్వం వస్తోంది. ఈ పది రోజులూ, పాలన మొత్తాన్ని మీ ముంగిటకు తీసుకువస్తున్నాం. ఈ అతిపెద్ద కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘ సభ్యుల దగ్గర నుంచి ప్రభుత్వాధికారుల వరకు పాలనా వ్యవస్థలోని అందరూ మీ ఊరిలో మీకు అందుబాటులో ఉంటారు. కుటుంబంలో ప్రతి ఒక్కరూ బావుంటేనే ఊరు సంతోషంగా ఉంటుందని నా నమ్మకం. రాష్ట్రంలో కనీసం 80 శాతం ప్రజల్లో సంతృప్తి కలగాలని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ఆర్థిక అసమానతలు తగ్గించే దిశగా ప్రతి కుటుంబం నెలకు కనీసం పది వేల రూపాయలు తగ్గకుండా ఆదాయం సంపాదించుకునే మార్గాలు చూపించాలనే సంకల్పంతో పనిచేస్తున్నాం. కుటుంబ వికాసం, సమాజ వికాసానికి నిరంతరం కృషి చేస్తున్నాం. ప్రజలే ముందు అనేది ప్రభుత్వ విధానం. అవినీతి రూపుమాపడానికి, సత్వరం సమస్యలు పరిష్కారం చెయ్యడానికి 1100 కాల్ సెంటర్ ఏర్పాటు చేశాం. దేశంలో ఎక్కడా లేని విధంగా రియల్ టైమ్ గవర్నెన్స్‌తో పాలనలో పారదర్శకతను, వేగాన్ని పెంచాం. మన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్టును ప్రారంభించుకున్నాం. ఇది ప్రభుత్వాన్ని మీకు మరింత దగ్గర చేస్తుంది. ప్రతి ఇంటిని విజ్ఞాన ఖనిగా మారుస్తుంది. జన్మభూమి–మాఊరులో అర్హులైన వారికి పింఛన్లు, రేషన్ కార్డులు అందిస్తాం. చంద్రన్న బీమా కింద రక్షణ కల్పిస్తాం. రైతన్న రుణం తీర్చుకునేందుకు మూడోవిడత రుణ ఉపశమనం కూడా చేస్తున్నాం. డ్వాక్రా సంఘ సభ్యులకు వడ్డీయే కాకుండా, పెట్టుబడి సహాయం కూడా అందిస్తున్నాం. జన్మభూమి–మాఊరులో వచ్చిన ఫిర్యాదుల్ని పరిష్కరించడం, ప్రభుత్వ పథకాలకు సంబంధించి అర్హులకు లబ్ది జరిగేలా చూడటం, లబ్ధిదారులకు సాయం చేయడం, ఫిర్యాదులు స్వీకరించడం, అధికారుల్లో జవాబుదారీతనం పెంచడం ప్రభుత్వం ముందున్న కర్తవ్యం. జన్మభూమి–మాఊరు కార్యక్రమం లక్ష్యం అదే. సంక్షేమం–సంతృప్తి, ఆరోగ్యం–ఆనందం, స్వచ్ఛాంధ్రప్రదేశ్, విద్య–వికాసం, మౌలిక సదుపాయాలు, సహజవనరులు– అభివృద్ధి, వ్యవసాయం–అనుబంధరంగాల అభివృద్ధి, సుపరిపాలన–టెక్నాలజీ వినియోగం, విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్–పేదరికంపై గెలువు ఇలా అన్నీ కలిపి మొత్తం 9 అంశాలు – ఒక్కోరోజు ఒక్కో అంశంపై దృష్టిసారిద్దాం. సమగ్ర చర్చ చేద్దాం. ప్రణాళికలు రూపొందించుకుందాం. చివరిరోజు జన్మభూమి– మాఊరు కార్యక్రమాల్లో ప్రతిభ చాటిన వారికి, విజేతలకు పురస్కారాలిచ్చి ఆనందలహరిని జరుపుకుందాం. 2017లోని మంచి చెడులను విశ్లేషించుకుని నూతన సంవత్సరం–2018లోకి అడుగుపెట్టాం. కొత్త ఏడాదిలో మన మనసును, మన పరిసరాలను, సమాజాన్ని మరింత స్వచ్ఛంగా వుంచుకుందాం. వినూత్నంగా ఆలోచించి సరికొత్త ఉత్సాహంతో ముందడుగు వేద్దాం. నవ్యాంధ్రప్రదేశ్ అన్ని రంగాలలో ముందు నిలవాలనేదే మన ఆశయం. ఇందుకు మనందరం చేయిచేయి కలిపి సాగుదాం, కష్టపడదాం. మనందరి పవిత్ర కర్తవ్యంగా భావించి జన్మభూమి–మాఊరులో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని ఫలవంతం చేద్దాం. మీ అందరికీ నూతన సంవత్సర – సంక్రాంతి శుభాకాంక్షలు. జైహింద్.. జై జన్మభూమి..మీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



అందరికీ నమస్కారం : జన్మభూమి–మా ఊరుతో ఐదోసారి ప్రజల వద్దకు ప్రభుత్వం వస్తోంది. ఈ పది రోజులూ, పాలన మొత్తాన్ని మీ ముంగిటకు తీసుకువస్తున్నాం. ఈ అతిపెద్ద కార్యక్రమంలో ప్రజాప్రతినిధుల దగ్గర నుంచి ప్రభుత్వాధికారుల వరకు పాలనా వ్యవస్థలోని అందరూ మీ ఊరిలో మీకు అందుబాటులో ఉంటారు. నవ్యాంధ్రప్రదేశ్ అన్ని రంగాలలో ముందుని లవాలనేదే మన ఆశయం. ఇందుకు మనందరం చేయిచేయి కలిపి సాగుదాం, కష్టపడదాం. మనందరి పవిత్ర కర్తవ్యంగా భావించి జన్మభూమి–మాఊరులో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని ఫలవంతం చేద్దాం. మీ అందరికీ నూతన సంవత్సర–సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. జైహింద్..జై జన్మభూమి.. మీ ముఖ్యమంత్రి, నారా చంద్రబాబునాయుడు, ఈ శ్రవణ సందేశాలు ఆకాశవాణిలో, చరవాణిలో ప్రసారం కానున్నాయి.

నేరం చేయాలంటేనే భయపడాలి

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : భవిష్యత్తులో ఎవరైనా నేరం చేయాలంటేనే భయపడే పరిస్థితి రావాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పోలీసులకు సూచించారు. ఇటీవల రాజమహేంద్రవరంలోని మసీదులో మౌజన్ హత్య కేసుపై రియల్ టెం గవర్నెన్స్ సెంటర్ నుంచి సోమవారం ఆయన సమీక్షించారు. 48 గంటల్లోనే నిందితుడిని ఉరవకొండలో అరెస్టుచేయడంపై ముఖ్యమంత్రి పోలీసులను అభినందించారు. ఈ సందర్భంగా ఈ హత్యకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ ముఖ్యమంత్రికి వివరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. గతంలో కాకినాడలో చిన్నారి అపహరణ కేసును కూడా గంటల వ్యవధిలోనే ఛేదించగలిగామని, నేర పరిశోధనలో సాంకేతికత పెద్దఎత్తున వినియోగించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. నేర నిరోధంలో పోలీసులు తీసుకుంటున్న చర్యల్ని సీఎంకు డీజీపీ మాలకొండయ్య వివరించారు. ఇక నుంచి ఆంధ్రప్రదేశ్‌లో నేరం చేసి తప్పించుకొనే పరిస్థితులు ఉండడానికి వీలు లేదని సీఎం అన్నారు. రాజమహేంద్రవరం నగరం లాలా చెరువు ప్రాంతంలో ఓ ప్రార్థనా మందిరంలో మౌజన్‌గా సేవలందిస్తున్న మహ్మద్ ఫరూక్‌ను గురువారం అర్ధరాత్రి హత్యచేసిన ఘటన సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే.

ప్రజాసంకల్పయాత్ర 49వ రోజు సాగిందిలా



చిత్తూరు, మేజర్‌న్యూస్ : అశేష ప్రజానీకం తరలిరాగా, వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో వైఎస్ జగన్ 49వ రోజు ప్రజాసంకల్పయాత్రను ప్రారంభించారు. ప్రస్తుతం చిత్తూరు జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోన్న పాదయాత్ర సోమవారం (49వ రోజు) ముదివేడు నుంచి ప్రారంభమైంది. టీటీడీ అర్చకుల సమక్షంలో వేంకటేశ్వరస్వామికి జగన్ ప్రత్యేక పూజలు చేశారు. నేటి పాదయాత్ర కడప క్రాస్‌రోడ్డు, నడింపల్లి, ఆర్‌సీ కురవపల్లి, గడ్డెత్తుపల్లి, నల్లగుట్టపల్లి, కాయలపల్లి, అడ్డగింతవారిపల్లి, చిలకవారిపల్లి, రేగంటివారిపల్లి, సీటీఎం క్రాస్ రోడ్స్ మీదగా సీటీఎం వరకు కొనసాగింది.

సీఎం కేసీఆర్‌ను కలిసిన మంత్రి ఇంద్రకరణ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః నూతన సంవత్సరం సందర్భంగా ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుని యాదగిరిగుట్ట, పెద్దమ్మ గుడి, గణేష్ ఆలయ వేద పండితులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి..సీఎం కేసీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు రమణాచారి, దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ శ్రీనివాస రావు, కొమురవెల్లి ఆలయ ఈవో రామకృష్ణ ఉన్నారు.

ఆలయాల్లో భక్తుల మధ్య వ్యత్యాసాలు లేకుండా చర్యలు

మొగల్తూరు,సూర్యబ్యూరో: దేవాలయాల్లో భక్తుల మధ్య సాధారణ, ప్రత్యేక అనే వ్యత్యాసాలు లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామని దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు తెలిపారు.సోమవారం మంత్రి సూర్యప్రతినిధితో మాట్లాడుతూ ఆలయాల సందర్శనానికి వచ్చే ప్రత్యేక భక్తులకు పూర్ణకలశంతో స్వాగతం పలికే విధానంలో మార్పులు తీసుకు వచ్చామన్నారు. రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, సుప్రీం కోర్టు, హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు ఆయా ఆలయాలకు ఎన్నిసార్లు వచ్చినా పూర్ణ కలశంతో స్వాగతం ఉంటుందన్నారు. మిగిలిన ప్రత్యేక భక్తులకు మొదటిసారి దర్శనానికి వచ్చినప్పుడు మాత్రమే పూర్ణ కలశ స్వాగతం ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల ప్రజలు నివసిస్తున్న ప్రాంతాల్లో ఏడాదికి 500 దేవాలయాలను నిర్మించాలని లక్ష్యంగా నిర్దేశించామన్నారు. ఒక్కో ఆలయానికి రూ.5 లక్షల నుంచి 8 లక్షల వరకు వ్యయం చేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది ఇప్పటివరకు 150 ఆలయ నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. ఆ ఆలయాల్లో ఆయా సామాజికవర్గాలకు చెందిన వారినే అర్చకులుగా నియమించి వారికి గౌరవ వేతనం ఇచ్చే యోచనలో ఉన్నామని వివరించారు. ప్రధాన ఆలయాలను అభివృద్ధి చేస్తున్నామని, శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానాన్ని రూ.250 కోట్లు, విజయవాడలోని కనకదుర్గ ఆలయాన్ని రూ.200 కోట్లు, శ్రీకాళ హస్తీశ్వరుని ఆలయాన్ని రూ.150 కోట్లతో అభివృద్ధి



చేస్తున్నామని మంత్రి తెలిపారు. అన్నవరం, సింహాచలం, ద్వారకాతిరుమల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఆయా ఆలయాల వద్ద ఆధ్యాత్మిక పవిత్రతకు భంగం కలగకుండా అన్నదానం, విద్య, వైద్యం తదితర కార్యక్ర మాల నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యా ప్తంగా ఆలయాలు, మఠాలకు చెందిన సుమారు రెండు లక్షల ఎకరాలు అన్యాక్రాంతమ య్యాయన్నారు. వాటిని స్వాధీనం చేసుకోవడానికి న్యాయస్థా నాలను ఆశ్రయించామని, ఇప్పటివరకు కోర్టుల నుంచి వచ్చిన తీర్పుల ప్రకారం 50 వేల ఎకరాలవరకు స్వాధీనం చేసుకున్నామని ఆయన వివరించారు.

సాగరతీరంలో గూగుల్ సెంటర్

గూగుల్ ఎక్స్‌తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం

(విశాఖపట్నం నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్స్‌కు వేదికగా మారుతోంది. లేటెస్ట్ టెక్నాలజీని అందిపుచ్చుకుని ముందుకు సాగుతోంది. ఐటీ రంగంలో పరిశోధనలు చేసి నూతన ఆవిష్కరణలు చేసే గూగుల్ ఎక్స్ డెవలప్‌మెంట్ సెంటర్ సాగరతీరానికి రానుంది. ఇదే జరిగితే ఏపీ ప్రపంచానికి మార్గదర్శకం అవుతుందంటున్నారు ఐటీ నిపుణులు. టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ముందున్న ఆంధ్రప్రదేశ్ ఐటీ రంగంలో శరవేగంగా దూసుకువెళ్తుంది. పాలనలో ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటుంది. అన్ని రంగాలను టెక్నాలజీతో అనుసంధానం చేస్తోంది. విశాఖను ఐటీ హబ్‌గా మార్చేందుకు కృషి చేస్తోంది. ఇప్పటికే సాగరతీరంలో ఫిన్ టెక్ వ్యాలీ, ఇన్నోవేషన్ సొసైటీని ప్రారంభించిన ఐటీ శాఖ.. ఇప్పుడు గూగుల్ ఎక్స్‌తోనూ ఎంఓయూ కుదుర్చుకుంది. రాష్ట్రంలో ఇంటింటికీ ఇంటర్నెట్ సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్రపతి చేతుల మీదుగా ఫైబర్‌గ్రిడ్‌ను ఆవిష్కరించారు. అండర్ గ్రౌండ్ ఫైబర్ కేబుల్ ఖర్చుతో కూడిన వ్యవహారం కావడంతో పట్టణాల్లో విద్యుత్ స్థంభాలపై కేబుల్స్ ఏర్పాటు చేస్తున్నారు. గ్రామాల్లో ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి గూగుల్ ఎక్స్ కు చెందిన లూన్ టెక్నాలజీని ఉపయోగించుకోవాలని నిర్ణయించుకున్నారు. గూగుల్ ఎక్స్ ఇన్నోవేటివ్‌గా రూపొందించిన లూన్ టెక్నాలజీ ద్వారా మరుమూల గ్రామాలకు సైతం ఇంటర్నెట్ సౌకర్యం అందనుంది. బెలూన్ ద్వారా నిర్దేశిత ప్రాంతానికి హై స్పీడ్ ఇంటర్నెట్‌ను అందుబాటులోకి తేవడమే లూన్ టెక్నాలజీ. కేబుల్స్ అవసరం లేకుండా విద్యుత్ కిరణాల ద్వారా డేటా ట్రాన్స్ మిట్ అయ్యే సిస్టం. దీనినే ఫ్రీ స్పేస్ ఆప్టికల్ కమ్యూనికేషన్ సిస్టం అంటారు. సెకనుకు 20 జీబీ వేగంతో డేటా పంపుతుంది. ఇందుకోసం ప్రతి ఇరవై కిలోమీటర్లకు ఒక రూఫ్ టాప్ బాక్సును ఏర్పాటు చేస్తారు. గూగుల్ ఎక్స్‌తో ఒప్పందం ప్రకారం ఏపీలో ఫైబర్ నెట్ చేరలేని ప్రాంతాల్లో లూన్ టెక్నాలజీ ద్వారా హై స్పీడ్ ఇంటర్నెట్‌ను



అందుబాటులోకి తెస్తారు. దీని కోసం ప్రస్తుతం 2వేల రూఫ్ టాప్ బాక్స్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ఐటి కంపెనీలు నాలుగు రకాలు. ఇందులో మొదటి రకమైన బీపీవోలు, కెపివోలు, ఐటీఈఎస్ వంటివి బ్యాక్ ఆఫీసు వ్యవహారాలు నిర్వహిస్తాయి. ఇందులో సాధారణ స్థాయి ఉద్యోగులు ఉంటారు. రెండో రకం టీసియస్ , విప్రో, యాక్సెంచర్ వంటి సర్వీస్ బేస్డ్ కంపెనీలు. ఇవి ఇతర సంస్థలకు సాఫ్ట్ వేర్ రూపొందించి సేవలందిస్తాయి. మూడో రకం స్టార్టప్ కంపెనీలు వెంచర్ క్యాపిటల్ ఫండింగ్‌తో నడుస్తాయి. కొత్త కొత్త ఆలోచనలతో ముందుకువస్తాయి. ఇక నాలుగో రకం హై ఎండ్ టెక్నాలజీ ఉపయోగించి పరిశోధనలు చేస్తుంటాయి. వీటిలో ఉద్యోగుల కనీస వేతనం లక్షల్లోనే ఉంటుంది. ఇవన్నీ అగ్రశ్రేణి కంపెనీలు. అటువంటి వాటిలో గూగుల్ ఒకటి. ఇందులో ఒక విభాగం గూగుల్ ఎక్స్. ఇది ప్రజల సమస్యలకు పరిష్కారమార్గాలు కనిపెట్టడమే లక్ష్యంగా పరిశోధనలు చేస్తుంది. అలాంటి గూగుల్ ఎక్స్ విశాఖకు వస్తే ఉద్యోగావకాశాలు పెరగడమే కాకుండా ఏపీ ఐటీ రంగంలో మరింత అభివృద్ధి చెందుతుందని నిపుణులు చెబుతున్నారు.

అధికారుల సహకారంతోనే అభివృద్ధి : సిఎం చంద్రబాబు

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు ఉమ్మడిగా వేడుకలు నిర్వహించుకునే సంస్కృతి ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడ సమీపంలోని బరంపురంలో ఆలిండియా సర్వీసెస్ సెలబ్రేషన్స్‌లో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ అధికారుల సహకారంతో మూడేళ్ళలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దామన్నారు. భవిషత్తులోనూ వారి సహకారం ఇలాగే ఉండాలని విజ్ఞప్తి చేశారు. 2017లో పోలవరం ప్రాజెక్టును కీలక స్థాయికి తెచ్చామని, పట్టిసీమ ద్వారా 105 టీఎంసీల నీటిని అందించి కోస్తా లో ఖరీఫ్ పంటలను కాపాడామన్నారు. భవిష్యత్‌లో అధికారుల సహకారం ఉంటే మరెన్నో విజయాలు సాధించి రాష్ట్ర ప్రజలకు ఉజ్వల భవిషత్తును ఇవ్వగలుగుతామన్నారు. భారత్‌లో కుటుంబ వ్యవస్థ ఘనమైనదని, ఆదర్శవంతమైనదని ముఖ్యమంత్రి ప్రశంసించారు. మహిళల సహకారం, తోడ్పాటు లేకపోతే ఎంతటి ప్రజాపాలకులైనా, అధికారులైనా విధులు సక్రమంగా నిర్వహించలేరని పేర్కొన్నారు. తన భార్య హెరిటేజ్ వ్యాపారాన్ని సమర్ధంగా నిర్వహించడమే కాకుండా కుటుంబాన్నీ చక్కగా చూసుకోవడం మూలంగానే తాను పరిపాలనపై దృష్టి పెట్టగలిగానన్నారు.

బిసి కుల సంఘాలకు భూమిని కేటాయించాలి

సీఎం కేసీఆర్‌కు బీసీ నేత ఆర్.కృష్ణయ్య బహిరంగ లేఖ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: బీసీ కుల సంఘాలకు భూమిని కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన సీఎం కేసీఆర్‌కు బహిరంగ లేఖ రాశారు. ఎంతో ఉదార హృదయంలో మొన్న కురుమ గొల్ల, యాదవ హాస్టల్ కు 10 ఎకరాల స్థలం–10 కోట్లు మంజూరు చేసి శంఖుస్థాపన చేశారు. ఇటీవల రెడ్డి హాస్టల్ కు 15 ఎకరాల స్థలం, 15 కోట్ల రూపాయలు మంజూరు చేశారు. వీరశైవులకు, క్రిస్టియన్లకు కేటాయించారు. అదుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే బి.సి జాబితాలో 112 కులాలు ఉన్నప్పటికీ ఉనికిలో ఉన్న దాదాపు 66 కులాలకు కూడా హాస్టళ్ళకు, కమ్యూనిటి హాళ్ళకు భవనాలు లేవు. ఈ కులాల వారికి కూడా హాస్టళ్ళకు, భవనాలకు స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మున్నూరు కాపు, ముదిరాజ్, గౌడ, పద్మశాలి, విశ్వ బ్రాహ్మణ, వడ్డెర, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, ఉప్పర, రజక (చాకలి), నాయి బ్రాహ్మణ (మంగలి), పెరిక, మేదర, మేర, బెస్త, పూసల, జంగం, లింగాయత్, వీర భద్రియ, బట్రాజు, అరెకటిక, గాండ్ల, వంజరి, వంశీరాజ్, వాల్మీకి, పూసల, తమ్మలి, వారాల తదితర 66 కులాలకు అలాగే మాల, మాదిగ, లంబాడి, ఎరుకల, యానాది, గోండు తదితర కులాలకు ఒక్కొక్క కులానికి స్థలం, బడ్జెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. 90 శాతం కులాలకు హైదరాబాదు లో గజం స్థలం లేదు. భవనాలు లేవు– హాస్టళ్ళు లేవు. ప్రజాస్వామ్యంలో ప్రతి సామాజిక వర్గానికి, రాష్ట్ర రాజధానిలో వారి పిల్లలు చదువుకునేందుకు హాస్టళ్ళు, సభలు–సమావేశాలు, వివాహాలు, ఇతర శుభకార్యాలు జరుపుకోవడానికి కమ్యూనిటి హాళ్ళు మంజూరు చేయాలనీ కృష్ణయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
2 జనవరి 2018

S & D

సంపాదకీయం

editpage@suryaa.com

ఎట్టకేలకు రజనీ అరంగేట్రం

“అశేష అభిమానులను ఊరిస్తూ వస్తున్న సూపర్ స్టార్ 'తలైవా' రజనీకాంత్ తన రాజకీయ అరంగేట్రం ప్రకటన చేశారు. రజనీకాంత్ సొంతంగా ఒక పార్టీని స్థాపిస్తారు. తమిళనాడు శాసనసభకు ఎప్పుడు ఎన్నికలు నిర్వహించినా సభలోని మొత్తం 234 సీట్లకు ఆయన పార్టీ పోటీ చేస్తుంది. అంతే కాదు. 2019లో జరగనున్న లోక్‌సభ ఎన్నికలలో కూడా రజనీ పార్టీ పోటీ చేస్తుంది. రజనీకాంత్ ఆదివారం చెన్నైలో తన అభిమానులతో నిర్వహించిన సమావేశంలో స్వయంగా ఈ ప్రకటన చేశారు. రజనీ రాజకీయ అరంగేట్రం ప్రకటన వెంటనే సంచలనం రేకెత్తించింది. ఇప్పటికే తమిళనాడులో రంగంలో ఉన్న రాజకీయ పార్టీలు ఆచితూచి వ్యాఖ్యలు చేశాయి. ఆ విషయం అలా ఉంచితే, తొలుత ద్రవిడ ఉద్యమంతో, ఆ తరువాత ప్రజల సంక్షేమ పథకాలతో ప్రభావితమైన, కాని గడచిన రెండు దశాబ్దాలలో నేతల లూటీలతో అతలాకుతలమైన తమిళనాడు రాజకీయ రంగంలోకి రజనీకాంత్ ప్రవేశాన్ని సకారాత్మక పరిణామంగా పరిగణించవవలసి ఉంటుంది. 1996లో తొలిసారిగా రాజకీయ వ్యాఖ్యలతో సంచలనం రేపిన తరువాత చాలా ఆలస్యంగా రాజకీయ రంగ ప్రవేశం వల్ల రజనీకాంత్ ఎటువంటి ప్రభావాన్ని చూపుతారన్నది ప్రజల వోట్లతోనే నిర్ధారించవచ్చు. రజనీ పేర్కొన్నట్లు తమిళనాడు దేశంలో నవ్వులుపాలు అయిన సమయంలో తన అభిమానుల ముందు ఆదివారం ఈ ప్రకటన చేసినప్పుడు ఆయన ఊహాలోకంలో విహరిస్తున్నట్లుగా కనిపించవచ్చు. ఏమైనా తమిళనాడులో మార్పు సంభవించవలసిన తరుణం ఆసన్నమై ఉండవచ్చు. తానే ఆ మార్పును తీసుకురావాలని ఆయన ఆశిస్తుండవచ్చు.”

ఎప్పటి నుంచో అశేష అభిమానులను ఊరిస్తూ వస్తున్న సూపర్ స్టార్ 'తలైవా' రజనీకాంత్ తన రాజకీయ అరంగేట్రం ప్రకటన చేశారు. రజనీకాంత్ సొంతంగా ఒక పార్టీని స్థాపిస్తారు. తమిళనాడు శాసనసభకు ఎప్పుడు ఎన్నికలు నిర్వహించినా సభలోని మొత్తం 234 సీట్లకు ఆయన పార్టీ పోటీ చేస్తుంది. అంతే కాదు. 2019లో జరగనున్న లోక్‌సభ ఎన్నికలలో కూడా రజనీ పార్టీ పోటీ చేస్తుంది. రజనీకాంత్ ఆదివారం చెన్నైలో తన అభిమానులతో నిర్వహించిన సమావేశంలో స్వయంగా ఈ ప్రకటన చేశారు. రజనీ రాజకీయ అరంగేట్రం ప్రకటన వెంటనే సంచలనం రేకెత్తించింది. ఇప్పటికే తమిళనాడులో రంగంలో ఉన్న రాజకీయ పార్టీలు ఆచితూచి వ్యాఖ్యలు చేశాయి.

ఆ విషయం అలా ఉంచితే, తొలుత ద్రవిడ ఉద్యమంతో, ఆ తరువాత ప్రజల సంక్షేమ పథకాలతో ప్రభావితమైన, కాని గడచిన రెండు దశాబ్దాలలో నేతల లూటీలతో అతలాకుతలమైన తమిళనాడు రాజకీయ రంగంలోకి రజనీకాంత్ ప్రవేశాన్ని సకారాత్మక పరిణామంగా పరిగణించవవలసి ఉంటుంది. 1996లో తొలిసారిగా రాజకీయ వ్యాఖ్యలతో సంచలనం రేపిన తరువాత చాలా ఆలస్యంగా రాజకీయ రంగ ప్రవేశం వల్ల రజనీకాంత్ ఎటువంటి ప్రభావాన్ని చూపుతారన్నది ప్రజల వోట్లతోనే నిర్ధారించవచ్చు. ఆధునిక దోపిడీదారులు రాజకీయాలను ఛిన్నాభిన్నం చేశారని రజనీకాంత్ భావిస్తున్నారు. ఇతరుల భూములను కబ్జా చేసిన ప్రాచీన రాజుల వలె కాకుండా ఆధునిక దోపిడీదారులు తమ సొంత దేశంలో నుంచి దోచుకుంటున్నారు. రజనీ ఆధ్యాత్మిక భావజాలం సహజంగానే భారతీయ జనతా పార్టీకి మిత్రుడిని చేయవచ్చు. కాని ప్రస్తుతం ఆయన తనదైన రీతిలో సెక్యులర్ పంథాను అనుసరించాలనే దృఢనిశ్చయంతో ఉన్నట్లు కనిపిస్తోంది.

రజనీకాంత్ ప్రకటన కూడా నాటకీయంగానే వెలువడింది. డిసెంబర్ 31న ముఖ్యమైన ఒక ప్రకటన చేస్తానని చెప్పిన రజనీకాంత్ గత కొన్ని రోజులుగా చెన్నైలోని రాఘవేంద్ర కల్యాణ మండపంలో తన అభిమానులతో భేటీలు జరిపారు. వారికి తాను వాగ్దానం చేసినట్లుగానే డిసెంబర్ 31న అంటే ఆదివారం ఆయన రాజకీయ పార్టీని నెలకొల్పి, ఎన్నికలలో పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు. ఆశువుగా చేసిన ప్రసంగంలో ఆయన సినిమాల తరహాలో మధ్య మధ్య విరామాలతో తన అభిప్రాయాలను వెల్లడించారు. రాజకీయాల తీరు పట్ల తీవ్ర స్థాయిలో విమర్శలు కాకపోయినా వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అదే సమయంలో రజనీకాంత్ తనదైన శైలిలో 'పంచ్'లు విసిరారు. ప్రజల హక్కుల రక్షణకు తనకు యోధుల దళం ఆవశ్యకమని, పదవి లేదా కీర్తి ప్రతిష్ఠలు లేదా ధనం కోసం కాకుండా పాలనాధికారాన్ని తాను ఏవిధంగా కోరదలచిందీ ఆయన చెప్పారు. ఏడాది కాలంలో రాష్ట్రంలో జరిగిన కొన్ని ఘటనలు తమిళులంతా సిగ్గుతో తల దించుకొనేలా చేశాయని, ప్రజాస్వామిక పంథాలో ప్రజలకు మంచి చేయడానికి తాను ఇప్పుడు ముందుకు రాకపోతే ఆ అపరాధభావన తనను జీవితాంతం వెంటాడుతుందన్న రజనీకాంత్ తన రాజకీయ దృక్కోణాన్ని చూచాయగా ఆవిష్కరించారు. నిజాయతీ, గట్టి కృషి, అభివృద్ధి- ఇవే తన పార్టీ నినాదాలు అని చెప్పిన రజనీకాంత్, కుల మతాల ఛాయలు ఏ మాత్రం లేని పారదర్శక ఆధ్యాత్మిక రాజకీయాలు రావలసిన అవసరం ఉందని సూచించారు. ఐహిక భోగాలకు ఆమడ దూరం ఉండే వ్యక్తిగా, హిమాలయాల్లో ఆధ్యాత్మిక చింతన అనురక్తుడిగా అందరికీ తెలిసిన రజనీకాంత్ సమకాలీన రాజకీయాల్లో ఆధ్యాత్మికతకు ఎలా ఆస్కారం కల్పిస్తారో వేచి చూడవలసి ఉంటుంది.

కాగా, రాజకీయ ఆరంగ్రేటం గురించి ప్రకటన చేసి 24 గంటలు గడవక ముందే రజనీకాంత్ క్షేత్ర స్థాయి పనులను ప్రారంభించేశారు. వెబ్‌సైట్, యాప్‌ను లాంచ్ చేస్తూ ఆయన తన అభిమానులకు ఆహ్వానం కూడా పంపారు.

ఈ మేరకు రజనీమంద్రమ్.కామ్ పేరుతో ఒక వెబ్‌సైట్‌ను సైతం ప్రారంభించి అందులో రజనీ ప్రసంగం వీడియోను ఉంచారు. తన రాజకీయ ప్రవేశాన్ని స్వాగతించిన అభిమానులను ఆయన ధన్యవాదాలు తెలిపారు. మంచి మార్పుకోసం ఫ్యాన్స్, తమిళ ప్రజలు ఏకతాటిపైకి రావాలని, పార్టీలో వాలంటీర్లుగా చేరాలని ఆయన పిలుపు ఇచ్చారు.. రజనీ మంద్రమ్ పేరుతోనే యాప్‌ను కూడా లాంచ్ చేశారు.

రజనీ పేర్కొన్నట్లు తమిళనాడు దేశంలో నవ్వులుపాలు అయిన సమయంలో తన అభిమానుల ముందు ఆదివారం ఈ ప్రకటన చేసినప్పుడు ఆయన ఊహాలోకంలో విహరిస్తున్నట్లుగా కనిపించవచ్చు. ఏమైనా తమిళనాడులో మార్పు సంభవించవలసిన తరుణం ఆసన్నమై ఉండవచ్చు. తానే ఆ మార్పును తీసుకురావాలని ఆయన ఆశిస్తుండవచ్చు. అందు కోసం రాజకీయ రంగంలోకి దూకేందుకు ఆయన సిద్ధపడ్డారు. ఇప్పుడు ఏది సంభవించినా తమిళనాడులో రాజకీయాలు మాత్రం కొత్త రూపు సంతరించుకుంటాయని చెప్పవచ్చు. ఎందుకంటే తమిళనాడులో ప్రస్తుతం ఉన్న పార్టీలలో డిఎంకె నిస్తేజం ఆవరించినట్లుగా కనిపిస్తోంది. పార్టీ అధినేత ఎం కరుణానిధి వృద్ధాప్య భారంతో వెనుకడుగు వేయగా ఆయన కుమారుడు ఎంకె స్టాలిన్ పార్టీని నడుపుతున్నప్పటికీ అంతగా ఫలితం ఉండడం లేదు. అధికార ఎఐఎడిఎంకె వర్గాల పోరులో చిక్కి సతమతం అవుతోంది. ఇక కాంగ్రెస్ గడచిన 50 సంవత్సరాలుగా బలహీన స్థితిలో ఉంటున్నది. కేంద్రంలో ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న భారతీయ జనతా పార్టీ అయితే ఉనికి కోసం నానా ప్రయాస పడుతోంది. సినీ రంగం నుంచి వచ్చి డిఎండికె పార్టీని స్థాపించిన విజయ్‌కాంత్ గత ఎన్నికలలో ఘోర పరాజయం పొందారు. మరొక ప్రముఖ నటుడు కమల్ హాసన్ కూడా రాజకీయ పార్టీని ఏర్పాటు చేసే యోచనలో ఉన్నారు. కమల్ హాసన్ నుంచి స్ఫూర్తి పొందారేమో రజనీ ఆయన కన్నా ముందు పార్టీ ఏర్పాటుకు సిద్ధపడ్డారు.

అయితే, అశేష అభిమానుల బలం ఉన్నంత మాత్రాన రాజకీయాలలో నెగ్గుకురావడం కష్టమే. గతంలో ఎంజి రామచంద్రన్, జయలలిత ఎన్నికలలో గెలిచి అధికారంలోకి వచ్చారంటే అప్పటి పరిస్థితులు వేరు. రాష్ట్రంలో పరిస్థితులను క్షుణ్ణంగా అధ్యయనం చేసే రజనీకాంత్ ఈ నిర్ణయానికి వచ్చి ఉండవచ్చు. ఆయన ముందు తాను ఏర్పాటు చేయబోయే రాజకీయ పార్టీ విధి విధానాలను స్పష్టంగా ప్రకటిస్తే జనం ఒక అవగాహనకు వచ్చే అవకాశం ఉంటుంది.

మన తోడూ నీడ జన్మభూమి



పోతుల సునీత,
శాసనమండలి సభ్యురాలు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

- ప్రజలకు, ప్రభుత్వానికి అడ్డుగోడలు తొలగించే యత్నం
- జన సమస్యల పరిష్కారానికి అనువైన మార్గం
- జన్మభూమి స్ఫూర్తితో దూసుకు పోతున్న ఐటి రంగం
- ఆర్థిక ఇబ్బందులెన్ని ఉన్న ఆగని పింఛన్లు
- పేదల జీవితాలలో వెలుగు నింపడమే చంద్రబాబు లక్ష్యం

ఆర్థిక వ్యత్యాసాలను తగ్గించుకుంటూ ముందుకు సాగటం అనేది ప్రభుత్వానికి వుండాల్సిన ప్రాధాన్యతల్లో ఒకటి. ఈ లక్ష్యాన్ని ఒడిసి పట్టుకుని 'ప్రజలే ముందు' అనే ప్రధాన లక్ష్యంతో ప్రజలకూ, ప్రభుత్వానికి అడ్డుగోడలు లేకుండా వుండాలని, అన్ని అంశాల్లోనూ పారదర్శకత పాటించాలనే లక్ష్యంతో మనకు తోడూనీడగా వుండేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఐదో విడత జన్మభూమి కొత్త సంవత్సరంలో జనవరి 2నుంచి 11వ తేదీ వరకు పది రోజుల పాటు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి గుండెను కదపబోతోంది. ఆర్థికేతర సమస్యలకు తక్షణ పరిష్కారం, ఆర్థిక సమస్యలకు దశల వారీగా ప్రాధాన్యత ఇచ్చేందుకు అధికారులే ప్రజల ముందుకు వస్తున్నారు.

అవకాశాలు అందివుచ్చుకుంటూ, అవి లేని చోట అవకాశాలకు వీలు కల్పించుకుంటూ ఆకాశమే హద్దుగా ఎదగడం ముఖ్యమంత్రి చంద్రబాబులో వున్న విశిష్టత. నమ్ముకున్న నేలనీ, మట్టిలో వేర్ల మూలాన్నీ గుర్తెరిగి ఒదిగే తత్త్వం కూడా ఆయనలో వుంది. వాస్తవంఆదర్శం లాంటి భూమ్యాకాశాలను సమదృష్టితో నిర్వహించే చాతుర్యానికి 2014 నుంచి నాలుగు విడతలుగా నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాలు నిదర్శనంగా నిలుస్తాయి.

నేల విడిచిసాము చేయ కుండా, కాళ్ళకి ఆధారంగా కింద భూమి వుందనే స్పృహను ఎపుడూ కలిగి ఉండాలనే జన్మభూమి సందేశం విదేశాల్లో వున్న లక్షలాది తెలుగు కుటుంబా లను కదిలిస్తోంది. మాతృ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రుణం తీర్చుకోవాలని, జన్మభూమికి ఎంతో కొంత చేయాలని, పుట్టిన గడ్డకు ఎంతో కొంత తిరిగి ఇవ్వాలనే జన్మభూమి స్ఫూర్తిని అందివుచ్చుకుని విదేశాల్లోని తెలుగు యువత రాష్ట్రంలో పరిశ్రమ స్థాపనకు, ప్రధానంగా ఐటి రంగంలో ముందుకు వస్తున్నారు. రాష్ట్రంలో ప్రతి పౌరునికి నా తోడూ నీడా జన్మభూమి అనే స్ఫూర్తి రగిలించటంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషి ఎవరూ మరువలేనిది. గడిచిన 4 విడతల జన్మభూమి కార్యక్రమాల్లో వివిధ ప్రధాన విషయాలపై దృష్టి సారించి ప్రజలను ప్రతి అంశంలోనూ, చర్చలోనూ భాగస్వాములుగా చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన వేగవంతం చేశారు. మొదటి విడత జన్మభూమి 2014లో అక్టోబర్ 2 నుంచి 20 వరకు జరిగింది. ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి, మొక్కల పెంపకం, భూగర్భ జలాల పెంపునకు చర్యలు, ప్రభుత్వ స్కూళ్ళలో విద్యార్థుల నమోదు, ఆరోగ్యంపారిశుధ్యం అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారు.



రెండో విడత జన్మభూమి కార్యక్రమం 2015 జూన్ 3 నుంచి 7 వరకు జరిగింది. నిత్యావసరాల సరఫరా, సామాజిక సాధికారిత, విజ్ఞానం, నైపుణ్య అభివృద్ధి, రైతురుణ మాఫీపై సమాచారం, డ్వాక్రా గ్రూపుల అభివృద్ధి, రైతు పాస్‌బుక్‌లు, ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల మంజూరునకు ప్రాధాన్యత ఇచ్చారు. మూడో విడత జన్మభూమి 2016 జనవరి 2 నుంచి 11 వరకు జరిగింది. స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం గ్రామాల్ని స్మార్ట్ విలేజ్ స్మార్ట్ వార్డ్ లక్ష్యంతో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించటమైంది. పింఛన్ల పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇళ్ళ మంజూరు, కొత్తగా ఇళ్ళ మంజూరు కోసం దరఖాస్తుల స్వీకరణ, ఆరోగ్య శిబిరాలు, పశువైద్యం, గత జన్మభూమిలో వచ్చిన వినతి పత్రాలపై తీసుకున్న చర్యలు వివరించటమైంది.

నాలుగో విడత జన్మభూమి 2017 జనవరి 2 నుంచి 11 వరకు సమాజ వికాసంకుటుంబ వికాసం లక్ష్యంగా జరిగింది. సమాజ వికాసానికి ప్రతి గ్రామంలో సర్వీస్ సెక్టార్ అభివృద్ధి, 24 గంటల విద్యుత్ సరఫరా, రోడ్లు, మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత, పౌరసేవలో సమాజాభివృద్ధి అంశాలపై కార్యక్రమాలు నిర్వహించి కుటుంబ వికాసానికి ప్రతి ఇంటికి 15 రకాల సాంఘిక ఆర్థిక రక్షణలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు.

ఐదో విడత జన్మభూమి పూర్తి పండుగ వాతావరణంలో జరిపేందుకు ప్రభుత్వం అన్ని సన్నాహాలు పూర్తి చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆరువేల మీటింగ్‌లు ఏర్పాటు కానున్నాయి. ప్రతి జిల్లాలోనూ ఒక గ్రామానికి ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు హాజరై అధికారులను, ప్రజలను ఉత్తేజపరచబోతు న్నారు. జనవరి 2న ప్రకాశం జిల్లా దర్శికి హాజరు కానున్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 2వేల కొత్త పింఛన్లు చొపన 175 నియోజకవర్గాలకు 3 లక్షల 50 వేల పింఛన్లు, నోడల్ అధికారుల కోటా కింద లక్షన్నర పింఛన్లు ఇవ్వబోతున్నారు. మొత్తం రాష్ట్రంలో కొత్తగా 5 లక్షల పింఛన్లు మంజూరు కానున్నాయి.

రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో వున్నా పేదలైన అర్హులకు అవకాశం పోనివ్వరాదనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పింఛన్లు మంజూరు చేస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో సుమారు 42 క్షల మందికి పింఛన్లు ఇస్తుండగా, మరో 5 లక్షల పింఛన్ల మంజూరుతో ఎన్‌టిఆర్ భరోసా అందుకుంటున్న కుటుంబాల సంఖ్య 47 లక్షలకు చేరుకుంటుంది. కొత్త పింఛన్ల వలన ప్రభుత్వంపై రూ.600 కోట్ల భారం పడనుంది. చంద్రన్న బీమా పరిహారం చెక్కుల పంపిణీ కూడా జరగనుంది.

లబ్ధిదారుల ఎంపికలో పార్టీలు, పార్టీ అనుబంధాలు చూడరాదని, అర్హతే ప్రామాణికంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టంగా చెప్పారు. అధికారులు అత్యుత్సాహంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువచ్చేలా వ్యవహరించకుండా అప్రమత్తంగా వుండాల్సిన అవసరం వుంది. 2011 జనాభా లెక్కలు ప్రకారం రాష్ట్రంలో వున్న 43,769 మంది హిజ్రాలకు కూడా రూ.1500 చొపన పింఛను మంజూరు చేయటానికి ప్రభుత్వం నిర్ణయించింది. 18 ఏళ్లు నిండిన హిజ్రాలకు పింఛను అర్హత లభిస్తుంది. కొత్తగా 1.89 లక్షల రేషన్ కార్డులు మంజూరు కోసం నిర్ణయం తీసుకోవడం కూడా ప్రజలకు ఎంతో ఊరట కలిగించే అంశం.రాష్ట్ర ప్రభుత్వం ముమ్మరంగా అమలు జరుపుతున్న సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో ఆనందం నిండి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యంగా నిర్దేశించిన సంతోష ఆంధ్రప్రదేశ్ రూపకల్పన జరగాలని ఆకాంక్షిద్దాం. ఎన్నో చేస్తున్న ప్రభుత్వానికి జన్మభూమి విజయవంతాన్ని మన వంతు కొత్త సంవత్సర కానుకగా అందిద్దాం.

చరిత్రలో ఈరోజు

జనవరి 2

జననాలు
1831: సావిత్రిబాయి పూలే, భారతీయ సంఘ సంస్కర్త,
1892: జె.ఆర్.ఆర్.టోల్కీన్, ప్రఖ్యాతుడైన ఆంగ్ల రచయిత, కవి,
1903: నిడుదవోలు వేంకటరావు, సుప్రసిద్ధ సంస్కృతాంధ్ర పండితుడు.
1948: ఐతా చంద్రయ్య: కవి, రచయిత.
1986: అస అకీరా, అమెరికన్ నీలి చిత్రాల నటీమణి.
1986: నవనీత్ కౌర్, మలయాళ సినిమా నటి.
మరణాలు
1984: బ్రహ్మ ప్రకాష్, ప్రసిద్ధ మెటలర్జిస్టు

సావిత్రిబాయి పూలే


సావిత్రిబాయి పూలే (3 జనవరి 1831 –10 మార్చి 1897) భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని మరియు రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పులే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆమె ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన సావిత్రిబాయి భర్తతో 1848 జనవరి1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం ఫణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసారు.

టోల్కీన్



జాన్ రొనాల్డ్ రూయెల్ టోల్కీన్ (3 జనవరి 1892 సెప్టెంబర్ 2 1973), ప్రముఖంగా జె. ఆర్. ఆర్. టోల్కీన్‌గా ప్రఖ్యాతుడైన, ఆంగ్ల రచయిత, కవి, భాషాచరిత్ర అధ్యయనకారుడు, విశ్వవిద్యాలయ ఆచార్యుడు. ఆయన అతి ఎక్కువ ఫాంటసీ కలిగిన ది హాబిట్, ది లార్డ్ ఆఫ్ ది రింగ్స్, ది సిల్మరిలియన్ వంటి క్లాసిక్ రచనలు చేసిన రచయితగా ప్రఖ్యాతుడు. 1925 నుంచి 1945 వరకూ రాలిన్సన్, బాస్వర్త్ ప్రొఫెసర్ ఆఫ్ ఆంగ్లో- సాక్సన్‌గానూ, పెంబ్రోక్ కళాశాల, ఆక్స్‌ఫర్డ్ ఫెలోగానూ వ్యవహరిం చారు. మెర్టాన్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్ అండ్ లిటరేచర్‌గా, ఆక్స్‌ఫర్డ్ మెర్టాన్ కళాశాల ఫెలోగానూ వ్యవహరించారు. టోల్కీన్ మరణం తర్వాత, ఆయన కుమారుడు క్రిస్టఫర్, తనతండ్రి రాసుకున్న విస్తృతమైన నోట్సులు పరిష్కరించి వరుసగా చాలా రచనలు ప్రచురించారు.

నిడుదవోలు వెంకటరావు



నిడుదవోలు వేంకటరావు (జనవరి 3, 1903 – అక్టోబర్ 15, 1982) సుప్రసిద్ధ సంస్కృఎతాంధ్ర పండితులు. సాహిత్య విమర్శకులు, ప్రాచీన గ్రంథ పరిష్కర్త, అసాధారణ పరిశోధకులు.

మద్రాసు విశ్వ విద్యాలయ ప్రచురణలలో విరు రచించిన ఈ గ్రంథాలు ఈ పండితుని పరిశోధన పాటవానికి ప్రతీకలు; తెలుగు కవుల జీవితలు తెలుగు సాహిత్యంలో దాక్షిణాత్య సంప్రతయము ఇంగ్లీష్ అనువాద వివరణలతో కూడిన 32 తెలుగు గద్య పద్య శాసనాలు, ద్రావిడ భాషలు తారతమ్యాలను గురిచిన సంపుటాలలో తెలుగుకు సంబంధిచిన సంపుటం. 1949–196 మధ్య తెలుగు భాషసమితి, సాహిత్య అకాడమీల నుండి బహుకృతులు అందుకున్న ఈ క్రింది రచనలు వీరి పరిశోధన పాండిత్యానికి నిదర్శనాలు; త్రిపురాంతకోదాహరణము, ఆంధ్రవచన వాఙ్మయము, కర్ణాటకాంధ్రముల పరస్పర ప్రభావము, విజయ నగర సంస్థానము.

రచనలు: చిన్నయసూరి జీవితము: పరవస్తు చిన్నయసూరికృత హిందూ ధర్మశాస్త్ర సంగ్రహము, కొప్పరపు సోదరకవుల చరిత్ర, నన్నెచోడుని కవితావైభవము: నన్నెచోడుని పద్యాలకు రుచిర వ్యాఖ్యానము.

కొత్త వత్సరాన సరికొత్త నిర్ణయాలు కావాలి

ఎం.వి.ఎస్. సత్య, హైదరాబాద్
8333011972

- 2017లో అపజయాలు పక్కకు నెట్టండి
- భవిష్యత్ కలలు నెరవేరేలా మనం జాగృతం కావాలి
- విమర్శలెన్ని వచ్చినా ముందుకు సాగిన ట్రంప్
- ముస్లిం మహిళల కోసం తలాక్ బిల్లు తెచ్చిన మోడీ
- పక్కా ప్లానింగ్‌తో ముందుకు సాగితే విజయాలు

కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్నప్పుడల్లా, మనకు ఏదో తెలియన ఓ ప్రేరణ మనకి అండా నిలుస్తుంటుంది. తరచూ మారుతూ ముందుసాగు తున్న ఈ కాల ప్రవాహంలో వరుసగా సంవత్సరాలు మారుతుడటం పెద్ద విషయమే కాదు, అయితే అనంతం కాలగమనంలో ప్రతి ఏడూ ఓ చిన్న బిందువు లాంటిది. అందులో రోజులూ, ఘడియలు, విఘడియల, క్షణాల సమ్మేళనంలో ఎప్పుడో ఊహించని పరిణామాలు మన జీవన గమనంలో మార్పుకు శ్రీకారం చుడుతాయి. ఇది నిరాటంకంగా, అనునిత్యం జీవనయానంలో జరిగే ప్రక్రియే. నూతన సంవత్సరం వస్తోందంటే చాలు వ్యాపార ప్రాకటనలతో షాపుల వాల్లిచ్చిందో, దినపత్రికలలో వచ్చిందో, అవసరమైతే కొనుక్కుని మరీ గోడలకువేలాడదీసేస్తుంటాం... పాత క్యాలండర్లని చిదిమి పారేస్తునే ముందుగా, గతంలో జరిగిన ఎన్నో విషయాలు, గణాంకాలు వెరజి మన జీవితాన్ని మార్చేసిన అంశాలపై సంగతి మనకు బోధపడుతుంది.అందుకే ఈ నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టే ముందు మనకు మనం జాగృతులం కావాలి, భవిష్యత్ కలలను సాకారం చేసుకునే దిశగా అడుగులు వేయాలి. ఇలా ఆలోచన చేస్తూ మనకు మనం గడిచిన కాలాన్ని మరింత దగ్గర గా,నిశితంగా పరిశీలించడం మనకేమీ హానికరం కాదు, కానీ మారుతున్న కాలం లో మన జీవితాలు, ఆసక్తికరమైన అంశాలతో పాటు ఇంకా మనపై ప్రభావం చూపిన అంశాలు గురించి ఒక్కసారి ఆలోచన చేసుకోవడం ముదావహం.

ప్రపంచంలోకి ఒక్కసారి తొంగిచూస్తే, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురించే చర్చ జరిగింది. వైట్ హౌస్ అధ్యక్ష పీఠంపైన ట్రంప్ కూర్చోబెట్టడం అనేది ఇబ్బందికరమైన, తిరోగమనమైనదిగా అమెరికాలోని చాలామంది భావించారు. ఓ రియల్ ఎస్టేట్ బిలియనీర్ అమెరికా అధ్యక్షుడిగా రావడంతో అన్ని విషయాల్లో వెనుకబడుతోందనీ, ఆయన అనాగరిక-ఇరుకైన మనస్తత్వం వల్ల ఎన్నో ఇబ్బందులకు గురికావాల్సి వస్తోందని భావించారు. ఒబామా కాలంతో పోల్చుకున్నవారు ట్రంప్ అధ్యక్షుడిగా రావడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. కానీ వీటన్నిటినీ ట్రంప్ విస్మరించడం కష్టంగానే అనిపిస్తుంది. అన్నింటికంటే ముఖ్యమైనది ఏమిటంటే, ఈయన కాలంలో ప్రపంచానికి మాత్రం మంచో లేదంటే చెడో జరగడం ఖాయమనే చెప్పుకోవచ్చు. ఇకపోతే ఆయన జ్యూ స్టేట్ రాజధానిగా జెరూసలేం అని ప్రకటించడంపై ఎవరూ అభ్యంతరకం చెప్పకపోవచ్చు, అలాగే ఇంటర్నెట్ ఇండిపెండెన్సుకు ముగింపు పలకేందుకు తీసుకున్న నిర్ణయంపైన పరిణామాలు చాలా ప్రభావం చూప వచ్చు. ఇలాంటి మార్పులను 2018లోనూ మనం చూడాల్సి వుంటుంది.

ఇక తూర్పువైపుకు చూస్తే, చైనా బలమైన నాయకుడు, మావో చైర్మన్ అధిపతి అయిన క్షి జిన్‌పింగ్ ప్రపంచంలో చైనాను ఏకపక్షంగా తీసుకెళుతున్నారు. ఆయన రెండోసారి అధికార పీఠాన్ని అధిష్టించడంతో బలమైన వ్యక్తిగా ఎదగడటంతో పాటు భారతదేశంపై తన ప్రభావాన్ని చూపుతున్నారు. ఫలితంగా అమెరికాతో భారతదేశం మైత్రి బంధాన్ని మరింత పటిష్టపరుచుకోవాల్సిన అవసరం వచ్చింది. పాకిస్తాన్-చైనా మైత్రీ బంధం ఎలాంటిదో వేరే చెప్పక్కర్లేదు. ఇదిలా వుంటే, రోహింగ్యా సమస్య ఒకవైపు, బిట్ కాయిన్ మరోవైపు, పనామా పేపర్స్ ఇంకోవైపు యూరప్ లో ఆర్థిక తిరోగమనం వంటివన్నీ చూస్తున్నాం. అవన్నీ అలావుంటే భారతదేశ ఇమ్మిగ్రెంట్ కుమారుడు, లియో వరద్కర్, ఐర్లాండ్ దేశానికి ప్రధానమంత్రి అయినవారిలో అత్యంత పిన్నవయస్కుడుగా చరిత్ర సృష్టించారు.



ఇక భారతదేశం విషయానికి వస్తే, నవంబరు 8, 2016న పెద్దనోట్ల రద్దును ప్రకటించారు. ఆయన నిర్ణయం దేశాన్ని ఓ కుదువు కుదిపింది. ఆ తర్వాత, పరిస్థితులు మెల్లగా చక్కబడ్డాయని చెవుతున్నప్పటికీ, ఇంకా దానిని రూఢి చేయాల్సి వుంది. ఏటీఎంల ముందు పెద్దపెద్ద క్యూలు కనబడటంలేదు కానీ నోట్ల కొరత మాత్రం చర్చనీయాంశమైంది. ఇది ఇలా సాగుతుండగానే జిఎస్టి పేరుతో మరో బాంబు పడింది ప్రజల నెత్తిపైన. దీన్ని జూలై 1, 2017న అమలుపరిచారు కానీ ఇంకా సమీక్షలు అవసరమవుతూనే వున్నాయి.

అలాగే మే 1న వీఐపి వాహనాలపైన వుండే ఎర్ర బుగ్గను నిషేధించారు, 22 ఆగస్టు 2017న ట్రిపుల్ తలాక్ పైన ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు సూచన చేసింది. ఈ క్రమంలో ఈ ఏడాది చివర్లో దీనికి సంబంధించిన బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది కేంద్రం. ఇది కనుక చట్టంగా మారితే, ముస్లిం మహిళల్లో చాలామంది ట్రిపుల్ తలాక్ నుంచి స్వేచ్చను పొందుతారు. అలా ఈ ఏడాది మనల్ని పలు సమస్యలతోనూ, ఎన్నో విజయాల తోనూ వదిలివెళ్లిపోతోంది. మన విజయాలను తరచి చూసుకుంటే క్రయోజనిక్ అప్పర్ స్టేజ్ ఇంజిన్ – జిఎస్ఎల్వి మార్క్ 3ని విజయవంతంగా ప్రయోగించాం. అదే సమయంలో ముంబైలో ఆశా సహనీ వ్యధనూ చూశాం.

ఇక ఇప్పుడు మన ప్రయత్నాలన్నీ మన ఆశలను నెరవేర్చుకునే దిశగా, అదీ ఈ 2018 నూతన సంవత్సర ప్రారంభంతో క్రమంగా పెరిగిపోతున్న మత ఛాందసం, ప్రతీకారేచ్ఛ, శత్రుత్వాలు రూపుమాసిపోవాలని కోరుకుందాం.

ఓ నిర్ణయం తీసుకుని అమలు చేసేలా....

కొత్త సంవత్సరానికి గుర్తుగా ఏదైనా ఓ నిర్ణయం తీసుకుని అమలు చేసే సంస్కృతి చాలా ఏళ్ల క్రితమే మొదలైంది. వాస్తవానికి ఇది భారతదేశ సంస్కృఎతి కాదు. బేబీలోనియన్లు దీన్ని 4,000 ఏళ్ల క్రితమే ఆరంభించినట్టు చరిత్ర చెబుతోంది. నూతన సంవత్సరం వేడుకలను కూడా మొదట ప్రారంభించింది వీరే. కాకపోతే అప్పట్లో నూతన సంవత్సరం మార్చిలో వచ్చేది.

మనిషి జీవితం చాలా ఏళ్లే అయినా... నిజానికి చాలా చిన్నది. మహా అంటే 70 లేదా 80 ఏళ్లు. సెంచరీ కొట్టే వారు బహు అరుదు. జీవితంలో ఒక్కో ఏడాది కరిగిపోతుండడం కాల చక్రంలో భాగం. ఉన్న కొద్ది కాలంలోనే ఎన్నో చేసేయాలన్నది మనిషి ప్రయత్నం. అందుకు సంవత్సరం ఒక గుర్తు. ఫలానా ఘటన ఫలానా సంవత్సరంలో జరిగిందని చెప్పుకోవడం గుర్తుండే ఉంటుంది. కేలండర్ ప్రాధాన్యత దృష్ట్యా ఈ సంస్కృఎతి ప్రపంచవ్యాప్తమైంది.

2018 ప్లానింగ్ కు ముందు ఈ ప్రశ్నలు...?

2018లో మీరు ఎంతో ఇష్టంగా నేర్చుకోవాలని అనుకుంటున్న నైపుణ్యం ఏంటి? ఇప్పటికే నేర్చుకున్న నైపుణ్యాల్లో దేన్ని మెరుగు పరుచుకోవాలనుకుంటున్నారు?తప్పకుండా చదవాల్సిన పుస్తకాల పేర్లు...? మీ ముందున్న లక్ష్యాలు? వీటిని చేరుకునేందుకు ఈ ఏడాది చేయాల్సిన కృఎషి?మీకున్న బలాలు...? వీటిని కొనసాగించేందుకు ఏం చేస్తారు?మీకున్న బలహీనతలు ఏవి? వీటి నుంచి బయటపడేది ఎలా?మీ జీవిత భాగస్వామి, పిల్లలతో ఉన్న అనుబంధం మరింత పటిష్టం చేసుకోవడం ఎలా?శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపరుచుకునేందుకు మీ వంతుగా ఈ సంవత్సరంలో ఏం చేస్తారు? మీ కుటుంబ ఆర్థిక పరిస్థితుల్ని ప్రస్తుత స్థితి నుంచి ఎలా మెరుగుపరుచుకుంటారు?మిమ్మల్ని నిరాశకు గురి చేస్తున్నవి ఏవి? వీటిని దూరం చేసేందుకు ఉన్న మార్గాలు..?

2017కు సంబంధించిన చేదు గుర్తులను చెరిపేయండి. గత చీకటికి, ప్రకాశవంతమైన రేపటికి మధ్య అడ్డుగా ఉన్న భావోద్వేగ గోడలను బద్దలు కొట్టండి. ప్రశాంతమైన మనస్సుతో, రెట్టించిన ఉత్సాహంతో కొత్త ఏడాదిలోకి అడుగు పెట్టేయండి.మిమ్మల్ని మీరు ప్రేమించుకోవడం చేయాల్సిన పనుల్లో మొదటిది. స్వీయ అభిమానం అన్నది తిరుగులేనిది.పెయింటింగ్ లేదా డ్యాన్స్ లేదా వంట చేయడం లేదా పాటలు పాడడం ఏదో ఒక హాబీ ఉండాలి. నిత్యం ఎంత బిజీ షెడ్యూల్ అయినా హాబీ కోసం కొంచెం సమయం కేటాయించి తీరాల్సిందే. ఎందుకంటే మీకు ఆనందాన్నిచ్చేవి చేయడం ద్వారా మీలో శక్తి ఇనుమడిస్తుంది. దీనివల్ల ఒత్తిడినీ జయించొచ్చు.లక్ష్యం ఏదైనా దానికో స్పష్టతనిచ్చి, షెడ్యూల్ ఖరారు చేసుకుని అనుకున్న ప్రకారం ఆచరణలో పెట్టేయండి. విజయం మీదే అవుతుంది. అంతేకానీ, ఈ లక్ష్యాలనే తర్వాతి సంవత్సరం కోసం తాజాగా ఉంచుకోకండి.

సమాజంలో పరస్పర సామరస్యంతో మెలగాలనీ, అనుకున్నవన్నీ ఈ 2018లో నెరవేరాలనీ, మన ఆశలన్నీ ఫలప్రదం కావాలని ఆకాంక్షిద్దాం.



19 నెలల గరిష్ఠానికి ఈసీఐ ఇండెక్స్

న్యూఢిల్లీ: దేశంలోని ప్రధాన రంగాలు రికార్డ్ స్థాయిలో భారీగా పుంజుకున్నాయి. ఐఐపీ డేటాలో 40శాతం వెయిటేజీ ఉన్న ఈసీఐ ఇండెక్స్ (ఎయిట్ కోర్ ఇండెక్స్) నవంబర్ నెలలో వృద్ధిరేటు 6.8 శాతం వృద్ధిని రేటును నమోదుచేసింది. సుమారు 19 నెలల గరిష్టాన్ని తాకింది. గత ఏడాది ఇదే నెలలో 3.2 శాతంగా ఉంది. బొగ్గు, ఉక్కు, సిమెంటు, విద్యుత్ వంటి ప్రధాన రంగాల ఉత్పాదనను సూచించే ఈసీఐ ఇండెక్స్ తాజా గణాంకాలను వాణిజ్య, పరిశ్రమల శాఖ సోమవారం విడుదల చేసింది. ఏప్రిల్, నవంబర్ మధ్యకాలంలో పారిశ్రామిక వృద్ధిరేటు 3.9 శాతంగా నమోదైంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఐఐపి వృద్ధిరేటు 5.3 శాతంగా నమోదైంది. గత ఏడాది ఇదే నెలలో 3.2 శాతం వృద్ధి సాధించిన ఎనిమిది ప్రధాన రంగాల వృద్ధిరేటు 6.8 శాతం వృద్ధి చెందిందని వాణిజ్య పరిశ్రమల శాఖ పేర్కొంది. ముఖ్యంగా సంవత్సరం ప్రాతిపదికన ఫెర్టిలైజర్స్, కోల్, క్రూడ్ ఆయిల్, నాచురల్ గ్యాస్,ఎలక్ట్రిసిటీ, స్టీల్, పెట్రోలియం అండ్ రిఫైనరీ ఉత్పత్తి బాగా ఉంజుకుంది. స్టీల్ 8.4 శాతం నుంచి పుంజుకుని 16.6 శాతంగానూ, సిమెంట్ సెక్టార్ -2.7నుంచి ఎగిసి 17.3శాతంగా నమోదైంది. అయితే మంత్ ఆన్ మంత్ బొగ్గు ఉత్పత్తి 0.2 శాతం, చమురు ఉత్పత్తి 0.2 తగ్గింది. స్టీల్ ఉత్పత్తి 16.6గా ఉంది. సిమెంట్ ఉత్పత్తి కూడా 2.7శాతం (నెలవారీ) క్షీణించి 17.3శాతంగా నమోదుకాగా, విద్యుత్ ఉత్పత్తి 2.1 శాతం క్షీణించి 2.1గా ఉంది.

2018లో బంగారం మెరిసేనా?

- ప్రపంచ ఆర్థిక వృద్ధి, డాలర్ గమనం కీలకం
- వృద్ధి బాగుంటే ఈక్విటీలదే హవా
- బంగారం పెద్దగా పెరిగేందుకు అవకాశాల్లేవు

క్రిప్టోకరెన్సీల దెబ్బకు బంగారం వెలవెలబోతోంది. అంతర్జాతీయ ఆర్థిక మాంద్యం సమయంలో శిఖర స్థాయిలకు చేరిన బంగారం ధర ఆ తర్వాత పెద్దగా పెరిగింది లేదు. ఈ మధ్యకాలంలో బిట్ కాయిన్ తదితర క్రిప్టోకరెన్సీల వైపు పెట్టుబడులు మళ్లుతున్నాయి. దీంతో బంగారం ధరలు అక్కడక్కడే చలిస్తున్నాయి. ఈ నేపథ్యంలో విశ్లేషకులు **2018**లో బంగారం ప్రయాణంపై ఏమంటున్నారో చూద్దాం.



న్యూఢిల్లీ: 2017లో బంగారం ధరలు మొత్తం మీద 12.5 శాతం పెరిగాయి. ఒక విధంగా సంప్రదాయ బ్యాంకు డిపాజిట్లు, డెట్ పథకాలతో పోలిస్తే అధిక రాబడినే ఇచ్చిందని చెప్పుకోవాలి. ఎందుకంటే, ఒకవైపు దేశీయ ఈక్విటీ, మ్యూచువల్ ఫండ్స్ లోకి అధిక నిధులు వెళుతున్నాయి. అదే సమయంలో బిట్ కాయిన్ వైపు చాలా మంది అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో బంగారం ఈ మాత్రమైనా ర్యాలీ చేయడం విశేషమేనన్నది నిపుణుల అభిప్రాయం. 2017లో మ్యూచువల్ ఫండ్స్ లోకి రూ. 1.15 లక్షల పెట్టుబడులు వచ్చాయి. అయితే, ఈక్విటీ మార్కెట్లో భారీ ర్యాలీతో బంగారంలో ఇన్వెస్ట్ చేసిన వారికి కొంత నిరాశే ఎదురైంది.

బంగారం ధర, డాలర్ సూచీతో ముడిపడి ఉంటుంది. ఎందుకంటే, డాలర్ల మారకంలోనే బంగారం ట్రేడింగ్ అధిక భాగం జరుగుతుంది. అంటే డాలర్ కు వ్యతిరేక దిశలో బంగారం ధర చలిస్తుంది. కానీ, 2017లో డాలర్ ఇండెక్స్ క్షీణతకు మించి బంగారం పెరుగుదల ఉంది. డాలర్ విలువ క్షీణతకు ట్రంప్ సర్కారు వివాదాస్పద పాలసీలే కారణం. అమెరికా ఫెడరల్ రిజర్వ్ కమిటీ వడ్డీ రేట్లను క్రమంగా పెంచుతూ వెళుతోంది.

అంతర్జాతీయంగా చూస్తే యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు ద్రవ్యపరమైన ప్రోత్సాహకాలను వెనక్కి తీసుకునే అవకాశాలున్నాయని అంచనా వేస్తున్నారు. జపాన్ లో సలభతర విధానం, ఆర్థిక వృాఎద్ధి దిశగా చైనా ప్రభుత్వం చేపట్టే చర్యలు అన్నీ కూడా బంగారం ధరలపై ప్రభావం చూపేంచేవే. ప్రపంచ వ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకుల విధానాల కారణంగా ద్రవ్యోల్బణం నియంత్రణలోనే ఉంటుందని అంచనా.

ఈ నేపథ్యంలో 2018లో బంగారం ధరలను ప్రధానంగా నిర్ణయించేవి రెండు అంశాలు. ప్రపంచవ్యాప్తంగా ఈక్విటీ మార్కెట్లు, అమెరికా మార్కెట్ల ర్యాలీకి బ్రేక్ పడుతుందా? లేక కొనసాగుతుందా? బ్రేక్ పడితే బంగారం మరోసారి వెలుగులోకి వస్తుంది. అలాగే డాలర్ విలువ కూడా బంగారం ధరలను నిర్ణయించేదే. అమెరికాలో ఆర్థిక రంగం మరింత బలోపేతమై డాలర్ విలువ పెరిగితే బంగారం ధరలపై ఒత్తిడి ఉంటుంది.

ఆర్థిక వృద్ధి, బంగారం ధరలు కలసికట్టుగా ప్రయాణించలేవు. 2017లో ప్రపంచ వృద్ధి రేటు 3.4 శాతం కాగా, ఇది 2018లో 3.6 శాతానికి చేరుతుందని భావిస్తున్నారు. వృద్ధి వేగం పుంజుకుంటే అది బంగారం ధరల పెరుగుదలకు శుభసూచికం కాదు. బంగారానికి 27,000 స్థాయి సరైనది. పెట్టుబడుల వైవిధ్యం కోసం అయితే బంగారానికి 10 శాతం వరకు నిధులు కేటాయించుకోవచ్చు అని ఏంజెల్ బ్రోకింగ్ చీఫ్ అనలిస్ట్ ప్రథమేష్ మాల్యా తెలిపారు.

అందరి చూపూ ఈ కంపెనీలపైనే

- బ్రోకరేజీ సంస్థల షేర్ల సిఫారసులు
- ఏటా పదుల సంఖ్యలో కంపెనీల ర్యాలీ
- పెరిగే అవకాశం ఉన్న షేర్లు ఎంచుకుంటే మేలు
- డాబర్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, నీల్ కమల్ బెస్ట్



న్యూఢిల్లీ: వేలాది కంపెనీలు స్టాక్ మార్కెట్లలో లిస్ట్ అయి ఉన్నాయి. ఏటా పదులు, వందల సంఖ్యలో షేర్లు ర్యాలీ చేస్తుంటాయి. అయితే, అలా పెరిగే అవకాశం ఉన్న షేర్లు ఏవన్నది అందరికీ తెలియదు. అందుకే బ్రోకరేజీ సంస్థలు ఏటా పెరిగేందుకు అవకాశం ఉన్న షేర్లను సూచిస్తుంటాయి.

డాబర్ ఇండియా: ప్రస్తుత ధర రూ.349 స్థాయిలో ఉండగా, దీనికి రూ.410 టార్గెట్ ధరతో మోతీలాల్ ఓస్వాల్ సిఫారసు చేసింది.

నీల్ కమల్: ప్రస్తుత ధర రూ.1,836. రూ.2,215 ధరతో మోతీలాల్ ఓస్వాల్ ఈ షేరును కొనుగోలుకు సిఫారసు చేసింది.

మదర్సన్ సుమి: ప్రస్తుత ధర రూ.379. మోతీలాల్ ఓస్వాల్ ఇచ్చిన టార్గెట్ రూ.458.

బ్యాంక్ ఆఫ్ బరోడా: ప్రస్తుతం రూ.151 స్థాయిలో ఉండగా, రూ.208 టార్గెట్ తో కొనుగోలుకు జియోజిత్ ఫైనాన్షియల్ సిఫారసు చేసింది.

కెన్ ఫిన్ హోమ్స్: ప్రస్తుతం రూ.473 స్థాయిలో ఉండగా, రూ.612 టార్గెట్ తో కొనుగోలు చేయవచ్చని జియోజిత్ ఫైనాన్షియల్ సిఫారసు.

భారత్ ఫోర్జ్: ప్రస్తుత ధర రూ.723 కాగా, రూ.810 టార్గెట్ తో కొనుగోలుకు జియోజిత్ ఫైనాన్షియల్ సూచించింది.

ఏషియన్ గ్రానైటో ఇండియా: ప్రస్తుత ధర రూ.576. రూ.640 లక్ష్యంతో కొనుగోలుకు ఎడెల్వీజ్ సెక్యూరిటీస్ కొనుగోలుకు సిఫారసు చేసింది.

ఎవరెస్ట్ ఇండస్ట్రీస్: ఈ స్టాక్ ధర ప్రస్తుతం రూ.581 దగ్గర ఉంది. రూ.624లక్ష్యంతో కొనుగోలు చేయవచ్చన్నది ఎడెల్వీజ్ సిఫారసు.

బిర్లా కార్ప్: ప్రస్తుత ధర రూ.1,150. రూ.1,300 టార్గెట్ తో కొనుగోలుకు ఎడెల్వీజ్ సూచించింది.

ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్: ప్రస్తుతం రూ.1,201 దగ్గర ఉన్న ఈ షేరును రచూ.1,550 లక్ష్యంతో కొనుగోలు చేయవచ్చని యాక్సిస్ సెక్యూరిటీస్ రికమెండ్ చేసింది.

ఎండ్యూరన్స్ టెక్నాలజీస్: ప్రస్తుతం రూ.1,355 దగ్గర ట్రేడ్ అవుతుండగా, రూ.1,550 లక్ష్యంతో కొనుగోలు చేయవచ్చని యాక్సిస్ సెక్యూరిటీస్ సూచించింది.

గోద్రేజ్ ఆగ్రోవెట్: ప్రస్తుత ధర రూ.579. రూ.648 లక్ష్యంతో కొనుగోలుకు యాక్సిస్ సెక్యూరిటీస్ సిఫారసు చేసింది.

రామకృాఎష్ణ ఫోర్జింగ్స్: ప్రస్తుత ధర రూ.858. టార్గెట్ రూ.975. రిలయన్స్ సెక్యూరిటీస్ సిఫారసు చేసింది.

అపోలో టైర్స్: ప్రస్తుత ధర రూ.269. లక్ష్యం రూ.305. ఇది కూడా రిలయన్స్ సెక్యూరిటీ సిఫారసే.

కజారియా సిరామిక్స్: ప్రస్తుత ధర రూ.729 కాగా, దీన్ని రూ.851 టార్గెట్ తో కొనుగోలు చేయవచ్చంటూ రిలయన్స్ సెక్యూరిటీస్ సూచించింది.

సౌత్ ఇండియన్ బ్యాంకు: ప్రస్తుత ధర రూ.31. టార్గెట్ రూ.38. దీన్ని హెచ్ డీఎఫ్ సీ సెక్యూరిటీస్ సిఫారసు చేసింది.

ఎన్ సీసీ: రూ.134 వద్దనున్న ఈ షేరును రూ.162 లక్ష్యంతో కొనుగోలు చేయవచ్చని హెచ్ డీఎఫ్ సీ సెక్యూరిటీస్ సిఫారసు.

జాగరణ్ ప్రకాశన్: రూ.179 దగ్గరున్న ఈ స్టాక్ ను రూ.199 లక్ష్యంతో కొనుగోలు చేయవచ్చని హెచ్ డీఎఫ్ సీ సెక్యూరిటీస్ సిఫారసు.

2017లో హుందాయ్ రికార్డు స్థాయి విక్రయాలు



న్యూఢిల్లీ: దేశంలో రెండవ అతిపెద్ద కార్ల ఉత్పాదక సంస్థగా పేరొందిన హుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్(హెచ్ఎంఐఎల్) గడచిన 2017 సంవత్సరంలో రికార్డు స్థాయి విక్రయాలు సాధించినట్లు తెలిపింది. మొత్తం 6,78,221 వాహనాలు విక్రయించగా, వాటిలో దేశీయంగా 5,27,320 వాహనాలు విక్రయించింది. ఈ సందర్భంగా హుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ఎండీ, సీఈవో వైకే కూ మాట్లాడుతూ గడచిన 2017లో హుందాయ్ సంస్థ బిజినిస్ ప్రణాళికను సమర్థవంతంగా అమలు పరిచింది. దీంతో రికార్డు స్థాయి విక్రయాలు జరిగాయి. మొత్తంగా గత ఏడాది 5.3శాతం అభివృద్ధి రేటును సాధించాం. దీనికితోడు కొత్తగా నెక్స్ట్ జెన్ వెర్నా, గ్రాండ్ ఐ10, ఎలైట్ ఐ20, క్రెటా వాహనాలను మార్కెట్‌లోకి ప్రవేశపెట్టామన్నారు.

ఐఎంసీఐ ఆధ్వర్యంలో ఇంటర్న్‌షిప్ కంటెస్ట్



హైదరాబాద్: హైదరాబాద్ చాప్టర్ ఆఫ్ ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంట్ కన్సల్టెంట్స్ ఆఫ్ ఇండియా(ఐఎంసీఐ) తాజాగా హైదరాబాద్ బిజినెస్ స్కూల్స్ సమ్మర్ ఇంటర్న్‌షిప్ ప్రాజెక్ట్ కంటెస్ట్-2017ను నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ఇండస్ట్రీ, అకాడమియా భాగస్వామ్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లోని అగ్రగామి బిజినెస్ స్కూళ్లనుంచి నామినేషన్లు అందగా వాటిలో ఫైనల్ జాబితాకు 6 కంపెనీలను ఎంపిక చేశారు. వీటిలో చివరిగా మూడు కంపెనీలను విజేతలుగా ప్రకటించారు. విజేఐఎంనకు చెందిన కె సౌజన్య బంగారు పతకం అందుకోగా ఎన్ఎంఐఎంఎస్‌కు చెందిన ప్రతేష్ యాదవ్, వెండి పతకాన్ని, ఎస్ఐబీఎంనకు చెందిన టబ్రిజ్ మొహతా కాంస్య పతకాన్ని అందుకున్నారు ఈ సందర్భంగా ఎన్ఐఎస్‌జీ వైస్ ప్రెసిడెంట్ సంజయ్ బాబ్డే మాట్లాడుతూ భారత్‌లో మేనేజిమెంట్ ఎడ్యుకేషన్ మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరముందన్నారు.

తొలి రోజున నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

- సెన్సెక్స్‌కు 244 పాయింట్ల నష్టం
- నిఫ్టీకి 95 పాయింట్ల నష్టం
- లాభాలతో ప్రారంభమై నష్టాల్లో ముగింపు



ముంబై: ఇటీవల రికార్డు స్థాయి పాయింట్లకు చేరుకున్న సెన్సెక్స్, కొత్త సంవత్సర ప్రారంభరోజున నష్టాల బాట పట్టింది. ఉదయం లాభాలతో ప్రారంభమైనప్పటికీ తీవ్ర ఒడుదొడుకులను ఎదుర్కొని నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 244 పాయింట్లు నష్టపోయి 33,813 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ పరిస్థితి కూడా ఇంచుమించు ఇలాగే ఉంది. మార్కెట్ ముగిసే సమయానికి 95 పాయింట్ల నష్టంతో 10,435 వద్ద ముగిసింది. ఐటీ, బ్యాంకింగ్, ఆటోమొబైల్ షేర్లు కూడా బలహీనంగా ఉండటంతో మార్కెట్ బలహీనపడింది. డాలర్తో రూపాయి మారకం విలువ రూ. 63.69గా కొనసాగుతోంది. ఎన్ఎస్ఈలో ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, కోల్‌ఇండియా, సిప్లా, సన్ఫార్మా, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ స్వల్పంగా లాభపడగా.. భారతీ ఇన్ఫ్రాటెల్, టీసీఎస్, భారత్ పెట్రోలియం, ఇండస్‌ఇండ్ బ్యాంక్, బాష్ లిమిటెడ్ షేర్లు నష్టపోయాయి.

2018లో కదిలి 2017లో చేరిన విమానం

ఆక్లాండ్: 'టైమ్ ట్రావెల్ సాధ్యమే... ఆక్లాండ్ నుంచి 2018లో బయల్దేరిన విమానం, 2017లో హొనొలులుకి చేరుకుంటుంది' అని విమానగమనాలను పర్యవేక్షించే ఫ్లైట్ రాడార్ 24 వెబ్సైట్ తమ అధికారిక ట్విట్టర్ ఖాతాలో ట్వీట్ చేసింది. వీరి ట్వీట్ వెనక లాజిక్ అర్థం చేసుకుంటే... కొన్నిసార్లు నిజమేనేమో అనిపిస్తుంది. ఇంతకీ ఇదెలా సాధ్యం అంటారా? అంతర్జాతీయ టైమ్ జోన్ల ప్రకారం చూసుకుంటే ఇది సాధ్యమవుతుంది. హవాయి ఎయిర్లైన్స్కి చెందిన హెచ్ఏ446 విమానం, ఆక్లాండ్ నుంచి బయల్దేరింది. అది బయల్దేరే సమయానికి అక్కడ న్యూఇయర్ వచ్చేసింది. మళ్లీ హొనొలులుకి చేరుకునే సరికి ఇంకా 2017 సంవత్సరమే నడుస్తుంది. దీంతో టైమ్ జోన్ల లెక్క ప్రకారం ఆ విమానం టైమ్ ట్రావెల్ చేసిందన్నమాట. ఈ ట్వీట్కి నెటిజన్లను బాగా ఆకట్టుకుంటోంది.

ఏటీఎం చార్జీలకు రెక్కలు

- ఇంటర్ చేంజ్ ఫీజు పెంచాలని డిమాండ్లు
- చార్జీలు పెంచాలని ప్రైవేటు బ్యాంకుల ఒత్తిడి
- వ్యతిరేకిస్తున్న ప్రభుత్వరంగ బ్యాంకులు
- ఖాతాదారుడు మరో బ్యాంకు ఏటీఎం వాడితే చెల్లించే చార్జీ ఇది



న్యూఢిల్లీ: ఏటీఎం లావాదేవీలపై ఇంటర్ చేంజ్ ఫీజు పెంచాలంటూ బ్యాంకుల నుంచి రిజర్వ్ బ్యాంకు ముందుకు డిమాండ్లు వస్తున్నాయి. వ్యయాలు పెరగడం, డీమోనిటైజేషన్ ప్రభావం, లావాదేవీల సంఖ్య పడిపోవడం ఇందుకు కారణాలుగా ఉన్నాయి. ఇంటర్ చేంజ్ ఫీజు అంటే, ఒక బ్యాంకు కస్టమర్ ఇంకో బ్యాంకు ఏటీఎం వినియోగించుకున్నప్పుడు చెల్లించాల్సిన చార్జీ. డీమోనిటైజేషన్ తర్వాత దేశవ్యాప్తంగా ఏటీఎంల సంఖ్య కొంత మేర తగ్గింది. ప్రభుత్వరంగ బ్యాంకుల ఏటీఎంల్లో అన్ని వేళలా నగదు లభ్యం కాని పరిస్థితి. దీంతో ఆయా బ్యాంకుల కస్టమర్లు నగదు ఉన్న ఇతర బ్యాంకుల ఏటీఎంలను వినియోగించుకుంటున్నారు. దీంతో వినియోగించుకున్న బ్యాంకు నెట్ వర్క్ కు, ఆ ఖాతాదారుడి మాతృ బ్యాంకు చార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ప్రభుత్వరంగ బ్యాంకుల కస్టమర్లు ప్రైవేటు బ్యాంకుల ఏటీఎంలను ఎక్కువగా వినియోగించు కున్నారు. దీంతో ఇంటర్ చేంజ్ చార్జీలు పెంచాలంటూ ప్రైవేటు బ్యాంకులు డిమాండ్ చేస్తున్నాయి. అయితే, ప్రభుత్వరంగంలోని పెద్ద బ్యాంకులు మాత్రం దీన్ని వ్యతిరేకిస్తున్నాయి. చార్జీలు పెరిగితే తమపై పడే భారం అధికమవుతుందని ఓ ప్రముఖ ప్రభుత్వరంగ బ్యాంకు డైరెక్టర్ ఒకరు తెలిపారు. సాధారణంగా బ్యాంకులు తమపై పడే భారాన్ని కస్టమర్లకు బదిలీ చేస్తుంటాయన్న సంగతి తెలిసిందే.

స్లీపింగ్ సొల్యూషన్ నూతన ఆవిష్కరణ



ముంబై: ప్రపంచంలో అత్యంత పురాతన బ్రాండ్‌గా ఉంటూ 100కు పైగా దేశాల్లో ఉనికి కలిగిన కింగ్ కోయిల్ మరో విప్లవాత్మక శ్రేణి ఉత్పాదనను ప్రవేశపెట్టింది. 119 ఏళ్ల అంతర్జాతీయ మాట్రెస్ బ్రాండ్ వినియోగదారులు కోరుకునే విధంగా వి4 మ్యాట్రెస్‌ను 100% ప్యూర్ ఫోమ్‌ను వినియోగించి రూపొందించారు. ఇది దీర్ఘకాల మన్నిక, సౌఖ్యం, స్టయిల్‌ను అందిస్తుంది. ఈ సందర్భంగా కింగ్‌కోయిల్ ఇండియా సేల్స్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ మనీశ్ మాథుర్ మాట్లాడుతూ విలాసంతో పాటు చక్కటి నిద్రల విశిష్టసమ్మేళనంగా 100% ప్యూర్ ఫోమ్ ఉపయోగించి రూపొందించిన అత్యున్నత శ్రేణికి చెందిన పరుపులను మార్కెట్‌లోకి ప్రవేశపెట్టాం. దేశంలో 90% మంది జనాభా నిద్ర సంబంధిత సమస్యలను ఎదుర్కొంటోంది. అటు వంటి వారికోసమే ఈ పరుపులను అందిస్తున్నామన్నారు.

కస్టమర్ల భద్రతకు ప్రాధాన్యం

- ముంబై ప్రమాదం నేపథ్యంలో నిర్ణయం
- ఎగ్జాస్టివ్ నిబంధనలు అనుసరించకుంటే సంఘం నుంచి వెలి
- స్వీయ నియంత్రణకు ముందుకొచ్చిన జాతీయ రెస్టారెంట్ల సంఘం



ముంబై: ముంబైలోని ఓ రెస్టారెంట్లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదం నేపథ్యంలో కస్టమర్ల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని రెస్టారెంట్ల జాతీయ సంఘం (ఎన్ఆర్ఏఐ) నిర్ణయించింది. ఇందుకోసం తమంతట తామే ఓ నియంత్రణ విధానాన్ని అమలు చేయాలని కూడా నిర్ణయించింది. దీంతో ఈ సంఘంలో నమోదై ఉన్న 5,500 రెస్టారెంట్లు ఇకపై భద్రతా చర్యలు తప్పనిసరిగా అమలు చేయాల్సి ఉంటుంది. ముంబైలోని ఓ రూఫ్ టాప్ రెస్టారెంట్లో గత శుక్రవారం మంటలు చెలరేగి 14 మంది మృాఎత్యువాత పడిన విషయం విదితమే. ఇకపై ఎగ్జాస్టివ్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, లేదంటే ఆయా రెస్టారెంట్లను ఎన్ఆర్ఏఐ నుంచి తొలగించడం జరుగుతుందని సంఘం అధ్యక్షుడు రాహుల్ సింగ్ తెలిపారు. ఈ నిబంధనను అమలు చేస్తుందీ, లేనిదీ తెలుసుకునేందుకు ఓ ఏజెన్సీతో తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు. మూడింట రెండొంతులు రెస్టారెంట్ పరిశ్రమ అవ్యవస్థీకృత రంగంలోనే ఉండగా, దీని వల్లే నిబంధనల ఉల్లంఘన జరుగుతోందని భావిస్తున్నట్టు పేర్కొన్నారు.

స్పైకర్ ఎండ్ ఆఫ్ సీజన్ ఫ్యాషన్ సేల్

హైదరాబాద్: భారతదేశానికి చెందిన ఫ్యాషన్ బ్రాండ్ స్పైకర్ డిసెంబర్ 21 నుంచి తన ఎండ్ ఆఫ్ సీజన్ ఫ్యాషన్ సేల్ ప్రారంభించింది. మెట్రోలు, ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోని ఎక్స్‌క్లూజివ్ అవుట్‌లెట్స్‌లో ఈ ఆఫర్లు పొందవచ్చని సంస్థ తెలిపింది. భారతదేశంలో అతిపెద్ద ఫ్యాషన్ డెనిమ్ బ్రాండ్ తన యంగ్ రెస్ట్‌లెస్ కలెక్షన్‌తో మీ వార్డ్‌రోబ్ రూపురేఖలను మార్చివేసేందుకు సర్వం సిద్ధం చేసుకుంది. ఈ పవర్ ప్యాక్డ్ కలెక్షన్ అత్యుత్తమ నాణ్యత, యూత్ అప్పీల్‌తో లభిస్తోంది. అత్యధిక స్థాయి ఫ్యాషన్ అప్పీల్‌ను కలిగి ఉండే బెస్ట్‌సెల్లింగ్ ఫ్యాషన్ ఉత్పాదనలను కొనుగోలుదారులు పొందవచ్చు. ఈ సంపూర్ణ శ్రేణి లో పురుషులకూ, మహిళలకూ అనువైన దుస్తులు ఉన్నాయని సంస్థ తెలిపింది.

ఐపీవోకు రాబోతున్న మరో ప్రైవేటు బ్యాంకు

సెబీ అనుమతి కోరిన బంధన్ బ్యాంకు

- 11.92 కోట్ల షేర్లు విక్రయానికి
- ఈ బ్యాంకు ప్రారంభమై మూడేళ్లే
- గతేడాది ఎక్కువ లాభాలు పొందిన మొబైల్ తయారీ సంస్థ... ఆపిల్
- 60 శాతం అమ్మకాలు ఆపిల్‌వే
- రెండోస్థానంలో శాంసంగ్
- పుంజుకున్న చైనా కంపెనీలు



న్యూఢిల్లీ: ప్రైవేటు రంగంలోని బంధన్ బ్యాంకు ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) కు సంబంధించి సెబీ అనుమతి కోరుతూ ఈ రోజు పత్రాలను దాఖలు చేసింది. మైక్రోఫైనాన్స్ సంస్థగా ఉన్న బంధన్ 2015లో బ్యాంకు లైసెన్స్ పొంది ఆ తర్వాత దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో బ్యాంకు శాఖలను ఏర్పాటు చేసింది. 11.92 కోట్ల షేర్లను ఐపీవోలో భాగంగా విక్రయించనున్నట్టు బంధన్ బ్యాంకు తెలిపింది. ఆర్‌బీఐ నూతన లైసెన్స్ మార్గదర్శకాల ప్రకారం కార్యకలాపాలు ప్రారంభించిన తర్వాత మూడేళ్లలోపు లేదా 2018 ఆగస్ట్ 22లోపు కంపెనీ వాటాలను స్టాక్ ఎక్స్ఛేంజ్ లలో లిస్ట్ చేయాల్సి ఉంటుంది అని బంధన్ బ్యాంకు ఐపీవో పత్రాల్లో పేర్కొంది. ఐపీవోలో భాగంగా ఐఎఫ్ సీ, ఐఎఫ్ సీ ఎఫ్ఐజీ తమకున్న వాటాల్లో కొద్ది మేర విక్రయించనుండగా, కంపెనీ తాజా ఈక్విటీ జారీ ద్వారా మిగిలిన షేర్లను ఆఫర్ చేస్తోంది.

కాగా, 2017లో స్మార్ట్‌ఫోన్ అమ్మకాల్లో అత్యధిక లాభాలు గడించిన సంస్థగా ఆపిల్ నిలిచింది. ప్రముఖ రీసెర్చ్ కంపెనీ కౌంటర్ పాయింట్ విడుదల చేసిన జాబితా ప్రకారం దాదాపు 60 శాతం షేరును ఆక్రమించి ఆపిల్ మొదటి స్థానంలో నిలిచింది. రెండో స్థానంలో శాంసంగ్ నిలిచింది. ఇక తర్వాతి స్థానాల్లో వరుసగా హువావే, ఒప్పో, వివో, షియోమీ కంపెనీలు ఉన్నాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో ఆపిల్‌కు ఉన్న లాభాలు 86 శాతం నుంచి 60 శాతానికి తగ్గిపోయాయి. ఒక్కో ఐఫోన్ విక్రయంతో ఆపిల్ 150 డాలర్ల లాభాన్ని ఆర్జించిందని కౌంటర్ పాయింట్ పేర్కొంది. పేరుగాంచిన సంస్థలతో పాటు హువావే, ఒప్పో, వివో, షియోమీలు కూడా లాభాలను ఆర్జించినట్లు కౌంటర్ పాయింట్ వెల్లడించింది.

ఎన్ఎండీసీలో నూతన సంవత్సర వేడుకలు



హైదరాబాద్: నగరంలోని ఎన్ఎండీసీ కార్పొరేట్ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఎన్ఎండీసీ కార్పొరేట్ డైరీ, క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీఎండీ, ఐఎఎస్ బైజేంద్ర కుమార్, డైరెక్టర్ (టెక్నికల్) డాక్టర్ నరేంద్ర కే నందా, డైరెక్టర్(కమర్షియల్) డీఎస్ అహ్లువాలియా, డైరెక్టర్ (పర్సనల్) సందీప్ తుల, సీవీవో కె విద్యాసాగర్ తదితరులు పాల్గొని, సిబ్బందికి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బైజేంద్ర కుమార్ మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసే సిబ్బంది పనితీరుతోనే సంస్థ అభివృద్ధి బాటలో పయనిస్తుందని పేర్కొన్నారు.

S & D

ఉత్తర కొరియాతో ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు ఉన్నాయి : అమెరికా

వాషింగ్టన్ : ఎన్నడూ లేని విధంగా ఉత్తర కొరియాతో తమ దేశం యుద్ధానికి దగ్గరవుతోందని యుఎస్ జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ మాజీ చైర్మన్ మైక్ ముల్లెన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇరు దేశాల మధ్య ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఈ సమస్యను దౌత్యపరంగా పరిష్కరించే అవకాశం ఉందని తాను అనుకోవడం లేదని తెలిపారు. తాజాగా ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు చర్చనీయంగా మారాయి. వరుసగా క్షిపణి పరీక్షలు చేస్తూ ఎవరి మాటా వినకుండా ఉత్తర కొరియా కలకలం రేపుతున్న విషయం తెలిసిందే. ఉత్తర కొరియా మరోసారి దుందుడుకు చర్యలకు పాల్పడితే తీవ్ర పరిణామాలు తప్పవంటూ అమెరికా ఇప్పటికే సైనిక విన్యాసాలు చేపట్టిన విషయం తెలిసిందే.



పుల్వామా ఎన్‌కౌంటర్ : కేంద్రంపై కాంగ్రెస్ ఫైర్

న్యూఢిల్లీ : యూరీ ఘటనకు ప్రతీకారంగా భారత ఆర్మీ నిర్వహించిన సర్జికల్ స్ట్రైక్స్ అంశాన్ని మళ్లీ కాంగ్రెస్ పార్టీ తెరపైకి తెచ్చి ఆరోపణలు గుప్పించింది. అదంతా ఓ పెద్ద డ్రామాగా అభివర్ణిస్తోంది. పుల్వామా ఎన్‌కౌంటర్ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సందీప్ దీక్షిత్ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. 'విజయవంతంగా సర్జికల్ స్ట్రైక్స్ చేశామని ఎన్డీఏ ప్రభుత్వం, ప్రధాని గర్వంగా చెప్పుకుంటున్నారు. కానీ, ఇప్పుడు జరిగిన పుల్వామా ఎన్‌కౌంటర్ అదంతా డ్రామాగా తేల్చేసింది. ఉగ్రవాదం విషయంలో పాకిస్తాన్‌ను కట్టడి చేసేందుకు ఈ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేవీ సత్ఫలితాలను ఇవ్వడం లేదు. పైగా పాకిస్తాన్ బద్ధ శత్రువంటూ ఓ వైపు ప్రకటనలు ఇస్తూ మరో వైపు వారితో చర్చలు, ద్వైపాక్షిక ఒప్పందాలు చేసుకుంటున్నారు.

కంపెనీలకు పొంచి ఉన్న ముప్పు

- పాస్‌వర్డ్స్‌లో అంకెలు, పేర్లతో జాగ్రత్త
- తరచూ పాస్‌వర్డ్స్ మార్చాలంటున్న నిపుణులు
- సైబర్ నేరాల కట్టడికి ప్రత్యేక బృందాలు
- అన్ని దేశాల్లోనూ తప్పని హ్యాకర్ల బెడద



(హైదరాబాద్,క్రైం బ్యూరో): ఒకప్పుడు ఒకే ఊరిలో తరచూ వరుస దొంగతనాలు జరిగితే దొంగలు బాబోయ్ దొంగలు అంటూ బెంబేలెత్తిపోయేవారు. అలాగే ఇటీవల కాలంలో దేశంలో సైబర్ నేరాలను పరిశీలిస్తే హ్యాకర్లు బాబోయ్ హ్యాకర్లు అనక తప్పేలా లేదు. నేరస్తులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మోసాలకు పాల్పడుతున్నారు. కంప్యూటర్ యుగంలో సైలెంట్ సైబర్ నేరాలు చోటు చేసుకుంటున్నాయి. కొత్త పుంతలు తొక్కుతున్న సాంకేతిక విప్లవంలో చోరమహాశయులు కొత్త మార్గాలు వెతుక్కుంటున్నారు. వెరసి విలువైన సమాచారం, కీలకమైన రహస్యాలను చేజిక్కించేకునేందుకు వెబ్‌సైట్లలోకి చొరబడుతున్నారు. ఇటీవల కాలంలో ప్రముఖ కంపెనీలకు చెందిన పేరుతో లక్షలాది రూపాయలు హ్యాకర్లు, సైబర్ నేరగాళ్లు దండుకున్న విషయం విధితమే. పేరుగాంచిన కంపెనీల పేర్లను తారుమారు చేసి నిరుద్యోగులను నిలువునా మోసగించారు. ఇటీవల కాలంలో ఆ ఆర్మీ అధికారికి ఫేస్‌బుక్ ద్వారా ఓ యువతి వలవేసి దేశానికి చెందిన సైనిక రహస్యాలను దక్కించుకునే యత్నాలు చేసిన విషయం తెలిసిందే. ఇలా దేశంలోని కీలక వెబ్‌సైట్లకు హ్యాకర్ల నుంచి ముప్పు పొంచివుంది. ఈ నేపథ్యంలో దేశంలోని కీలక వెబ్‌సైట్లను కష్టకాలం వచ్చిపడింది. ఉగ్రవాదులు వెబ్‌సైట్లపై దాడీ ప్రారంభించారు. హ్యాకర్లను రంగంలోకి దింపారు. బాంబు దాడులే కాదు, కిడ్నాప్‌లు, హత్యలు కాల్పులకు తెగబడటం సారధారణ విషయం. అయితే భారతదేశ ఐటి రంగంపై యుద్ధం చేయడం మాత్రం ప్రత్యేక విషయం. భారత్ వెబ్‌సైట్లలోనికి అక్రమంగా చొరబడి అక్కడి విషయాలను సంగ్రహించడమే కాకుండా అందులో అనసవరపు విషయాలను జొప్పిస్తున్నారు. ఇలాంటి హ్యాకింగ్‌తో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కాగా హ్యాకింగ్ బెడద అన్నది భారతదేశంలోనే కాదు అగ్రదేశాలల్లో సైతం హ్యాకింగ్ బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కీలకమైన సైనిక దళాలు, దేశ భద్రత వంటి కీలకమైన అంశాలకు సంబంధించిన ముఖ్య రహస్యాలను హ్యాకర్లు తస్కరించడం జరుగుతోంది. హ్యాకింగ్ జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికీ హ్యాకర్లు మరింత రెచ్చిపోతున్నారు. అధునిక సాంకేతిక పరిజ్ఞానంతో హ్యాకింగ్‌కు పాల్పడుతూనే వున్నారు. గతంలో కంప్యూటర్ వినియోగించే సమయంలో రక్షణ కోసం వాడే పాస్‌వర్డ్స్, ఇతరాత్ర జాగ్రత్తలు ఎలా ఉంటాయో వాటిని కనుగొని వెబ్‌సైట్లలోకి చొరబడే అవకాశాలున్నాయి. హ్యాకింగ్‌లో ఆరితీరేని వారు ఇతరుల వెబ్‌సైట్లలోకి సులభంగా వెళుతున్నారు. ఇందుకోసం ఎప్పటికప్పుడు ఆధునిక టెక్నాలజీలను వారు ఉపయోగిస్తున్నారు.

తొలినాళ్లలో హ్యాకింగ్ అన్నది నేరంగా పరిగణించేవారు కాదు. ఇదేదో సరదాకు చేసిన పనిగా, అకతాయిల పనిగా భావించేవారు. అయితే దేశ భద్రతకు సంబంధించిన అంశాల్లో చొరబడటం, వేరొకరి విలువైన సమాచారాన్ని తస్కరించడం, లేదా వ్యాపార రహస్యాలను బట్టబయలు చేయడం, ఆయా కంపెనీల పేరిట పెద్దఎత్తున ఆర్థిక లావాదేవీలను దారి మళ్లించడంలాంటి నేరాలు చోటుచేసుకుంటున్నాయి. దీంతో కంప్యూటర్ రంగంలోని నిపుణులతోపాటు ప్రభుత్వాలు సైతం హ్యాకింగ్ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే వివిధ దర్యాప్తు సంస్థలు ప్రత్యేకంగా హ్యాకర్ల ఆచూకీ తెలుసుకుని కఠినంగా శిక్షించేందుకు సమాయత్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో హ్యాకర్లను శిక్షించేందుకు కొన్ని కొత్త చట్టాలు సైతం రూపొందించారు. ఆత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో హ్యాకర్ల సమాచారాన్ని తెలుసుకుని శిక్షించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్ర వెబ్‌సైట్లలో చొరబడిన వారి వివరాలు తెలుసుకునేందుకు రెండు రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వాలు సిఐడి విభాగంలో ఉన్న ప్రత్యేక సైబర్ నేరాల విభాగానికి అప్పగించింది. ఇటీవల కాలంలో సైబర్ క్రైంలకు సంబంధించి తెలుగు రాష్ట్రాల సిఐడి అధికారులు ఉత్తమ ఫలితాలు సాధించారన్నది సమాచారం.

ఒక్క భారతదేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో హ్యాకర్ల భరతం పట్టేందుకు ఆయా దేశాలు ప్రత్యేక నిఘా వర్గాలను రంగంలోకి దింపాయి. అలాగే దర్యాప్తు ఏజెన్సీలు సైతం హ్యాకర్ల వేట సాగిస్తున్నాయి. 1990వ దశకంలో ఇంటర్‌పోల్, ఎఫ్‌బిఐ, ఎజిబి, సిఐఏ, ఎం15, యునైటెడ్ నేషన్స్ వింగ్ వంటి అనేక నిఘా విభాగాలు సైబర్ నేరాలపై దృష్టిసారించాయి. అదేవిధంగా నేరం జరిగిన అనంతరం నిందితుల కోసం గాలించడం కంటే ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలన్న దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయి. ప్రోగ్రామ్ క్రాక్ కాకుండా ఉండేందుకు ప్రత్యేక తరహాలు, పాస్‌వర్డ్స్ ముందే రూపొందించుకోవాలి, అలాగే సాధారణ మైన పదాలు, సంఖ్యలు ఉంటే త్వరగా హ్యాకింగ్‌కు గురవుతున్నాయని నిఘా వర్గాల వారు వె ల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొందరు తమ పేర్లు, తాము పనిచేస్తున్న శాఖల పేర్లు, అడ్మిన్, పాలసీ, ఫండ్స్, ఆర్డర్ వంటివి తరచూ ఉపయోగిస్తుంటారు. దీనిని హ్యాకర్లు తక్కువ కాలంలో గుర్తించి పాస్‌వర్డ్ ఛేదించి వెబ్‌సైట్లలోకి దూరిపోతున్నారు. వైబ్‌సైట్లకు ఫైర్‌వాల్‌ను ప్రత్యేకంగా రూపొందించుకోవాలి. అదేవిధంగా కంప్యూటర్‌పై పూర్తిస్థాయి అవగాహన, ఇంతకూ హ్యాకింగ్ ఏ విధంగా జరుగుతుందన్న అంశంపై పరిజ్ఞానం తప్పనిసరిగ్గా ఉండాలి.

వీటి భద్రత ఎంత వరకు ఉందన్న విషయాలను గ్రహించాలి. ప్రస్తుతం కంప్యూటర్ రంగంలో హ్యాకర్స్, నెట్‌వర్క్ గార్డియన్స్‌కు మధ్య ఒక విధంగా చెప్పాలంటే యుద్ధమే జరుగుతోందని చెప్పవచ్చు. వెబ్‌సైట్లను పరిరక్షించుకోవడానికి ఎన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నప్పటికీ హ్యాకర్లు అంతకంటే వేగంగా వెబ్‌సైట్లలోకి చొరబడుతున్నారు. హ్యాకర్ల బెడద నుంచి తప్పించుకోవడానికి అగ్ర రాజ్యాలు కోట్లాది డాలర్లు వెచ్చిస్తున్నాయి. ప్రస్తుత దేశ భద్రత కోసం రక్షణా రగంగానికి ఖర్చు పెడుతున్న విధంగానే కంపూటర్లు, తదితర సాంకేతిక పరికరాలను రక్షించుకోవడానికి అంతే ప్రాధాన్యత ఇవ్వవలసిన పరిస్థితులు దాపురించాయి.

కాశ్మీర్ తీవ్రవాది బుర్హాన్ వనీపై
యానిమేటెడ్ చిత్రం



ఇస్లామాబాద్ : భారతీయ సైన్యం హతమార్చిన కాశ్మీర్ తీవ్రవాది బుర్హాన్ వనీని అమర వీరుడిగా కీర్తిస్తూ నిర్మించిన 'బుర్హాన్: ద సన్ ఆఫ్‌కాశ్మీర్' చిత్రం టీజర్ విడుదలైంది. కొత్త సంవత్సరం సందర్భంగా ఈ టీజర్‌ను విడుదల చేశారు. పాకిస్తాన్‌కు చెందిన రానా అబ్రార్ అనే దర్శకుడు ఈ చిత్రానికి దర్శకత్వం వహించాడు. ఈ చిత్రంలో బుర్హాన్ వనీని ఓ అమరవీరుడిగా చిత్రీకరించారు. హిజ్బుల్ ముజాహిద్దీన్ కమాండర్‌గా పని చేసిన బుర్హాన్‌ను 2016 జూలై 8న భారత సైన్యం హతమార్చింది. ఆ తరువాత బుర్హాన్‌ను పొగుడుతూ అప్పటి పాకిస్తాన్ ప్రధాని నవాజ్ షరీఫ్ సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.

హార్వీ వెయిన్‌స్టీన్ లైంగిక హింసపై
తొలిసారి స్పందించిన కేట్ విన్‌స్లెట్



లాస్ ఏంజెలిస్ : హార్వీ వెయిన్ స్టీన్... ఇటీవలి కాలంలో ఎంతో మంది హాలీవుడ్ హీరోయిన్లు లైంగిక ఆరోపణలు చేసిన నిర్మాత. తన చర్యలతో పలువురిని వేధించిన హార్వీ లక్ష్యంగా 'మీ టూ' అనే హ్యాష్ ట్యాగ్ మొదలవగానే, ఆయన చేతిలో వేధింపులకు గురైన పలువురు సెలబ్రిటీలు గొంతు విప్పారు. ఇక తాజాగా 'టైటానిక్' హీరోయిన్ కేట్ విన్‌స్లెట్ కూడా తనకు ఎదురైన అనుభవాన్ని చెప్పింది. 'టైటానిక్' వచ్చిన చాలా రోజుల తరువాత, 2009లో కేట్ 'ది రీడర్' అనే సినిమాకు ఉత్తమ నటిగా ఆస్కార్ అందుకుంది. ఆ సమయంలో హార్వీ గురించి వేదికపై మాట్లాడాలని ఒత్తిడి వచ్చిందట. కేట్ మాత్రం ససేమిరా అని ఒక్క ముక్క కూడా హార్వీ గురించి చెప్పలేదట. ఇక, ఇప్పుడు హార్వీ గురించి ఆరోపణలు వెల్లువెత్తుతుంటే, కేట్ స్పందిస్తూ, అటువంటి వాడిని భరించడం చాలా కష్టమని తేల్చింది. తన తొలి సినిమా 'హెవెన్లీ క్రియేచర్స్'కు హార్వీ కూడా ఓ నిర్మాత అని గుర్తు చేస్తూ, ఆపై ఎప్పుడు కలిసినా, తనకు తొలి అవకాశాన్ని నేనే ఇచ్చానని హార్వీ అంటుండేవాడని, తాను మూడుసార్లు ఆడిషన్‌కు వెళ్లి సెలక్ట్ అయితే, అతను నాకు అవకాశం ఇవ్వడమేమిటని ప్రశ్నించింది. తాను ఎప్పుడు కలిసినా చాలా కటువుగా మాట్లాడేవాడని, అందువల్లే ఆస్కార్ వేడుకల్లో అతని గురించి చెప్పాల్సినంత సీన్ ఉందని అనుకోలేదని తెలిపింది.

ఓ బటన్ నొక్కితే బయలుదేరే అణు బాంబు

- కిమ్ జాంగ్ ఉన్ న్యూ ఇయర్ మెసేజ్
- తనదైన శైలిలో న్యూ ఇయర్ విషెస్ చెప్పిన కిమ్ జాంగ్

ప్యాంగ్‌యాంగ్ : ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్ కొత్త సంవత్సరం శుభాకాంక్షలను తనదైన శైలిలో వినూత్నంగా తెలిపారు. తన టేబుల్‌పై ఓ బటన్ ఉందని, దాన్ని నొక్కితే అణు బాంబు బయలుదేరుతుందని హెచ్చరించారు. ఉత్తర కొరియా అణ్వస్త్ర సంపద కలిగి ఉన్న దేశమే నంటూ, 'నా టేబుల్‌పై ఎల్లప్పుడూ న్యూక్లి యర్ బటన్ ఉంటుంది. నేనేమీ బ్లాక్‌మెయిల్ చేయడం లేదు. ఇది నిజంగా నిజం' అని ఆయన వ్యాఖ్యా నించారు. కొంత కాలంగా ఉత్తర కొరియాపై ఆంక్ష ను అమలు చేస్తున్నప్పటికీ, వాటిని బేఖాతరు చేస్తూ, తన అణు పరీక్షలను కిమ్ కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. కిమ్‌ను కట్టడి చేయాలని అమె రికా ఎంతగా ప్రయత్నాలు సాగిస్తున్నారు.



పొగమంచు కౌగిలిలో ఢిల్లీ



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీ పొగమంచు కౌగిలిలో చిక్కుకుంది. ఈ సీజన్‌లోనే ఎన్నడూ లేనంతగా మంచు కురవడంతో విమాన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో పలు విమానాలు నిలచిపోయాయి. మొత్తంగా 220 విమానాలపై మంచు ప్రభావం పడింది. 150 విమానాలు ఆలస్యంగా నడవగా మరి 50 విమానాలను దారి మళ్లించారు. రన్‌వేపై సోమవారం తెల్లవారు జామున 6 గంటలకు విజిబులిటీ 200 మీటర్లకు పడిపోయిందని, ఏడు గంటలకు అది 50 మీటర్లకు తగ్గిందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ కారణంగా మరి 20 విమానాలను రద్దు చేశారు. విజిబులిటీ 25-50 మీటర్ల లోపు ఉంటేనే విమానాలను ల్యాండ్ చేయడానికి పైలట్లకు అనుమతి ఇస్తారు. విమానాలు ఆలస్యం కావడంతో విమానాశ్రయంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విమానం కోసం దాదాపు 6 గంటలపాటు వేచి చూడాల్సి వచ్చింది. దీంతో ప్రయాణికులతో విమానాశ్రయం రద్దీగా మారింది. మరో వైపు రైలు ప్రయాణాలపైనా పొగమంచు ప్రభావం పడింది. 90 రైళ్లు ఆలస్యంగా నడవగా, 15 రైళ్లను రద్దు చేశారు.

మొదటి పేజీ తరువాయి

కొత్త ఏడాదైనా బతుకులు బాగుపడేనా?

చేయడం అభినందనీయమేనని, ఈ కులాల విద్యా, ఉద్యోగ, ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని ప్రకటించారని, అందుకు బి.సి జనాభా ప్రకారం పెంచాలి. ఈ మేరకు రాజ్యాంగ సవరణకు ప్రయత్నం చేయాలని కోరుతున్నారు. వచ్చే ఎన్నికలలో బి.సి లకు 59 శాతం అసెంబ్లీ-పార్లమెంటు టికెట్లు ఇవ్వాలని, చట్ట సభలలో 59 శాతం రిజర్వేషన్లు పెట్టాలని అసెంబ్లీ చేసిన తీర్మాణం పై ముఖ్యమంత్రి నాయకత్వంలో అఖిల పక్షాన్ని డిల్లీకి తీసుకవెళ్ళి ప్రధానమంత్రితో చర్చలు జరుపాలని డిమాండ్ చేస్తున్నారు. పంచాయతీరాజ్/స్థానిక సంస్థల రిజర్వేషన్లను 34 శాతం నుంచి జనాభా ప్రకారం పెంచాలి. ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. బి.సి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు జనాభా ప్రకారం 25శాతం నుంచి 59 శాతంకు పెంచాలి. బి.సి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ ను తొలగించాలి. ఏ వర్గాలకు లేని క్రిమిలేయర్ బి.సి.లకెందుకు? తమిళనాడు రాష్ట్ర క్రిమిలేయర్ తొలగించిందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. రూ.10 వేల కోట్లతో బి.సి. సబ్-ప్లాన్ ఏర్పాటు చేయాలని, పారిశ్రామిక పాలసీలో బి.సి లకు జనాభా ప్రకారం కోటా ఇచ్చి, బి.సి పారిశ్రామిక పాలసీ ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. భూములు లేని బి.సి. రైతులకు మూడు ఎకరాల భూమి ప్రభుత్వం మంజూరు చేయాలని, నామినేటెడ్ పోస్టులలో చైర్మన్లు, డైరెక్టర్లు, -ఇతర, పోస్టులలో బి.సి.లకు 59 శాతం పోస్టులు ఇచ్చే విధంగా విధాన నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అన్ని కుల సంఘాలకు-ఒక్కొక్క కుల సంఘంకు 10 ఎకరాల భూమి- 10 కోట్ల బడ్జెట్ కేటాయించాలని కోరుతున్నారు. కులాంతర వివాహాలు చేసుకొనే దంపతులకు ఇచ్చే ప్రోత్సాహక పారితోషికం 10 వేల నుంచి రెండు లక్షలకు పెంచాలని, జూనియర్ అడ్వకేట్లకిచ్చే స్టైఫండును ఒక వెయ్యి నుంచి 10 వేలకు పెంచి, అర్హులందరికీ ఇవ్వాలని కోరుతున్నారు. డబుల్ బెడ్ రూమ్ స్కీం లో బి.సి.లకు జనాభా ప్రకారం 52 శాతం కోటా ఇవ్వాలని, కమీషనర్ గా , ప్రిన్సిపాల్ సెక్రటరీ గా బి.సి కులానికి చెందిన వారినే నియమించాలని డిమాండ్ చేస్తున్నారు. బి.సి.కార్పోరేషన్ కు ఏటా 5 వేల కోట్లు కేటాయించాలి. కార్పోరేషన్ కేటాయించిన వెయ్యి కోట్ల బడ్జెట్ వెంటనే విడుదల చేసి రుణాలు ఇవ్వాలి. రజక ఫెడరేషన్ కు 250 కోట్లు, నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ కు 250 కోట్లు కేటాయించిన బడ్జెటును వెంటనే విడుదల చేయాలి. బి.సి కులవృత్తుల ఫెడరేషన్లు దాదాపు 12 ఉన్నవి. ఈ కులాల జనాభా నిష్పత్తిలో బడ్జెటుల కేటాయింపులు చేయాలి. గీత కార్పోరేషన్ కు 2 వేల కోట్ల నిధులు కేటాయించాలి. వడ్డెర, విశ్వబ్రాహ్మణ, కుమ్మర/శాలివాహన, వాల్మీకి/బోయ, దర్జీ, సగర, మేదర కార్పోరేషన్, పూసల/క్రిష్ణబలిజ, బట్రాజు ఫెడరేషన్ లకు రూ.250 కోట్ల చొప్పున కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. సంచార జాతుల ఫెడరేషన్ కు 250 కోట్లు, తదితర ఫెడరేషన్ల కు జనాభా ప్రకారం నిధులు కేటాయించాలని కోరుతున్నారు. అలాగే అరెకటిక-కటిక కులానికి ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి అన్ని ఫెడరేషన్లకు చైర్మన్-పాలక మండళ్ళను నియమించాలని డిమాండ్ చేస్తున్నారు. బి.సి. ఫెడరేషన్ల(వృత్తి, కుల) ద్వారా ఇచ్చే గ్రూపు రుణాల విధానం రద్దు చేసి వ్యక్తిగత రుణం మంజూరు చేయాలి. బి.సి.స్టడీ సర్కిల్స్ కు పూర్తి వసతులతో ప్రతి జిల్లాలో స్వంత భవనాలు నిర్మించాలి. హాస్టళ్ళు ఏర్పాటు చేయాలి. బి.సి.స్టడీ సర్కిల్స్ అన్ని పోటీ పరీక్షలకు ప్రతి జిల్లాలో అభ్యర్థుల సంఖ్య పెంచి 10 బ్యాచ్ లుగా కోచింగ్ ఇవ్వాలి. ముఖ్యంగా సివిల్స్ తో పాటు గ్రూపు-1, గ్రూపు-2, గ్రూపు-3, టీచర్ పోస్టులు, పోలీసు, యస్.ఐ., బ్యాంకింగు, పంచాయతీరాజ్ సెక్రటరి, కేంద్ర సర్వీసు ఉద్యోగాలు తదితర అన్ని పోటీ పరీక్షలకు కోచింగు ఇవ్వాలని కోరుతున్నారు. ఇంజనీరింగ్/ యం.బి.ఎ./ యం.సి.ఎ./ ఫార్మసీ/ పి.జి./ డిగ్రీ కోర్సులు చదివే విద్యార్థులు మొత్తం ఫీజులను ప్రభుత్వమే భరించాలి. ప్రభుత్వం విధించిన షరతులను ముఖ్యంగా 10 వేల ర్యాంకు వరకు మొత్తం ఫీజులను చెల్లించి మిగతావారికి 35 వేలు చెల్లిస్తామని నిబంధన తొలగించి గతంలో మాదిరిగా 2008లో స్కీము ప్రవేశపెట్టినవుడు ఉన్న మాదిరిగా స్కీమును యదాతథంగా అమలుచేయాలి. బి.సి కాలేజీ హాస్టల్ వార్డెన్ పోస్టులను గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1గా అప్ గ్రేడ్ చేయాలి. కాలేజీ హాస్టళ్ళలో పి.జి. కోర్సులు వృాఎత్తి విద్యా కోర్సులు చదివే విద్యార్థులు ఉంటున్నారు. ఈ హాస్టళ్ళ నిర్వహణ చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. అప్ గ్రేడ్ చేస్తే వార్డెన్లు ఉద్యోగం చేయడానికి ముందుకు వస్తారు. ఇప్పటికే చాలామంది రాజీనామా చేసి వెళ్ళిపోతున్నారు. ఖాళీగా ఉన్న వార్డెన్ల-వర్కర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. రేసిడేన్షియల్ పాటశాలలకు హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో ఉన్న మూసివేసిన ఇంజనీరింగ్ కాలేజీ భవనాలను కొనుగోలు చేయాలి. కాలేజీ హాస్టళ్ళ నిర్మాణానికి హైదరాబాద్ లో ప్రభుత్వ/ఎయిడెడ్ కాలేజీలు/పాటశాలల ప్రాంగణంలో స్థలాలు తీసుకొని స్వంత భవనాలు నిర్మించాలి. బి.సి. రేసిడేన్షియల్ పాటశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేయాలనే బిసిలు డిమాండ్ చేస్తున్నారు.



కెన్యాలో కుప్పకూలిన గూగుల్ బెలూన్

నైరోబి : అత్యంత ఎత్తులోకి బెలూన్లను వదలడం ద్వారా భూమిపై కనీస సౌకర్యాలు లేని ప్రాంతాలకు సైతం హై స్పీడ్ ఇంటర్ నెట్ సేవలు అందించనున్నట్టు గూగుల్ గత ఏడాది ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ప్రాజెక్టు లూన్ పేరిట పది బెలూన్లతో కూడిన అతిపెద్ద బెలూన్‌ను గత ఏడాది జూలైలో ప్రయోగించారు. ఈ అతిపెద్ద బెలూన్ కెన్యా పంట పొలాల్లో కుప్పకూలింది. శుక్రవారం రాత్రి మెరులోని ఎన్‌థంబిరోలో అకస్మాత్తుగా ఈ అతిపెద్ద బెలూన్ కూలినట్టు స్థానిక మీడియా కథనం. కూలిన బెలూన్‌ను చూసేందుకు వెళ్లిన గ్రామస్థులు ఆ తరువాత విపరీతమైన తలనొప్పికి గురైనట్టు తెలుస్తోంది.

కిక్కు దించారు

ప్రదీప్ కారును పోలీసులు ఆపారు. బ్రీత్ అనలైజ్ చేయగా.. 178 పాయింట్లు నమోదయ్యాయి. సాధారణంగా 35 పాయింట్లు దాటితేనే వాహనదారుడికి శిక్ష, వాహనం సీజ్ లాంటి చర్యలుంటాయి. మోతాదు కంటే చాలా ఎక్కువ మద్యం సేవించి, వాహనం నడిపిన ప్రదీప్‌కు సవరించిన నిబంధనలను అనుసరించి భారీ శిక్షలు పడే అవకాశం ఉంది. అయితే పోలీసులు కేసును ఎలా నమోదుచేస్తారనేది తెలియాల్సిఉంది.హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ల పరిధిలో మొత్తం 2,499 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 1,683 కేసులు, సైబరాబాద్ పరిధిలో 582, రాచకొండ కమిషనరేట్ పరిధిలో 234 కేసులు నమోదు అయ్యాయి. నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో 122 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయినట్లు పోలీసులు వెల్లడించారు.

న్యూఢిల్లీలో 1,752 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు....

దేశ రాజధాని న్యూఢిల్లీలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వేల సంఖ్యలో డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు అయ్యాయి. అర్ధరాత్రి 12 గంటల కంటే ముందు 745 మంది డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడినట్లు ఢిల్లీ పోలీసు స్పెషల్ పీఆర్‌వో దీపేంద్ర పఠాక్ తెలిపారు. 12 గంటల తర్వాత 1007 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. మొత్తంగా 1,752 కేసులు నమోదయ్యాయి. 90 శాతం మంది యువత నిబంధనలు ఉల్లంఘించారని పఠాక్ స్పష్టం చేశారు.

బెంగుళూరులో...

బెంగళూరులో 1300 మంది ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించారని బెంగళూరు పోలీసు కమిషనర్ సునీల్ కుమార్ తెలిపారు. వేధింపుల కేసులు నమోదు కాలేదని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులున మోదు చేసినట్లు కమిషనర్ వెల్లడించారు.

మొదటి పేజీ తరువాయి

విశ్వసనీయతకు పాతర



ప్రేమ చూపింది కేవలం వైఎస్ఆర్ మాత్రమే. చంద్రబాబు ముష్టి వేసినట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నారు. అదికూడా సరిగా ఇంజనీరింగ్ విద్యార్థులకు అందడం లేదు. వైఎస్ఆర్ ఒక అడుగు ముందుకేస్తే ఆయన కొడుకుగా నేను మరో రెండడుగులు ముందుకేస్తా. ప్రతి పేద కుటుంబానికి తోడుగా ఉండి, ప్రతి విద్యార్థిని ఉచితంగా పెద్ద చదువులు చదివించే బాధ్యత నాది. మీ పిల్లలను బడికి పంపితే.. ప్రతి తల్లికి ఏడాదికి రూ.15వేలు ఇస్తాం. ఎంత ఖర్చైనా మేం భరిస్తాం. డాక్టర్లు, ఇంజినీర్లను చేస్తాం. ఫీజులు లక్షల్లో ఉన్నా కడతాం. చదివించడమే కాదు.హాస్టల్ ఖర్చులకు రూ.20వేలు కూడా ఇస్తాం. వైసీపీ ప్రకటించిన నవరత్నాలలో ఏమైనా సలహాలు, సూచనలు ఉంటే ఇవ్వండి. వాటిని మరింతగా మెరుగు దిద్ది ముందుకు వెళదాం.' అని అన్నారు.

ఉద్యోగుల గొప్పతనమే

భావించి వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇవ్వాలని నిర్ణయించాం. 2018 ఫిబ్రవరి లేదా మార్చి నుంచి 24 గంటల సరఫరా చేయాలని మొదట భావించాం. కానీ అంతకన్నా ముందుగానే జనవరి 1 నుంచే యాసంగి పంటలు చేసుకునే విధంగా 24 గంటల సరఫరా ప్రారంభించడం సంతోషకరం. దేశంలో కొన్ని రాష్ట్రాలు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నప్పటికీ, పరిమిత గంటల్లో మాత్రమే ఇస్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లో 24 గంటలు వ్యవసాయానికి ఇస్తున్నప్పటికీ చార్జీలు వసూలు చేస్తున్నారు. 24 గంటల పాటు ఉచితంగా వ్యవసాయానికి కరెంటు ఇచ్చే రాష్ట్రం తెలంగాణ తప్ప దేశంలో మరేదీ లేదు. ఇది తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం మాత్రమే కాదు. తెలంగాణ రైతులకు అత్యంత ఆవశ్యకమైన విషయం. నాకు ఉదయం చాలా రాష్ట్రాల నుంచి శుభాకాంక్షలు అందుతున్నాయి. రైతుల సంక్షేమం కోసం తీసుకున్న గొప్ప నిర్ణయమని అభినందనలు తెలుపుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులంతా ఎంతో సంతోషంగా ఉన్నారు. పక్కా ప్రణాళికతో, పకడ్బందీ కార్యాచరణతో ముందుకుపోవడం వల్లే ఈ విజయం సాధ్యమైంది అని ముఖ్యమంత్రి చెప్పారు.

ముఖ్యమంత్రిని కలిసిన వారిలో టిఎస్ఇఆర్సి చైర్మన్ ఇస్మాయిల్ అలీ ఖాన్, ఎస్.పి.డి.సి.ఎల్. సిఎండి రఘుమారెడ్డి, ట్రాన్స్ కో జెఎండి శ్రీనివాసరావు, జెన్ కో డైరెక్టర్లు సల్లకొండ అశోక్ కుమార్, వెంకటరాజం, లలిత్ కుమార్, టిఎస్ఎస్పిడిసిఎల్ డైరెక్టర్ కమాలుద్దీన్ అలీఖాన్, ట్రాన్స్ కో డైరెక్టర్ జి.నర్సింగ్ రావు, పిజిసిఐఎల్ ఇడి వి.శేఖర్, జిఎం ఎస్.రవి తదితరులున్నారు.

ముఖ్యమంత్రికి సిఎండి కృతజ్ఞతలు...

విద్యుత్ శాఖ ఉద్యోగులందరికీ ఒక ప్రత్యేక ఇంక్రిమెంటు ప్రకటించినందుకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుకు జెన్ కో ట్రాన్స్ కో సిఎండి డి.ప్రభాకర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం విద్యుత్ శాఖ ఉద్యోగుల్లో మరింత ఆత్మస్థయిర్యాన్ని నిలుపుతుందని, వారంతా రెట్టింపు ఉత్సాహంతో విధులు నిర్వహిస్తారని ప్రభాకర్ రావు చెప్పారు. ముఖ్యమంత్రి దార్శనికత, మార్గదర్శకంలో విద్యుత్ సంస్థలు తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితిని మెరుగుపరచగలిగాయని ఆయన అన్నారు.





బ్యాంక్ సేవలను డిపాజిట్‌దారులు సద్వినియోగం చేసుకోవాలి

సుధా బ్యాంక్ వసుధ యాప్‌ను ప్రారంభించిన మంత్రి

సూర్యాపేట, మేజర్‌న్యూస్: సుధాబ్యాంక్ సేవలను డిపాజిట్‌దారులు సద్వినియోగం చేసుకొవాలని మంత్రి జి. జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని స్థానిక సుధాబ్యాంక్ వద్ద బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన వసుధ యాప్‌ను మంత్రి లాంఛ నంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న మొత్తాలను డిపాజిట్‌లుగా స్వీకరించి అల్పదాయవర్గాల వారికి తిరిగి రుణా సదుపాయం కల్పించేందుకు యాప్ ఉపయోగపడుతుందని అన్నారు. సమాజంలో అందరి మన్ననలు పొందినప్పుడు ప్రజల విశ్వాసాని చూరగొంటారిని తెలిపారు. అనంతరం నూతన క్యాలెం డర్, ఈనెల 6 నుండి స్థానిక గాంధీపార్క్‌లో జరుగు త్యాగరాజ ఆరాధనోత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో సుధాబ్యాంక్ వ్యవస్థాపక చైర్మన్ మీలా సత్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ గండూరి ప్రవళిక, నాయకులు టిడిపికార్యనిర్వహణ కార్యదర్శి, కనకదుర్గ ఆలయ బోర్డు సభ్యులు పెద్దిరెడ్డి రాజా, టిఆర్‌ఎస్‌నాయకులు బడుగు లింగయ్యయాదవ్, గన్నారెడ్డి, డైరెక్టర్లు మీలా మహాదేవ్, కోటగిరి రాధాకిష్ణ, బోనగిరి బాస్కర్, పోనుగంటి నిర్మల, గండూరి శంకర్, గండూరి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.


పార్టీ కార్యాలయమే దేవాలయం

- నామినేటేడ్ పదవులపై ఎమ్మెల్యేలకే సర్వ హక్కులు
- ఉద్యమంలో పనిచేసిన వారికి పదవులు ఇవ్వాల్సింది వారే
- ప్రభుత్వ కార్యక్రమాలు పార్టీకి భవిష్యత్ ఉండేలా డిజైన్ చేశాం
- పార్టీ ఎక్కడా తప్పు చేయదు
- కార్యకర్తలు పదవులు కోరుకోవటంలో తప్పులేదు
- టిఆర్‌ఎస్ జిల్లా కార్యాలయ ప్రారంభోత్సంలో మంత్రి తుమ్మల



ఖమ్మం సూర్య బ్యూరో : పార్టీ కార్యాలయం కార్యకర్తలకు దేవాలయంగా ఉపయోగపడాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం రాష్ట్రంలోనే మొదటిదిగా ఖమ్మంలో కొత్తగా నిర్మించిన టిఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని ఆయన ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులకు ఇది ఎంతో ఉపయోగపడుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యకర్తలు పదవులు కోరుకోవటంలో తప్పులేదని ఉద్యమం లో పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఇవ్వాల్సిందేనని అదే సందర్భంలో వివిధ పార్టీల నుంచి వచ్చిన వారికి సముచిత స్థానం ఇవ్వాల్సి ఉందని తెలిపారు. తాటి వెంకటేశ్వర్లు లాంటి వారు వైకాపా నుంచి టిఆర్‌యస్‌లో చేరారని ఆయన పార్టీలో చేరేటప్పుడే కార్పొరేషన్ ఇస్తామనే ఒప్పందం మేరకే ఇవ్వాల్సి వచ్చిం దన్నారు. అదే విధంగా తెలుగుదేశం నుంచి కొండ బాలకోటేశ్వరరావుకు కూడా హామీ మేరకే కార్పొరేషన్ ఇవ్వటం జరిగిందని వివరణ ఇచ్చారు. ఉద్యమంలో పనిచేసిన వారికి ఈ టర్మ్‌లో ఆలోచన చేయవద్దని చెప్పాం అయినప్పటికి కొన్నిచోట్ల ఇవ్వటం జరిగిందన్నారు. మార్కెట్ కమిటీలు, గ్రంథా లయాలు ఎమ్మెల్యేలు చెప్పిన వారికే ఇచ్చామని అన్నారు. ఆయా నియోజక వర్గాల్లో నామినేటేడ్ పదవులన్నీ స్థానిక ఎమ్మెల్యేలకే ఇచ్చాం, సర్వహక్కులు వారివే అనిఅన్నారు. పార్టీలో వారి స్థాయిని భట్టి పదవులు కేటాయించటం జరుగుతుందని పేర్కొన్నారు. వేరే పార్టీనుంచి వచ్చిన వారికి సైతం ఇన్‌చార్జీలగా ఇచ్చిన సంగతి గుర్తించాలన్నారు. ప్రభుత్వ కార్యాక్రమాలు పార్టీకి భవిష్యత్ ఉండేలా డిజైన్ చేశా మని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రతిష్టను మరింత పెంచేందుకే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపుల్లో నిజమైన లబ్దిదారులకు అందేలా ఆర్‌డిఓలకు, తహశీల్దార్లకు అధికారాలు ఇవ్వటం జరిగిందని తెలిపారు. పార్టీ లకు అతీతంగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. అంగన్‌వాడీల ఎంపికలో కూడా ఇదే విధంగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. పార్టీ ఎక్కడ తప్పు చేయదని ప్రతి కార్యకర్త నీతిగా, నిర్భీతిగా తలెత్తుకొని తిరిగిలా చేయాలని కోరారు. సభలో పాల్గొన్న మండలి చీఫ్‌విప్ పల్లా రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ 2018 నూతన సంవత్సర కానుకగా సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటల విద్యుత్ ఇచ్చేందుకు నిర్ణయించటం జరిగిందన్నారు. ఈ సంవత్సరంలో నామి నేటేడ్ పదవులన్నీ భర్తీచేసేందుకు ముఖ్యమంత్రి నిర్ణయించటం జరిగిందని అన్నారు. పార్టీ అభివృద్ధికి ప్రతికార్యకర్త సైనికుడిలా పనిచేయాలని వచ్చే ఎన్నికల్లో 100కు పైగా సీట్లను టిఆర్‌ఎస్ గెలుస్తుందని ఖమ్మం జిల్లాలో ఉన్న రెండు పార్లమెంట్, 10 అసెంబ్లీస్థానాల్లో గెలవాల్సి ఉందన్నారు. ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు అండగా ఉండేందుకు కార్యా లయం ఉపయోగపడాలన్నారు. పార్టీని కిందిస్థాయినుంచి బలోపేతం చేసేందుకు కృషి చేయాలని అందుకు పార్టీ నాయకత్వం ఆలోచించాలని కోరారు. ఇబ్బందుల్లో ఉన్న అసంతృప్తితో ఉన్న కార్యాకర్తలను ఆదుకోవాలని పేర్కొన్నారు. పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు పార్టీని పటిష్టంచేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యకర్తల సమస్యలు పరిష్కరించే వేదికగా కార్యాలయం ఉంటుదని ఆకాంక్షించారు. 10 అసెంబ్లీ, 2 పార్లమెంట్ సీట్లు గెలిచి చూపిద్దామని అన్నారు. ఎస్టీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్, ఆశ్వారావుపేట శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు నామినేటేడ్ పదవులు ఇవ్వాలని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపుల్లో ప్రస్తుత విధానం సరిగా లేదని అన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే జలగం వెంకట్రావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కార్యాలయం నిర్మించుకోవటం సంతోషమని ఇదే స్ఫూర్తితో కొత్తగూడెంలో తాము మరో ఐదు, ఆరు నెలల్లో కార్యా లయం నిర్మిస్తామని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి మాట్లాడుతూ నిజమైన ఉద్యమకారులకు నామినేటేడ్ పదవులు ఇచ్చి వారిని సముచితంగా గౌరవిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఆర్‌యస్ ప్రధాన కార్యదర్శి తక్కెళ్ళ పల్లి రవీందర్‌రావు, రాష్ట్ర కార్యదర్శి నరేష్‌రెడ్డి, డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఖమ్మం మేయర్ డాక్టర్ పాపాలాల్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత, డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, తదితరులు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి జిల్లా పార్టీ అధ్యక్షులు రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ బుడాన్ బేగ్ అధ్యక్షత వహించారు. అంతకు ముందు తుమ్మల పార్టీకార్యలయాన్ని ప్రారంభిచగా టిఆర్‌యస్ జెండాను రవీందర్‌రావు ఆవిష్కరించారు.

అమరావతిలో పీఆర్‌ఎస్‌ఐ చాప్టర్



వెలగపూడి, సూర్య బ్యూరో : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయం 1వ బ్లాక్ లోని తన ఛాంబర్‌లో సోమవారం పబ్లిక్ రిలేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా(పీఆర్‌ఎస్‌ఐ) అమరావతి చాప్టర్ ను ఆవిష్కరించారు. చాప్టర్ ఫలకం, బ్రోచర్ తోపాటు, ఫ్లెక్సీపై సీఎం చంద్రబాబు సంతకం చేసి వాటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను జనబాహుళ్యంలోకి తీసుకువెళుతున్న రాష్ట్ర పౌరసంబంధాల శాఖ అధికారుల(పీఆర్‌ఓల) పాత్రను కొనియాడారు. నూతన రాజధానిలో ఏర్పాటు చేస్తున్న పీఆర్‌ఎస్‌ఐ కొత్త చాప్టర్ అందుకు కృషి చేయాలన్నారు. ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్, అమరావతి చాప్టర్ చైర్మన్ వీఎస్‌ఆర్ నాయుడు మాట్లాడుతూ దేశంలో పీఆర్‌ఎస్‌ఐ చాప్టర్లు 25 ఉన్నాయని, ఇది 26వ చాప్టరని అన్నారు. చాప్టర్ ఆవిష్కరించిన సీఎంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో పని చేసే పీఆర్‌ఓలు అందరూ చాప్టర్ లో సభ్యులుగా ఉంటారని తెలిపారు. అమరావతిలో చాప్టర్ కార్యాలయం ఏర్పాటుకు తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాస రావు హామీ ఇచ్చినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో చాప్టర్ సభ్యులు పీఎన్ భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

బస్సుల్లో స్వైపింగ్ యంత్రాలు వినియోగంలోకి తెచ్చాం

ఆర్టీసీ అర్బన్ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజరు సుధాబిందు



విశాఖపట్నం, సూర్యప్రతినిధి: తగరపు వలస బస్సుల్లో స్వైపింగ్ యంత్రా లను వినియోగంలోకి తెచ్చా రు. కూర్మన్నపాలెం నుంచి తగరపు వలసకు నడిచే 111 నంబరు గల 10 బస్సుల్లోనూ, కూర్మన్నపాలెం నుంచి విజయనగరం వెళ్లే 111వి నంబరు గల 8 బస్సుల్లోనూ వీటిని ప్రస్తుతం వాడుతున్నారు. డబ్బులు చెల్లించే అవసరం లేకుండా డెబిట్ కార్డులను వాడుకోవచ్చు. పిన్‌నెంబరు నొక్కితే చాలు. దీనికి ఎలాంటి యూజరు ఛార్జీలు పడవు. బస్సుల్లో అధునాతన సదుపాయాలు గల స్వైపింగ్ యంత్రాలను వినియోగిస్తున్నట్లు ఆర్టీసీ అర్బన్ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజరు ఎం.సుధాబిందు తెలిపారు. కూర్మన్నపాలెం డిపోనకు చెందిన 18 బస్సుల్లో ఇటీవల ఈ పద్ధతిని ప్రస్తుతం అమలులోకి తెచ్చామన్నారు. రాబోయే కాలంలో నగరంలోని 600 బస్సుల్లోనూ దీన్ని అమలు చేయనున్నట్లు వెల్లడిం చారు. ప్రస్తుతం రోజుకు 50 నుంచి 60 మంది నగదు రహిత లావాదేవీలను స్వైపింగ్ యంత్రాల ద్వారా బస్సుల్లో టిక్కెట్లను కొనుగోలు చేస్తున్నారన్నారు.

దేశం గర్వించే విధంగా నిత్య జనగణమన

- కోరుట్లలో వెల్లువిరిసిన దేశభక్తి
- రెపరెపలాడిన 101 మువ్వన్నెల జెండాలు
- తెలుగు బుక్ ఆఫ్ రికార్డు కైవసం
- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు



కరీంనగర్-సూర్య ప్రధానప్రతినిధి : దేశం గర్వించే విధంగా నిత్య జనగణమన కార్యక్రమాన్ని కోరుట్ల పట్టణంలో కిరాణవర్తక సంఘం ఆధ్వ ర్యంలో నిర్వహించి 101 మువ్వన్నెల జెండాలను రెపరెపలాడించి జగిత్యాల జిల్లాలోని కోరుట్లలో దేశభక్తిని వెల్లువిరిసిన ఘనత పట్టణ ప్రజలకే చెందు తుందని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. జాతీయ భావం చరిత్రపుట్టలో నిలిచే విధంగా ఈ జనగణమన కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. దేశం కోసం ఎంతో మంది ప్రాణత్యాగాలు చేశారని ఆ త్యాగాలను స్మరించుకుని దేశం కోసం మనవంతు ఏం చేయాలి అనే లక్ష్యంతో యువత ముందుకెళ్లాలని సూచిం చారు. 2030 సంవత్సరం వరకు అగ్రరాజ్యాలను కూడా అధిరోహించే శక్తి మనకు ఉన్నదని దానికి యువత సన్మార్గంలో నడిచి దేశ సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రారంభో త్సవ కార్యక్రమంలో జాతీయ రహదారిపై 101 జాతీయ పతాకాలను ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుతోపాటు రాష్ట్ర మార్క్‌ఫేడ్ చైర్మేన్ లోకబాపురెడ్డి, మున్సిపల్ చైర్మేన్ శీలం వేణుగోపాల్, డిఎస్పి మల్లారెడ్డి, ప్రభుత్వ అధికారులు, రాజకీయ, సామాజికవేత్తలు పాల్గొని పతాకాలను ఎగురవేశారు. సోమవారం నుండి ప్రతి రోజు ఉదయం 9గంటలకు జాతీయ గీతం జనగణమన మైకుల ద్వారా ప్రసా రం అవుతుందని జాతీయ గీతాన్ని గౌరవిస్తు ఎక్కడి వాళ్లు అక్కడే నిలబడి జాతీయ గీతాలపన చేయాలని ఎమ్మెల్యే కోరారు.

దేశంలోనే మొట్టమొదటిసారిగా 101 జాతీయ పతాకాలను ఆవిష్కరించి రికార్డుగా నమోదు చేస్తున్నట్లు తెలుగుబుక్ ఆఫ్ రికార్డు వ్యవస్థాపకులు డాక్టర్ చింతమట్ల వెంకటాచారి సర్టిఫికేట్‌ను కిరాణవర్తక సంఘం అధ్యక్షుడు చిద్రాల అశోక్,కార్యదర్శి నీలి సంతోష్, శేఖర్‌లకు అందించారు. ప్రధానవక్తగా విచ్చేసిన రాష్ట్ర సమరసతా వేదిక్ కన్వీనర్ అప్పాల ప్రసాద్ మాట్లాడుతు దేశ భక్తి జాతీయత భావాన్ని పెంపొందించి విశిష్టమైన ఈ కార్యక్రమాన్ని చేపట్టినందుకు కిరాణవర్తక సంఘం సభ్యులను అభినందించారు. స్వాతంత్ర్య ఉద్యమకాలంలో సుమారు మూడు లక్షల యాభై వేల మంది ఉద్యమకారులు అమరులయ్యారని దేశంలో కులమతాలకు అతీతంగా జాతీయభావాన్ని పెంపొందించుకుని దేశాన్ని రక్షించుకోవాలని జనగణమన జాతీయ గీతం భిన్నత్వం లో ఏకత్వానికి ప్రతికని అన్నారు.

ఈ సందర్భంగా దేశస్వాతంత్ర్యం కోసం అమరు లైన త్యాగదనుల ఆత్మశాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తుమ్మనపెల్లి భారతి, జడ్పిటిసి కొంత రాజు - రాజం, మార్కెట్ కమిటి చైర్మేన్ సింగిరెడ్డి నారాయణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మేన్ ఎండి రఫియోద్దిన్, కౌన్సి లర్లు, జిల్లా బిజెపి అధ్యక్షులు బాజోజి భాస్కర్, టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు అన్నం అనీల్, ఎంఈవో గంగుల నరేశం, నీలి సంతోష్, సోమశేఖర్, మంచాల జగన్, నీలి ప్రతాప్, శ్రీమన్నారాయణ, రాజేంద్ర ప్రసాద్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రైవేటు కళాశాలల యాజమాన్యులు, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, వివిధ యువజన సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

టీఎస్ కాప్ యాప్‌ను ప్రారంభించిన డీజీపీ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రాష్ట్ర డీజీపీ మహేందర్‌రెడ్డి టీఎస్ కాప్ యాప్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. 2018 సంవత్సరం పోలీసు శాఖకు గేమ్ చేంజర్ కానుందని తెలిపారు. పోలీసు శాఖ ఈ ఏడాది సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం వినియోగించ నుందని చెప్పారు. శాంతిభద్రతల విషయంలో అన్ని విభాగాలకు ఉపయో గపడే టీఎస్ కాప్ తీసుకువచ్చామని పేర్కొన్నారు. టీఎస్ కాప్ మొబైల్ యాప్ ద్వారా 54 రకాల సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. నేర పరిశోధన విభాగాల్లోని ఉద్యోగులకు ఉపయోగపడే సమస్త సమాచారం యాప్‌లో ఉంటుందని తెలిపారు. ఇప్పటి వరకు హైదరాబాద్‌కు మాత్రమే పరిమితమైన యాప్‌ను రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులోకి తెస్తున్నామని వెల్లడించారు. నేరం జరిగిన ప్రదేశానికి వెళ్లేలోపే ఈ ప్రత్యేక యాప్ ద్వారా చాలా సమాచారం అందుబాటులోకి వస్తుందన్నారు. మున్ముందు మరిన్ని సర్వీసులు అందుబాటులోకి వస్తాయని డీజీపీ మహేందర్‌రెడ్డి ప్రకటించారు.

ఓటుకు నోటు ఎరవేస్తే జైలే..



కరీంనగర్, సూర్యప్రతినిధి : ఇప్పటి వరకు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు, ఈసారి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణలో చాలా మార్పులు రాబోతున్నాయి. ఓటు కోసం నోటును ఎరవేస్తే ఊచలు లెక్కించే పరిస్థితులు రాబోతున్నాయి. ఓటుకు నోటు ఎరవేసే వ్యక్తులపైన చట్టపరమైన చర్యలు తీసుకునే అధికా రం జిల్లా స్థాయి అధికారులకే కట్టబెట్టబోతున్నారు. గతంలో ఓటు కోసం ఎవరైన డబ్బులు పంపిణి చేస్తున్న సమయంలో పట్టుకుంటే కేసు నమోదు చేసి ఎన్నికల సంఘానికి నివేదించే వారు. ఓట్లు కొనుగోలు చేసేం దుకు డబ్బులు ఇచ్చినట్లుగా రుజువైతే చర్యలు ఉండేవి. అయితే పంచాయితీ ఎన్నికల్లో ఓటుకు నోట్లు ఎరవేసే వ్యక్తులపైన చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశాలు అధికారం జిల్లా స్థాయి అధికారులకే కట్టబెట్టబోతున్నారు. రాబోయే పంచాయతి ఎన్నికల నుంచి ఈ ఆదే శాలు అమలు కాబోతున్నాయి. నోటుతో ఓటు కొనుగోలు చేసినట్లుగా నేరం రుజు వైతే ఏడాది వరకు జైలు శిక్షపడే అవకాశం ఉంది. పంచాయితి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటివల తాజాగా వెలువరించింది. ఎన్నికల సంఘం అమల్లోకితీసుకువచ్చిన నిబంధనలు రాజకీయ నాయకుల్లో గుబులు రేపు తున్నాయి. నయానో, భయానో, ప్రలోభాలకు గురి చేసో ఇంత కాలం ఓట్లు రాబట్టుకున్న వారు తాజా పరిణామాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పంచా యితి ఎన్నికలు గతంలో కంటే ఈసారి మరింత పకడ్బందీగా పంచాయితి ఎన్నికలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ నిబంధనలు రాజకీయ నాయ కులకు ఇబ్బందికరంగా మారనున్నాయి. ఎన్నికల సమయంలో ముద్రించే కరపత్రాలు, వాల్‌పోస్టర్లు, ఫ్లకార్డులపైన సైతం పబ్లిషర్, ప్రింటింగ్ ప్రెస్ చిరు నామా తప్పనిసరిగా ఉండాల్సి ఉంటుంది. లేని పక్షంలో అభ్యర్థికి ఆరు నెలల జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. ఎన్నికల నిబంధనలను ఉల్లఘించిన వారిపైన జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. ఎన్నికల నిబంధన లను ఉల్లఘించిన వారిపైన జిల్లా కలెక్టర్, ఎస్పి ప్రాసిక్యూషన్ చర్యలు తీసుకోనున్నారు. గతంలోనైతే ఎన్నికల కమిషన్‌కు నివేదించి అక్కడి నుంచి వెలువడే ఆదేశాలు మేరకే చర్యలు తీసుకునే వారు. జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాదేశిక సభ్యుల ఎన్నికల్లో పోలింగ్‌కు 46 గంటలు ముందుగానే ఎన్నికల ప్రచారం నిలిపివేయాల్సి ఉండగా, పంచాయితి ఎన్నికల్లో మాత్రం 44 గంటల ముందుగానే ప్రచారం ముగించాల్సి ఉంటుంది. ఈ నిబంధన ను ఉల్లంఘిస్తే రెండెళ్ల వరకు జైలు శిక్షతో పాటు జరిమానా కూడా పడే అవకాశం ఉంటుంది. బ్యాలెట్ పత్రాలు బాక్సులు ఎత్తుకుని వెళ్లడానికి ప్రయత్నిస్తే అయిదేళ్ల వరకు జైలు శిక్ష పడనుంది. పోలింగ్ కేంద్రాన్ని ఆక్రమించడం, పోలింగ్ విధుల్లో ఉన్న అధికారులను, సిబ్బందిని బెదిరింపులకు పాల్పడితే ఏడాది నుంచి మూడేళ్ల వరు జైలు శిక్ష పడనుంది. ఓటు వేయకుండా ఎస్సి, ఎస్టిలను అడ్డుకున్నా బెదిరింపులకు గురిచేసినా ఆరు నెలల నుండి ఐదేళ్ల వరకు జైలు శిక్ష పడే ప్రమాదం ఉంది. తాము సూచించే అభ్యర్థికే ఓటు వేయాలని ఒత్తిడి తీసుకువచ్చిన ఇదే శిక్ష అమలు కానుంది. ఇతరుల పేరుతో ఓటు వేయాలని ప్రయత్నించి పట్టుబడితే ఏడాది జైలు, జరిమానా విధించే విధంగా మార్పులు తీసుకువచ్చారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలోపు ఎవరైనా ప్రచారంచేస్తే వారికి రూ.250 జరిమానా విధిస్తారు. పంచాయితి ఎన్నికలు వచ్చే ఏడాది నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో కొత్తగా పంచాయితి ఎన్నికల ప్రవర్ధన నియామావళిని అమల్లోకి తీసుకు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

నిర్లక్ష్యానికి మూలంగానే మూడేళ్లపాటు అనర్హత వేటు

ఎన్నికల వ్యయం వివరాలు చూపించకుండా నిర్లక్ష్యం వహించిన ప్రజా ప్రతి నిధులు, అభ్యర్థులపైన రాష్ట్ర ఎన్నికల సంఘం కొరరడా విధించడం రాజకీయ వర్గాల్లో కలకలం సృష్టిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటి చేసి ఎన్నికల కమిషన్ అనర్హత వేటు వేయడ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రజాప్రతినిధుల్లో ఎన్నికల వ్యయం వివరాలను అందచేయని వారిని 2020, డిసెంబర్ నెల వరకు మూడేళ్లపాటు ఏ ఎన్నిక ల్లోను పోటీచేయకుండా అనర్హులుగా రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన విష యం తెలిసిందే. ఎన్నికల ఖర్చు వివరాలను అందచేయాలని వారిపై ఈ స్థాయి లో చర్యలు తీసుకోవడం ఇదే తొలిసారి. వచ్చే ఏడాది జరగన్ను పంచాయితి ఎన్నికలు, 2019లో జరిగే మున్సిపల్, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీరంతా అనర్హులు కానున్నారు.


ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు ఫలితం వెల్లడైన తరువాత 45 రోజుల్లోగా ఎన్నికల సంఘానికి ఖర్చుల వివరాలను అందచేయాలి. ఎన్నికల వ్యయానికి సంబంధించిన లెక్కలు చూపించక పోవడాన్ని సీరియస్‌గా పరిగణించిన ఎన్నికల కమిషన్ పోటి చేసిన అభ్యర్థులకు నోటిసులు జారీ చేసింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసిన నాటి నుంచి మూడేళ్ల పాటు ఈ ఆదేశాలు వర్తించనున్నాయి. అనర్హత వేటు పడిన వారిలో అధికంగా ఓటమి చెందిన వారే ఉన్నారు.

శ్రీశైలంలో పురాతన రాగి యంత్రాలు లభ్యం



కర్నూలు, సూర్యప్రతినిధి : శ్రీశైలం విభూది మఠంలో పురాతన రాగి యంత్రాలు బైటపడ్డాయి. శ్రీశైలంలో శిథిలావస్థకు చేరిన పంచమఠాల అభివృద్ధి పనులను గత కొన్ని రోజు లుగా చేస్తున్నారు. తవ్వకాల్లో మట్టి కుండ కనబడడంతో దేవస్థానం అధికా రులకు సమాచారం ఇచ్చారు. కుండలో రాగి తాయెత్తులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. విభూది మఠంలో గుప్త నిధులు బైట పడ్డాయనే వదంతులు రావడంతో వాటిని చూసేందుకు స్థానికులు విభూది మఠం వద్దకు చేరుకున్నారు. కొద్ది రోజుల క్రితం ఘంటావారు పనుల్లో పురాతన వెండి, బంగారు నాణేలు, కడియాలు బయట పడిన విషయం తెలిసిందే. మొత్తం మీద పంచమఠాల్లో గుప్త నిధులు ఉన్నాయంటూ గత కొన్ని రోజులుగా శ్రీశైలంలో కలకలం రేగుతోంది. ఇంకా మఠం పనులు జరుగుతుండడంతో ఏమైనా గుప్త నిధులు బయట పడవచ్చునని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

తిరుమలలో భక్తుల రద్దీ సాధారణం



తిరుమల, సూర్యప్రతినిధి : కొత్త సంవత్సరం సందర్భంగా తిరుమ లలో భక్తుల రద్దీ సాధారణం గా ఉంది. ఈ ఏడాది శ్రీవారి దర్శన విధానంలో మార్పులు చేసిన టీటీడీ వేకువజామునే పూజా కైంకర్యాలను నిర్వహించిన అనంతరం సామాన్య భక్తులకు దర్శనానికి అనుమ తించారు. ఉదయం 6 గంటల నుంచి 8 వరకు వీఐపీలకు దర్శన సౌకర్యం కల్పించారు. తర్వాత సర్వదర్శనానికి భక్తులకు అనుమతి ఇచ్చారు. దీంతో కేవలం 8 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. స్వామివారి దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది. శ్రీవారిని నూతన సంవత్సరం రోజున దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సీఎంకి టిఎస్ఆర్టీసీ ఎండి నూతన సంవత్సర శుభాకాంక్షలు



హైదరాబాద్, సూర్యబ్యూరో : నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావుకు టి.ఎస్.ఆర్.టి.సి మేనేజింగ్ డైరెక్టర్ జి.వి.రమణారావుతోపాటు సీనియర్ పబ్లిక్ రిలేషన్స్ మేనేజర్, ట్రాన్స్‌పోర్ట్ అకాడమీ, జెడ్.ఎస్.టి.సి ప్రిన్సిపాల్ జి.ఆర్.కిరణ్ కలిసి శుభా కాంక్షలు తెలిపారు. మధ్యాహ్నం ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు.

విజయమే లక్ష్యంగా ప్రజా చైతన్యయాత్ర

చిత్తూరు, తిరుపతి ఎమ్మెల్యేలు సత్యప్రభ, సుగుణమ్మ





తిరుపతి, సూర్యప్రతినిధి: రానున్న శాసనసభ ఎన్నికల్లో టీడీపీ విజయమే లక్ష్యంగా ప్రజా చైతన్య రథయాత్ర సాగుతుందని చిత్తూరు, తిరుపతి ఎమ్మెల్యేలు సత్యప్రభ, సుగుణమ్మ అన్నారు. తిరుపతికి చెందిన విశ్రాంత ప్రిన్సిపల్ పోలకల లక్ష్మీనారాయణ చేపట్టిన తెలుగు ప్రజారత్న.. డాక్టర్ చంద్ర న్న ప్రజా చైతన్య రథయాత్రను అలిపిరి పాదాల మండపం వద్ద ఎమ్మెల్యేలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన సంక్షేమ పథకాలను రథయాత్ర ద్వారా ప్రజలకు తెలియ జేసేందుకు లక్ష్మీనారాయణ ముందుకు రావడం అభినందనీయం అన్నారు. వచ్చే ఎన్నికలవరకు రథయాత్ర రాష్ట్రంలోని పలుప్రాంతాల్లో తిరుగుతుంద న్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభి వృద్ధి సాధించిందన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు నాని, ప్రధాన కార్యదర్శి, తుడా చైర్మన్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ తిరుపతి నుంచి ప్రారంభిస్తున్న రథయాత్ర విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సహకరించాలని పిలుపు నిచ్చారు. రథయాత్ర సారథి లక్ష్మీ నారాయణ మాట్లా డుతూ ఎన్టీఆర్, చంద్రబాబు అంటే తనకు ఎనలేని అభిమానం ఆయన్ని తిరిగి అధికారంలోకి తీసుకొ చ్చేందుకు సైనికుడిలా పని చేస్తానని చెప్పారు.

వైఎస్‌లో ఉన్న నైతికత జగన్‌లో లేదు

టీడీపీ నేత వీరశివారెడ్డి

కడప, సూర్యప్రతినిధి: వైఎస్ రాజశేఖర్‌రెడ్డిలో ఉన్న నైతికత వైసీపీ అధినేత జగన్‌లో లేదని టీడీపీ నేత వీరశివారెడ్డి ఆరోపించారు. పాదయాత్ర చేస్తే సీఎం అవుతానన్న భ్రమలో జగన్ ఉన్నారని ఎద్దేవాచేశారు. సోమవారం వీరశివారెడ్డి సోమవారం కమలాపురంలో ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. ఈ విందుకు టీడీపీ నేతలు, కార్యకర్తలు భారీగా హాజరైనారు. ఈ సందర్భంగా వీరశివారెడ్డి మాట్లాడుతూ ప్రజలు జగన్‌ను విశ్వసించడం లేదన్నారు. సీఎం చంద్రబాబు గెలిచే గుర్రాలకే టికెట్లు ఇస్తారని, సూట్‌కేసులు మోసుకొచ్చే వారికే జగన్ ప్రాధాన్యం ఇస్తారని వీరశివారెడ్డి దుయ్యబట్టారు.

S & D

అసత్యాలు, అర్ధసత్యాలతో ప్రజలను మభ్యపెట్టవద్దు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ

విజయవాడ, సూర్య బ్యూరో : నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మీరు వ్రాసిన లేఖ చదివాను. మీరు ప్రజలను మరోమారు మభ్యపెట్టడానికి అసత్యాలు, అర్ధసత్యాలతో లేఖ వ్రాశారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాసిన వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 42 మాసాలుగా ప్రభుత్వ పరిపాలనా యంత్రాంగాన్ని మిషన్‌మోడ్‌లో పనిచేయించామని చెపకున్నారు. నాకు తెలిసి నంతవరకు పరిపాలనా యంత్రాంగం యింతగా అవినీతి, లంచగొండి తనంలో కూరుకుపోవడం ఎన్నడూ చూడలేదన్నారు. అధికారులపై ఎసిబి దాడులలో కోట్ల రూపాయలు ఆస్తులు సీజ్ చేశారంటే అవినీతి ఎంత విచ్చలవిడిగా జరుగుతున్నదో అందరికీ అర్థమయిందన్నారు. ఫిరాయింపులకు పెద్దపీట వేయడం ద్వారా రాజకీయాల్లో నైతిక విలువలకు పాతరేశారన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు పోతున్నదని చెపకోవడం మీకే చెల్లిందన్నారు. రైతుల నుండి ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించిన భూమిని ప్రైవేటు, కార్పోరేట్లకు అప్పజెప్పటానికి మీరు ప్రయత్నాలు చేస్తున్నార న్నారు. అలాగే పోలవరం నిర్మాణం విషయంలో అటు కేంద్రంలోను, ఇటు రాష్ట్రంలోను అధికారంలో భాగస్వాములైన తెలుగుదేశం, బిజెపి పార్టీలు తలోమాట మాట్లాడుతూ ప్రజలను గందరగోళ పరుస్తున్నారన్నారు. 2018 ఆఖరు నాటికి పోలవరం నిర్మాణం పూర్తిగాదని తేలిపోయింది. వచ్చే ఎన్నికల నాటికి అటు రాజధాని నిర్మాణం గాని, ఇటు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం గాని పూర్తి చేయకుండానే ప్రజలకు ఏమి చేబుతారో మీకే తెలియాలి అన్నారు. ప్రత్యేక తరగతి హోదా ఇవ్వకపోయినా ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించిందని స్వయంగా ప్రచారం చేశారు. ఇపడు ప్యాకేజీ ఏమైందో ఎన్నడూ మాట్లాడరన్నారు. ఇప్పటికైనా ప్రలకు వాస్తవాలు వివరించి రాష్ట్ర అభివృద్ధికి నడుంబిగించాలని కోరుతున్నాను.



సీఎం పర్యటనకు సర్వం సిద్ధం

- నేడు 'జన్మభూమి-మా ఊరు'ను ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- సుందరంగా ముస్తాబయిన దర్శి పట్టణం
- భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం
- మంత్రి శిద్ధా పర్యవేక్షణలో ఏర్పాట్లు పూర్తి



ఒంగోలు, సూర్యప్రతినిధి: దర్శి పట్టణం పసుపు మయం అయ్యింది. రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు పర్యవేక్షణలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. సభా ప్రాంగణం సుందరంగా రూపుదిద్దుకుంది. రాష్ట్ర అటవీ, పర్యావరణ, సాంకేతిక శాఖా మంత్రి శిద్ధా రాఘవరావు ప్రాతినిధ్యం వహిస్తున్న దర్శి నియోజకవర్గంలో ఈ సభ నిర్వహించడం కార్యకర్తలకు నూతన ఉత్సాహాన్ని ఇస్తుంది. భద్రతా చర్యలు తీసుకోవడం జరిగింది. సభ జరుగుతున్న ప్రాంతం, హెలిప్యాడ్ పరిసర ప్రాంతాలన్నీ భద్రతా దళాల పరిధిలోకి వెళ్లాయి. దీనికి సంబంధించి మంత్రి శిద్ధా, కలెక్టర్ వినయ్ చంద్, ఎస్పీ సత్యయేసు బాబులు దర్శిలోనే ఉండి ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు.

నేడు జరుగుతున్న సభలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 12.45 గంటల సమయంలో హెలిక్యాప్టర్ ద్వారా దర్శి పట్టణానికి చేరుకుంటారు. అప్పటినుంచి కార్యక్రమాల్లో పాల్గొని సాయంత్రం 5 గంటలకు తిరుగు ప్రయాణం అవుతారు. పలు అభివృద్ధి పనులను ప్రారంభం, శంఖుస్థాపనలు చేయనున్నారు.

భారీగా జనసేకరణ

మంత్రి శిద్ధా జననేతగా, నిగర్విగా పేరుగాయించడం తెలిసిన విషయమే. శిద్ధాపై అభిమానం, ఆయన చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి వెళ్లడంతో ఆయనకు అభిమానులు పెరిగారని ప్రజల మాట. దీనిలో భాగంగా ప్రజ లందరూ స్వచ్ఛందంగా వస్తున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి శిద్ధాపై నమ్మకంతో దర్శిలో సభ ఏర్పాటుకు అనుమతించారు. బహిరంగ సభ ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని శిద్ధా కృత నిశ్చయంతో ఉండడం దానికి అనుగుణంగా నాయకుల సహకారం తీసుకుని సభ దిగ్విజయంగా పూర్తి చేయాలని పట్టుదలతో ఉన్నారు. భారీ సభకు 40వేల మందికి పైగా ప్రజలు హాజరవుతారని అంచనా. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మంచి నీటి సరఫరా, భోజన ఏర్పాట్లు చేస్తున్నారు. అభిమానంతో హాజరయ్యే ప్రతి ఒక్కరికి ఆహ్వానం పలుకుతూ ఫ్లెక్సీలు, కట్ అవుట్స్ ఏర్పాట్లు చేశారు. ప్రధాన వీధుల్లో ఎక్కడ చూసిన ఫ్లెక్సీలు నిండి ఉన్నాయి.

దర్శి పట్టణమంతా పసుపు మయం

ఎక్కడ చూసిన మంత్రి శిద్ధాపై అభిమానమే ఫ్లెక్సీల ఏర్పాటుకు కారణమని ప్రజలు బాహాటంగా మాట్లాడుతున్నారు. అధికారుల హడావుడి గత 2 రోజుల నుండి ఎక్కువైందని చెప్పవచ్చు. పోలీసులు భద్రతా చర్యలు తీసుకోవడంలో పై



అధికారుల సూచనలు పాటిస్తూ ఇబ్బందులు జరగకుండా చూసుకునే క్రమంలో ఉన్నారు.


స్వచ్ఛందంగా సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు చేకూరకూడదని శిద్ధా ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. కింది స్థాయి నుండి పైస్థాయి టిడిపి నాయకుల వరకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా సభ ఏర్పాటు కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నారు. గతంలో ఎవరూ చేయని అభివృద్ధి చేశాడని దూర ప్రాంతాల నుండి వచ్చిన అధికారులు సైతం పొగడడం గడియార స్థంభం సెంటర్‌లో కనిపించింది. దీనిని బట్టి శిద్ధాపై అభిమానంతో ప్రజలు, టిడిపి కార్యకర్తలు , నాయకులు భారీ సంఖ్యలో హాజరవుతారని అంచనా.

ఎంఎస్‌ఎంఇ పథకం క్రింద ఆర్థిక సాయం



విజయవాడ, సూర్యబ్యూరో : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాపులకు కాపు కార్పొరేషన్ ద్వారా చిన్న తరహా పరిశ్రమలకై గ్రూప్ ఎంఎస్‌ఎంఇ అనే పథకం క్రింద ఆర్థికంగా వెనుక బడిన కాపు, తెలగ, బలిజ, ఒంటరి సామాజిక వర్గం గ్రూపునకు సూచించిన విధానం ద్వారా ఎంపిక చేయబడిన లబ్దిదారులకు, మధ్యతరగతి పారిశ్రామికవేత్తలకు రూ.10,00,000లు సబ్సిడీగా ఆర్థిక సహాయం లభిస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు కార్పొరేషన్ ఛైర్మన్ చలమలశెట్టి రామానుజయ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ద్వారా పది లక్షల రూపాయలు లోన్ రూపేణా పొందుటకు తోడ్పాటు నందిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా పశ్చిమగోదావరి జిల్లా జీలుగుమిల్లి మండలం నివాసి బి.శివ, కే.సంజారాణి, మహేష్ లబ్దిపొందారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు కార్పొరేషన్ ఛైర్మన్ చలమలశెట్టి రామానుజయ లక్ష్మీశ్రీనివాస వారి నూతన జేసీబీ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. లబ్దిదారు బి. శివ మాట్లాడుతూ కాపు కార్పొరేషన్ ద్వారా చంద్రబాబు ఈ నూతన సంవత్సరంలో మా యొక్క జీవితంలో వెలుగులు నింపారని ఆనందం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా చలమలశెట్టి రామానుజయ నూతన సంవత్సర సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

దరఖాస్తు చేసిన వారందరికీ హజ్ అవకాశం?



విజయవాడ, సూర్య బ్యూరో : 2018 హజ్ యాత్ర దరఖాస్తు గడువు ముగిసింది. మొత్తం 1230 కవర్‌లలో ఆన్‌లైన్ ధరఖాస్తు చేసుకున్నారు. ఈ కవర్‌లకు సంబంధించి మొత్తం 2840 మంది యాత్రికుల దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో మగవారు 1514, మహిళలు 1326. జిల్లాల వారీగా అనంతపూర్ 395, చిత్తూరు 322, ఈస్ట్ గోదావరి 425, గుంటూరు 470, కడప 332, కృష్ణా 238, కర్నూల్ 559, నెల్లూరు 164, ప్రకాశం 101, శ్రీకాకుళం 7, విశాఖ పట్నం 131, విజయ నగరం 28, వెస్ట్ గోదావరి 48 మొత్తం 2840 మంది దరఖాస్తులు ఎపి హజ్ కమిటీకి అందాయి. అయితే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న 78మంది తమ సమాచారాన్ని హజ్ కమిటీకి అందించలేదు. దరఖాస్తు చేసుకున్న జాబితాలోకి రారు. ఈ ఏడాది ఎపికి వచ్చే కోటా ఎంత, ఎప్పుడు డ్రా నిర్వహిస్తారనేది త్వరలో సెంట్రల్ హజ్ కమిటీ ప్రకటించనుందని ఎపి స్టేట్ హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహ్మద్ లియాఖత్ ఆలీ తెలిపారు.

'జన్మభూమి మా ఊరు' పండుగ ఎలా అవుతుంది

ఏపి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎన్. రఘువీరారెడ్డి

విజయవాడ, సూర్య బ్యూరో : టిడిపి ప్రభుత్వం వచ్చాక గత నాలుగు జన్మభూమి కార్యక్రమాల్లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఒక్క శాతం కూడా పరిష్కరించ కుండా ఇప్పుడు చేపడుతున్న "జన్మభూమిమా ఊరు" కార్యక్రమం పండుగ ఎలా అవుతుందని ఏపి సీఎం చంద్రబాబును ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్. రఘువీరారెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఏపిసిసి రాష్ట్ర కార్యాలయం నుంచి సోమవారం ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం చేపడుతున్న ఐదోవ విడత జన్మభూమి కార్యక్రమం సందర్భంగా ఇటీవల తను అనంతపురం జిల్లాలో మడకశిర, కల్యాణదుర్గం, పెనుగొండ నియోజకవర్గంలో వందలాది గ్రామాలను గ్రామస్థాయిలో పర్యటించినవ్పుడు ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళు తున్నట్లు గుర్తుచేశారు. దాదాపు ప్రతి గ్రామంలో పింఛన్లు నిలుపుదల, మరుగుదొడ్ల బిల్లులు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. రేషన్ కార్డులు, గృహాలు వంటి సంక్షేమ పథకాలు అర్హులకు అందడం లేదని గ్రామస్తులు తన దృష్టికి తీసుకువచ్చిన విషయాలను ఆయన వివరించారు. కొత్త ఇళ్లు కావాలని అనుకునే వారు రేషన్ కార్డులు కావాలని అనుకునే వారు, ఉపాధిహామీ పనులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని, పంట నష్టం, పెండింగ్ ఇన్‌వుట్ సబ్సిడి చెల్లించాలని, అదే విధంగా ఇందిరమ్మ గృహాల కోసం స్నానవు గదులు కోసం పెండింగ్ బిల్లులు చెల్లించాలని, రైతు రుణమాఫీ చేయాలని ప్రజలు వేలాదిగా కోరుతున్నారని అన్నారు. మొత్తం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గం ఇదే కొనసాగుతుందని సీఎం చంద్రబాబు గమనించాలన్నారు. టిడిపి కార్యకర్తల్లో కొంత మందికి మాత్రమే సంక్షేమ పథకాలు అందుతున్నా యని, టిడిపి కాని వారికి సంక్షేమ పథకాలు అందడం లేదని, పేదలకు అమలు చేస్తున్న పథకాల అమల్లో వివక్ష తగదన్నారు. దీనికి స్థానిక టిడిపి జన్మభూమి కమిటీలే ప్రధాన కారణమని, టిడపి జన్మభూమి కమిటీ సభ్యులు ప్రజలను దొపిడి చేస్తున్నారని, జన్మభూమి కమిటీలను రద్దు చేయాలని డిమాండ్గ చేశారు. సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు. సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందించాలని హితవు పలికారు. లేని పక్షంలో ప్రలజు తరువున కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని రఘువీరారెడ్డి హెచ్చరించారు.



డిజిపి కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు



విజయవాడ, సూర్య బ్యూరో : డిజిపి ప్రధాన కార్యాలయం మంగళగిరిలో 2018 నూతన సంవత్సరం సందర్భంగా సీనియర్ పోలీసు అధికారుల సమక్షంలో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న నూతన డిజిపి ఎం. మాలకొండయ్య, విజయవాడ నగర కమీషనర్ డి. గౌతం సవాంగ్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పోలీసు క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న డిజిపి ఎం.మాలకొండయ్య, ఎడిజి ఆపరేషన్స్ ఎన్.వి.సురేంద్రబాబు, హోమ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ అనూరాధ, సిఐడి అడిషనల్ డి.జి. సి.హెచ్.డి. ద్వారకా తిరుమలరావు, డిజి వెల్ఫేర్ అంజనాసిన్హా, బెటాలియన్స్ ఐ.జి. రాజీవ్ కుమార్ మీనా, ఎ.డి.జి. లా అండ్ ఆర్డర్ హరీష్‌కుమార్ గుప్త, ఐ.జి. పర్సనల్ ఎన్.శ్రీధర్‌రావు, ఐ.జి.పి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

'జన్మభూమి మావూరు'కు అన్ని ఏర్పాట్లు చేసాం



అమరావతి, సూర్య బ్యూరో : నేటి నుండి జిల్లా వ్యాప్తంగా జరగనున్న 'జన్మభూమి మావూరు' కార్యక్రమం విజయవంతానికి అన్ని ఏర్పాట్లు చేసామని జిల్లా కలెక్టరు కోన శశిధర్ ముఖ్యమంత్రికి వివరించారు. సోమవారం వెలగపూడి సచివాలయం నుండి సీఎం నారా చంద్రబాబు నిర్వహించిన వీడియో కానారేన్స్‌లో కలెక్టరు పాల్గొన్నారు. జన్మ భూమి కార్యక్రమం దృష్ట్యా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన లబ్దిదారులకు పెన్షన్స్ ఉత్తర్వులు, రేషన్ కార్డులు అందించడం జరుగుతుందని కలెక్టరు శశిధర్ తెలియజేసారు. జన్మభూమి గ్రామ, వార్డు సభలలో ప్రజలందరు భాగస్వాములయ్యేలా చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం గ్రామ, వార్డులలో గుర్తించిన ప్రధాన కూడళ్ళ వద్ద జన్మభూమి సభలు ఏర్పాటు చేసి ప్రజలు భాగస్వాములు అయ్యే లా చూడాలని అధికారులను కోరారు. ఈ కానారేన్స్ లో సంయుక్త కలెక్టరు (క్రితికా శుక్లా, డి.ఆర్.ఓ కె. నాగబాబు, ప్రణాళికా శాఖ జే.డి శ్రీనివాస్, సి.ఆర్.డి.ఎ (ల్యాండ్) డైరెక్టర్ చెన్నకేశవులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగులు భాగస్వాములు కావాలి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

విజయవాడ, సూర్య బ్యూరో : అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో నూతన సంవత్సరంలో మరింత స్ఫూర్తివంతమైన పనితీరును ఉద్యోగులు కనబరచి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కాంక్షిస్తున్నానని ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. సోమవారం సెక్రటేరియట్‌లో సీఎంకు ఎన్.జి.వో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.అశోక్‌బాబు నేతృత్వంలో సంఘ నాయకులు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ నూతన రాధాని నిర్మాణం, ప్రజలకు సేవలు అందించడంలో ఉద్యోగులు నిబద్ధతతో కూడిన పనితీరును చూవుతున్నారన్నారు. ఇదే విధానాన్ని భవిష్యత్తులో కూడా కొనసాగించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షను వ్యక్తం చేశారు. జనవరి 2 నుంచి 11 వరకు నిర్వహించే 5వ విడత జన్మభూమి కార్యక్రమంలోఉద్యోగులు భాగ స్వామ్యమై ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందించే దిశలో నిబద్ధతతో కూడిన పనితీరు చూపాలని ముఖ్యమంత్రి పిలువు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజల ఆనందసూచికను దేశానికే ఆదర్శంగా నిలపడంలో ఉద్యోగులు ప్రజాప్రతినిధులతో కలసి నూతన సంవత్సరంలో మరింత ఉత్సాహంగా ముందుకు వెళ్లాలని ఆ విధంగా సహకరించి రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనించడానికి కృషి చేయాలని కోరారు. ఈ నూతన సంవత్సరంలో ఉద్యోగస్తులు, వారి కుటుంబాలకు సీఎం ప్రత్యేక నూతన సంవత్సర శుభాకాంక్షలను అందించారు.



ఎ.పి.ఎన్.జి.వో రాష్ట్ర అధ్యక్షులు పి.అశోక్‌బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగులు తప్పనిసరిగా భాగస్వామ్యం అవుతామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిని కలసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎన్‌జీవో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎ.విద్యా సాగర్, ఎం.డీ ఇక్బాల్, రాష్ట్ర సంఘ నేతలు పి.వీరేంద్ర బాబు, సి.హెచ్ అజయ్‌కుమార్, జగదీశ్వరరావు, ఎ.ఎస్.వి.ఎస్ బావుజీ, ఎ.వి.వి.ఎస్.వి.వి నరసింహం, మహిళా ప్రతినిధి రాజ్యలక్ష్మీ, పి.కృపావరం, విజయవాడ నగర అధ్యక్షులు కోనేరు రవి, ఉపాధ్యక్షులు వేమూరి వి ప్రసాద్ తదితరులున్నారు.

కోడెల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



అమరావతి, సూర్య బ్యూరో : నూతన సంవత్సరం సంద ర్భంగా నరసరావు పేటలోని స్పీకర్ కోడెల కార్యాలయంలో అభిమానులు, నాయకులు, ప్రజల సమక్షంలో 100 కేజీల భారీ కేక్‌ను సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు గారు మరియు యువ నాయకులు డాక్టర్ కోడెల శివరామ్ కట్ చేసారు. ఈసందర్భంగా సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు మాట్లాడుతూ గత మూడున్నర సంవత్సరాలలో నరసరావుపేటను ఎంతో అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. ప్రజలు, మంత్రులు, అధికా రుల సహకారంతో గత 70 సంవత్సరాలలో జరగని అభివృద్ధి చేసి చూపించామని అన్నారు. కోటప్ప కొండ, జేఎన్‌టియూ, రైల్వే అండర్ బిడ్జి ఇలా ఎన్నోచేసుకున్నామని అన్నారు.. 2017లో చేసుకున్న అభివృద్ధి కన్న 2018లో మరింత ముందుకు వెళ్లదాం... అని సభాపతి డాక్టర్ కోడెల తెలియజేశారు

రాష్ట్ర ముఖ్యమంత్రికి శ్రీవారి తీర్థప్రసాదాలు



తిరుమల, సూర్యప్రతినిధి : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సోమవారం టిటిడి తిరుమల జెఇఓ కె.ఎస్.శ్రీనివాసరాజు శ్రీవారి ప్రసాదాలను అందజేశారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో జెఇఓ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి శేషవం, శ్రీవారి తీర్థప్రసాదాలను జెఇఓ అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

నేడు పౌర్ణమి గరుడసేవ రద్దు

తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : ప్రతినెలా పౌర్ణమినాడు నిర్వహించే శ్రీవారి గరుడసేవను నేడు మంగళవారం టిటిడి రద్దు చేసింది. శ్రీవారి ఆలయంలో డిసెంబరు 18వ తేది నుంచి అధ్యయనోత్సవాలు జరుగుతున్న విషయం విదితమే. ఈ కారణంగా మంగళవారం పౌర్ణమి గరుడసేవను రద్దు చేశారు. కాగా వైకుంఠ ఏకాదశి, ద్వాదశి కారణంగా రద్దు చేసిన శ్రీవారి ఆర్జిత సేవలు జనవరి 2వ తేది మంగళవారం నుంచి యధావిధిగా జరుగనున్నాయి.

అత్యున్నతమైన జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు

కలెక్టర్ లక్ష్మీకాంతం



విజయవాడ, సూర్య బ్యూరో : గతంలో ఎన్నడూ లేని విధంగా రాబోయే సంవత్సర కాలంలో కృష్ణా జిల్లాను దేశంలోనే అత్యున్నతమైన జిల్లాగా తీర్చి దిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ బి. లక్ష్మీకాంతం అన్నారు. నగరంలోని తమ విడిది కార్యాలయంలో కలెక్టర్ లక్ష్మీ కాంతం మీడియాతో గెట్ టు గెదర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా కలెక్టర్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ జిల్లా అభివద్ధిని గణాంకాలతో సహా వివరించారు. 2018 నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా లోని అన్ని వర్గాల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో 670 జిల్లాలు ఉండగా కష్ణా జిల్లాను అభివృద్ధి సంక్షేమ రంగంలో ప్రథమ స్థానంలో నిలువుతున్నట్లు చెప్పారు. వ్యవసాయ రంగంలో 20 శాతం అభివృద్ధిని సాధిస్తూ దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా వృద్ధిని సాధిస్తున్నామని చెప్పారు. వ్యవసాయ అనుబంధ రంగాలైన ఉద్యానవన శాఖ, మత్య శాఖల్లో గణనీయంగా మార్పు చెంది ఆర్థికంగా అభివృద్ధిని సాధించి గ్రోత్ రేటును పెంచిందన్నారు. నదుల అనుసందానంతో కృష్ణా డెల్టా ప్రాంతం పచ్చదనంతో ఫరిఢవిల్లుతుందని పేర్కొన్నారు. జిల్లా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మల్లంపల్లి లో అశోక్ లైలాండ్ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అభ్యున్నతి పథకం ద్వారా జిల్లాలో సుమారు 2 లక్షల మంది డ్వాక్రా కుటుంబాలకు రూ.10 వేల ఆదాయాన్ని ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. చింతలపూడి లిఫ్ట ఇరిగేషన్ పూర్తయితే ప్రస్తుతం ఉన్న వాటికి అదనంగా 2.50 వేల ఎకరాలు అదనంగా సాగులోకి వస్తాయని తెలిపారు. జనవరి 28న ఫిలికాన్ ఫ్యారడైజ్ ఫెస్టివల్‌ను, ఫిబ్రవరి 5, 6, 7 తేదీల్లో బుద్ధం శరణం గచ్ఛామి కార్యక్రమాన్ని 2 వేల మంది బౌద్ధ బిక్షువులతో నిర్వహిస్తామని చెప్పారు. అలాగే జనవరి 20 నుండి గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి ముంబయి వరకు, అక్కడ నుండి దుబాయి వరకు ఎయిర్ ఇండియా విమానాలు ప్రారంభం అవుతాయన్నారు. అలాగే వేసవిలో బోయింగ్ విమానాలు నడిపేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లాను ఓడీఎఫ్ ప్లస్ జిల్లాగా ప్రకటించేందుకు అన్నిచర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగా చెంబు చచ్చింది. ఆత్మగౌరవం బతికింది...అనే నినాదంతో ముందుకు వెళుతూ ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని వినియోగించే విధంగా ర్యాలీలు, కళాజాతాలు తదితర విస్తృత ప్రచారం చేపట్టామని పేర్కొన్నారు. జిల్లా లో జనవరి 2 నుంచి ప్రారంభమయ్యే ఐదో విడత జన్మభూమి -మాఊరు కార్యక్ర మాన్ని పండుగ వాతావరణంలో నిర్వహిస్తామని తెలిపారు.

జన్మభూమిలో ప్రతి గ్రామానికి ఉదయం, మధ్యా హ్నం రెండు బృందాలు పర్యటిస్తాయని తెలిపారు. గ్రామ సభల్లో గత మూడున్నరేళ్లలో జరిగిన అభి వృద్ధితోపాటు భవిష్యత్తులో చేపట్టే ప్రభుత్వ అభివద్ధి కార్యక్రమాలను వివరిస్తారన్నారు.


ప్రతి రోజూ సాంస్కృతిక కార్యక్రమాలు, గ్రామీణ క్రీడలు, ఆటల పోటీలు, పద్య నాటకాలు, పాటల పోటీలు, వంటల పోటీలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార కేంద్ర విజయవాడ సహాయ సంచాలకులు ఐ. సూర్యచంద్రరావు, జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి భాస్కర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

11 జిల్లాల్లో దాడులలో 101 కేసులు

విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్రవ్యాప్తంగా 11 జిల్లాల్లో నూతన వేడుకల సందర్భంగా స్వీట్ షాప్స్, బేకరీలపై గత రెండు రోజులుగా జరిపిన దాడులలో 101 కేసులను నమోదు చేసినట్టు లీగల్ మెట్రాలజీ కంట్రోలర్ ఈ. దామోదర్ ఒక పత్రికా ప్రకటనలో సోమవారం వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 జిల్లాల్లో 2018 నూతన సంవత్సర వేడుకలు సంవత్సరంగా డిసెంబర్ 30, 31, 2017 తేదీలలో సహాయ నియంత్రికులు, లీగల్ మెట్రాలజీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక దాడులు నిర్వహించామన్నారు. తూకం తక్కువ, అధిక ధరలతో వినియోగ దారులకు విక్రయించే పలు మిఠాయి దుకాణాలు, బేకరీలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వినియోగదారుల సేవార్ధం, ప్రజలలో చైతన్యం కల్గించేందుకు దాడులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో పిర్యాదు చేయాల్సిన వినియోగదారులు ప్రజా ఎరిష్కార వేదిక టోల్ ఫ్రీ నెంబర్ 1100కు ఫోన్ చేయాలన్నారు. తూకం తక్కువ, కొలతలు, ప్యాకేజీ వస్తువులపై నిర్ణయించిన ధరలకంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తే వినియోగదారులు స్పందించి ఫిర్యాదు చేయాలని ఆ ప్రకటనలో కోరారు. కర్నూలు, కడప పరిధిలో 23, పశ్చిమలో ఏడు, తూర్పు లో ఆరు, అనంతపురం, చిత్తూరు పరిధిలో 12, గుంటూరులో ఎని మిది, నెల్లూరుల 5, విశాఖలో 11, విజయనగరంలో 15, కృష్ణాజిల్లాలో 14 దుకాణాలపై దాడులు చేసి కేసులు నమోదు చేశారన్నారు.



తెలుగునాడుకు పోల'వరం'



రాష్ట్రాభివృద్ధిలో భాగంగా భారీ వ్యయంతో నిర్మించ తలపెట్టిన పోలవరం ప్రాజెక్టు ప్రారంభం నుండీ చర్చనియాంశంగా తయారై వివాదాలకు కేంద్రంగా మారింది. ఈప్రాజెక్టు సాగుప్రయోజనాలు, విద్యుత్ ఉత్పత్తి, ముంపు సమస్యలు, ఇరుగుపొరుగు రాష్ట్రాలఅభ్యంతరాలు ఈ ప్రాజెక్టును చుట్టుముట్టాయి. గోదావరినదిపై పోలవరం ప్రాజెక్టు నిర్మాణంవల్ల వ్యవసాయం, విద్యుదుత్పత్తి, త్రాగునీ రు, పారిశ్రామికాభివృద్ధే పోలవరం ప్రాజెక్టు ముఖ్యోద్దేశ్యం. కానీ ఈ భారీ ప్రాజెక్టుకు నిపుణుల సిఫారసులను పెడచెవిన పెట్టిన అప్పటి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నివేదికను 1970లో తయారుచేసి, మళ్ళీ స్వరూపాన్ని 1978లో మార్చింది. దీంతో ఒరిస్సాలోని మోటు, ఛత్తీస్‌గఢ్‌లో కొంటా తాలూకా గిరిజన గ్రామాలు ముంపుకు గురయ్యే ప్రమాదమున్నందున బచావత్ ట్రిబ్యునల్ ముందు పెట్టాయి. పోలవరం ప్రాజెక్టు వద్ద 36 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం ఉంటుందని మొదటి అంచనా వేయగా, తర్వాత వెయ్యేళ్ళకు ఒకసారి వచ్చే గరిష్ట వరద ప్రవాహం యాభై లక్షల క్యూసెక్కులుగా లెక్కకట్టారు. ఈ యాభై లక్షల క్యూసెక్కులను పరిగణలోకి తీసుకొని ముంపున అంచనా వేయాలనిలని ఒడిస్సా అంటోంది. ఈ ప్రాజెక్టు వల్ల ఒరిస్సా, చత్తీస్ ఘఢ్‌లోని ముంపు సమస్య ఏర్పడడంతో కరకట్టల నిర్మాణం చేపడతామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. 2005లో ఈ అంచనాలను అనుసరించి ముంపునకు గురయ్యే స్థలాలను, గ్రామాలను, అడవులను గుర్తించడమే కాకుండా నిర్వాసితుల పునరావాస పథకాలను రూపొందించి కేంద్ర ప్రభుత్వ అనుమతిని, కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ అనుమతిని పొందింది. అయితే పొరుగు రాష్ట్రాల్లో ముంపు ప్రాంతాలపై ఆయా రాష్ట్రాలతో సంప్రదించి, అనుమతులు పొందకుండానే ప్రాజెక్టు కాలువ నిర్మాణం పనులు చేపట్టడం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజనతో జాతీయ ప్రాజెక్టు హోదా దక్కించు కుంది పోలవరం.

పోలవరం ఆంధ్రప్రజలకు ఓ వరం...

గోదావరి నదిపై పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఉభయగోదావరి జిల్లాలు, విశాఖ, కృష్ణా జిల్లాల్లో మొత్తం 7 లక్షల 20 వేల ఎకరాలకు సాగు నీరు అందనుంది. వీటితోపాటు విశాఖ జిల్లాలో తాగు నీరు, పారిశ్రామిక అవసరాలకు మరో 23.44 టీఎమ్సిల నీటిని తరలించనున్నారు. అంతేకాదు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పతి అవుతుంది. పోలవరం నిర్మాణం పూర్తయితే మొత్తం 273.04 టీఎంసీల నీటిని వినియోగించుకునే వీలుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా 80 టీఎంసీల నీటిని కృష్ణానదికి మళ్ళించవచ్చు. కుడికాలువ ద్వారా ప్రకాశం బ్యారెజీ ఎగువ భాగంలో పోలవరం నీరు కలుస్తుంది. అంతేకాదు బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం ఇలా మళ్ళేంచే 80 టీఎంసీలలో 21 టీఎంసీలు కర్నాటకకూ, 14 టీఎంసీలు మహారాష్ట్రకు వెళతాయి.

పోలవరం ప్రాజెక్టు పనులను పర్యవేక్షించేందుకు సీడబ్ల్యూసీ చీఫ్ ఇంజనీరు, సీడబ్ల్యూసీ (కేజీబీవో) చీఫ్ ఇంజనీరు, సీడబ్ల్యూసీ (డిజైన్స్) చీఫ్ ఇంజనీరు, సీడబ్ల్యూసీ (పీపీవో) చీఫ్ ఇంజనీరు, సీడబ్ల్యూసీ మాజీ ఛైర్మన్ పాండ్యా, సీడబ్ల్యూసీ మాజీ సభ్యుడు డీవీ థరేజా, నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ డీపీ భార్గవ తదితరుల కమిటీ గత ఏడాది ఏప్రిల్ 19, 20 తేదీల్లో రెండు రోజులపాటు పర్యటించో ఓ నివేదికను కేంద్రానికి అందజేసింది. అందులో ప్రధానాంశాలు ఇలా ఉన్నాయి. పోలవరం ప్రాజెక్టు పనుల్లో వేగం పెరగాలంటే లక్ష్యాల మేరకు ప్రాజెక్టు పూర్తికావాలంటే పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) పాత్ర ఏమిటో తక్షణమే తేల్చాలని నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. పీపీఏ విధివిధానాలేమిటో స్పష్టం చేయకుంటే ఎవరు ఏ పనిచేయాలో తెలియక వ్యవస్థ గందరగోళంగా మారుతుందని కమిటీ తేల్చి చెప్పింది. అదే సమయంలో జాతీయ హోదా కలిగిన ప్రాజెక్టుగా పోలవరం పనుల పర్యవేక్షణలో కేంద్ర జల సంఘం, కేంద్ర జల వనరుల మంత్రిత్వ శాఖ పరిధిలోని కృష్ణా గోదావరి బేసిన్ ఆర్గనైజేషన్ (కేజీబీవో) ఎలాంటి పాత్రను పోషించడం లేదని తప్పుబట్టింది. రాష్ట్ర విభజన చట్టం మేరకు పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఏర్పాటైనా 2017 ఏప్రిల్ వరకు విధివిధానాలేమిటో కేంద్రం ఖరారు చేయకపోవడంపై కమిటీ విస్మయం వ్యక్తం చేసింది.

భూసేకరణకు రూ.30 వేల కోట్లు...

పోలవరం ప్రాజెక్టు కోసం 1,60,589 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉండగా ఇందులో 2013 భూసేకరణ చట్టానికి ముందు 70,482.56 ఎకరాలను సేకరించారని కమిటీ నివేదికలో పేర్కొంది. భూసేకరణ చట్టం 2013 ప్రకారం 6012.70 ఎకరాలను సేకరించారని, ఇంకా 84,093.74 ఎకరాలను సేకరించాల్సి ఉందని నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. 84,093.74 ఎకరాల భూసేకరణ కోసం రూ.9676.66 కోట్లు ఖర్చు చేయాల్సి ఉందని స్పష్టం చేసింది. అదేవిధంగా నిర్వాసితుల సహాయ, పునరావాస కార్యక్రమాల కోసం రూ.20,547 కోట్ల వరకూ వ్యయం అవుతుందని అంచనా వేసింది. మొత్తంగా కోసం రూ.30,223 కోట్ల మేర బడ్జెట్ అవసరమువుతుందని నిపుణుల కమిటీ స్పష్టీకరించింది. పోలవరం ప్రాజెక్టులో భూసేకరణ వ్యయమే అత్యంత కీలకం కానుందని నివేదికలో స్పష్టం చేసింది.

కేంద్రం ఇచ్చింది రూ.2514.70 కోట్లు

జాతీయ హోదాను ప్రకటించాక కేంద్రం పోలవరం ప్రాజెక్టుకు 2014-15లో రూ.245 కోట్లు, 2015-16లో రూ.590 కోట్లు, 2016-17లో 2514.70 కోట్లు మొత్తం రూ.2514.70 కోట్లు మాత్రమే విడుదలచేసింది హెడ్ వర్క్స్ పనులకు రాష్ట్రప్రభుత్వం ముందుగా వ్యయం చేశాక, కేంద్రం ఆ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని, కానీ అన్నింటికంటే ముందుగా ప్రాజెక్టు నిర్మాణంలో అత్యంత కీలకమైన భూసేకరణకు ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన(పీఎంకేఎస్‌వై) కింద కేంద్రం నిధులు మంజూరు చేయాల్సి ఉందని వివరించింది. తాము పోలవరంను సందర్శించిన సమయంలో 2013-14 అంచనాలను పరిగణనలోకి తీసుకుంటే రూ.46,925.96 కోట్లుగా తేలిందని స్పష్టం చేసింది. ఈ వ్యయాలను పీఎంకేఎవై ద్వారా ఎప్పటికప్పుడు విడుదల చేయాల్సి ఉందని నిపుణుల కమిటీ స్పష్టీకరించింది.

డిజైన్ల ఆమోదంలో జాప్యం


పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన డిజైన్లను సీడబ్ల్యూసీ ఆమోదం కోసం ప్రధాన కాంట్రాక్టు సంస్థ పంపిందని, సకాలంలో డిజైన్లను ఆమోదించకపోవడం వల్ల పనులు ముందుకు సాగడం లేదని నిపుణుల కమిటీ నివేదిక స్పష్టం చేసింది. ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను రాష్ట్ర జల వనరులశాఖ తనిఖీ చేస్తోందని, ఈ తనిఖీ మరింత పకడ్బందీగా ఉండాలని సూచించింది. 2019కి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలన్న లక్ష్యాన్ని సాధించాలంటే ప్రస్తుతం ఉన్న యంత్ర సామగ్రి సామర్థ్యం సరిపోదని, మరిన్ని యం త్రాలను సమకూర్చుకోవాల్సి ఉందని కమిటీ స్పష్టం చేసింది. గత ఏప్రిల్లోనే నిపుణుల కమిటీ కేంద్రానికి నివేదిక ఇచ్చినా కాపర్‌డ్యామ్‌ను నిర్మించాలా వద్దా, ఈ డ్యామ్‌ను ప్రధాన ప్రాజెక్టులోనే అనుసంధానం చేయాలా వద్దా అని కేంద్రజలవనరుల శాఖ మెలికలు పెట్టడం గమనార్హం. అదేవిధంగా నిపుణుల కమిటీ భూసేకరణ కోసం రూ.30,223 కోట్ల వ్యయం అవుతుందని స్పష్టం చేసినా, కేంద్ర జలవనరుల శాఖ దృష్టి సారించలేదు. 2018 చివరకు నిర్మాణం పనులు పూర్తిచేయించి, 2019లో నీటిని విడుదల చేయాలన్న ముఖ్యమంత్రికి, అక్కడి కొందరు సబ్ కాంట్రాక్టర్ల సాచివేత ధోరణి నచ్చలే, ఇలా అయితే 2019 నాటికి నీటి విడుదల సాధ్యం కాదని , కొంత పని నిర్వహణకు వేరేటెండర్లు పిలిచారు. అయితే ఈ టెండర్లు ఆపేయాలని కేంద్ర జల వనరుల శాఖ కార్యదర్శి అమర్జిత్ సింగ్ గత ఏడాది నవంబర్ 27న రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖ గందరగోళం సృష్టించింది. అయితే పోలవరం పనులను పరిశీలించిన కమిటీ నాణ్యతలో లోపాలు కనిపించలేదని, నిర్మాణాల్లో డిజైన్ల ఉల్లంఘన లేదని స్పష్టీకరించినా కేంద్రం కొర్రీలు వేయడం చర్చనీయాంశమైంది. దీంతో రాష్ట జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఢిల్లీ వెళ్లి సమస్యను కేంద్రజల వనరుల శాఖ మంత్రి గడ్కారీకి వివరించి ప్రతిష్ఠంభనను తొలగించటంతో కృతకృత్యులయ్యారు. దీంతో బిల్లులు చెల్లింపులో బాధ్యత నాది అని కేంద్రమంత్రి కాంట్రాక్టర్లకు హామీ యివ్వటంతో ప్రతిష్ఠంభనకు తెరపడింది. మీ పని సజావుగా చేయండి ప్రతి 15 రోజులకు నేనే వచ్చి పనితీరును పరిశీలిస్తా, తొలి విడత గా డిశంబర్22న పోలవరం పర్యటించారు నితిన్ గడ్కరి. దీంతో ప్రాజెక్టు నిర్మాణం ఆగిపోతుందన్న భయం తొలగిపోయింది. 2019 చివరి నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుందన్న నమ్మకం అంతటా ఏర్పడింది. దీనికి తోడు పోలవరం ప్రాజెక్టు పనుల జరుగుతోన్న తీరు పై రెండు రోజుల పాటు పోలవరం డ్యామ్ సైట్లో పర్యటించి పనులను, డిజైన్లను పరిశీ లించాక, సంజయ్ సంతృప్తి వ్యక్తం చేయటంతో పాటు రాజమహేంద్రవరంలో పోలవరం ప్రాజెక్టు పై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సాంకేతిక సలహాదారు సంజయ్ కొలాహపుల్కర్ పోజిటివ్ రిపోర్ట్ ఇచ్చారు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేరి 2019 నాటికి పోలవరం నుంచి నీటి విడుదల సాధ్యమవుతుందనే నమ్మకంప్రజలకు కలిగింది. యావత్ ఆంధ్రను సస్యశ్యామలంగా మారి ఆంధ్రుల లోగిళ్లు సిరిసంపదలతో తులతూగే రోజులు దగ్గరలోనే ఉన్నాయనే ఆశ నెరవేర బోతుంది. సమన్వయ లోపం వల్ల ఏర్పడిన ప్రతిష్ఠంభన తొలగటంతో నాయకులే కాదు. అధికారులు కూడా ఊపిరి పీల్చుకుంటున్నారు.

> 'తెలుగు ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకు సాగుతోంది. ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తట్టుకుంటూ ఆటుపోట్లను అధిగమించి రాత్రీ పగలూ ప్రాజెక్టు పనులను పరుగులు తీయించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారు. ప్రతి సోమవారాన్ని పోలవారం పేరుతో ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు ప్రాజెక్టు పురోగతిని తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఈ ఏడాది పోలవరం ప్రాజెక్టు పనులపై 'సూర్య' ప్రత్యేక కథనం ఇది...'





ప్రతి తెలుగువాడూ ఈ నిర్మాణాన్ని చూడాలి



ప్రతి తెలుగువాడూ పోలవరం నిర్మాణాన్ని చూడాలని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. భూసేకరణ, పునరావాసం కోసమే అంచనాలు మూడు రెట్లు పెరిగిపోతున్నాయని, ప్రాజెక్టు వ్యయం తక్కువేనని ఆయన వివరించారు. 2009లో పోలవరం టెండర్లు ముందస్తుగానే ముగించారని, తిరిగి 2013 వరకు కొత్త టెండర్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఖరారు చేయలేదని దీంతో నాలుగేళ్ల కాలం వృథా అయిందని, ప్రాజెక్టుకు భూసేకరణ అప్పుడే పూర్తి చేసి ఉంటే ఇప్పుడు ఇంత వ్యయం అయి ఉండేది కాదని అభిప్రాయపడ్డారు. ప్రణాళిక ప్రకారమే పనులు పూర్తి చేస్తామన్నారు. దేశంలో 16 జాతీయ ప్రాజెక్టులు ఉంటే రెండింటికి మాత్రమే కేంద్రం నుంచి నామమాత్రంగా నిధులు అందుతున్నాయి. మనం కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పోలవరం నిధులు తెచ్చుకోగలుగుతున్నాం. ఉభయగోదావరి జిల్లాల కలెక్టర్లు ఈ పర్యవేక్షణలోనే ఉన్నారు. ఇంతవరకు పునరావాసం కోసం రూ.461 కోట్లు ఖర్చు చేశాం. నార్జునసాగర్ నిర్మాణ సమయంలో ఆ పనులు చూశాం. నందికొండ ప్రాజెక్టు అంటూ సినిమా థియేటర్లలోను డాక్యుమెంటరీలు చూపేవారు. ఆ ప్రాజెక్టు వస్తే ఎంత అభివృద్ధి జరుగుతుందో పద్యాలు కట్టి వూళ్లల్లో ప్రచారం చేసేవారు. ఇప్పుడు పోలవరం ప్రాజెక్టు మన కళ్లముందే నిర్మాణం జరుగుతోంది. ప్రతి తెలుగువాడు ఈ నిర్మాణం చూసి గర్వపడాలి. మన హయాంలో సాగుతున్న ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని చూడగల అదృష్టం మనది. ప్రతి తెలుగువాడూ ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని చూడాలి.

వారం రోజుల వ్యవధిలో సమస్య సానుకూలంగా పరిష్కారం కావటం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభిమతం, ఒక్కటేనని మరోమారు రుజువైంది.

నెరవేరనున్న ఎన్నో దశాబ్దాల కల...

దివంగత ప్రధాని ఇందిరాగాంధీ చొరవతో 1980లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి టి. అంజయ్య పోలవరం ప్రాజెక్టు శంకుస్థాపన చేశారు. ఇందిరా సాగర్ అని నామకరణం చేసింది కూడా అంజయ్యే. తరువాత 1983లో స్వర్గీయ నందమూరి తారక రామారావు పోలవరం ప్రాజెక్టుకు శిలాఫలకం వేశారు. నాటి నుంచి నేటివరకూ అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రులు తమ పాలనలో ప్రతి ఏటా బడ్జెట్లో నామమాత్రంగా నిధులు కేటాయించి ఈ ప్రాజెక్టు ప్రతిపాదనలు పెంచుతూ పోయారే తప్ప ప్రాజెక్టు నిర్మాణాన్నిచేపట్టలేకపోయారు. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు నిర్వహించిన సమయంలో చేపట్టిన జలయజ్ఞం పనుల్లో భాగంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని వేగంగా ముందుకు తీసుకెళ్లారు. దశాబ్దాల జాప్యం తర్వాత 2004 నుంచి ఈ ప్రాజెక్టు నిర్మాణం వేగం పుంజుకుంది. ఇప్పటికే 5000 కోట్ల వ్యయంతో కాలువల నిర్మాణం కూడా పూర్తయింది.

పోలవరం వివాదం ఎందుకు...

పోలవరం నిర్మాణం వల్ల చాలా గ్రామాలు ముంపునకు గురవుతాయి. నిర్వాసితుల సంఖ్య కూడా భారీగానే వుంటుంది. రాష్ట్రంలో 274 గ్రామాల 44,574 కుటుంబాలకు చెందిన 1,77,275 మంది నిర్వాసితు లవుతారు. ఇందులో ఖమ్మం జిల్లాలో 205 గ్రామాలు, తూర్పుగోదావరి జిల్లాలో 32 గ్రామాలు, పశ్చిమగోదావరి జిల్లాలో 29 గ్రామాలు ప్రాజెక్టులో కలిసిపోతాయి. నిర్వాసితుల సంఖ్యలో సగానికి పైగా గిరిజనులే. అలాగే ఒడిశాలో 8 గ్రామాలకు చెందిన 6,316 మంది, చత్తీస్‌ఘడ్‌లో 4 గ్రామాలకు చెందిన 11,766 మంది నిర్వాసితులవుతారు. ఇంత భారీ సంఖ్యలో గ్రామాల తరలింపు నిర్వాసితులకు వునరావాసం, ప్రాజెక్టు మొత్తం వ్యవహారంలో ప్రధాన సమస్యగా చెప్పుకోవచ్చు. దీంతో ప్రాజెక్టు నిర్మాణంతో తమఉనికే ప్రశ్నార్ధకంగా మారుతుందని గిరిజనుల భయాందోళనకు గురయ్యారు. పోలవరం ప్రాజెక్టుతో ఖమ్మం జిల్లాలో 278 నుంచి 370 గ్రామాలతో పాటు దాదాపు లక్ష ఎకరాల్లో పంట పొలాలు అటవీ ప్రాంతం కనుమరుగవుతుంది. ప్రకృతి ఒడిలో జీవించే గిరిజనులకు జీవన్మరణ సమస్య సృష్టించడం అమానవీయమంటూ ప్రజాసంఘాలు గత పది సంవత్సరాలుగా పోరాడుతూనే ఉన్నాయి. మొత్తానికి పోలవరం ప్రాజెక్టును ఆంధ్ర ప్రాంత ప్రజానీకం ఆధునిక దేవాలయంగా అభివర్ణిస్తుంటే తెలంగాణా ప్రాంతానికి ముఖ్యంగా ఖమ్మం జిల్లా గిరిజనుల పాలిట శాపంగానే తయారైంది.

వేగంగా సాగుతున్నపోలవరం పనులు

గోదావరి నదిపైన పోలవరం వద్ద నిర్మిస్తున్న బహుళార్ధ సాధక ప్రాజెక్టుపూర్తయితే మహానది- గోదావరి కావేరీ నదులను అనుసంధానం చేయాలన్న ఆలోచనలో కేంద్రం ఉంది. ఈ ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ కే కాదు దేశానికే జీవనాడిగా, అత్యంత ప్రాముఖ్యత కలిగినదిగా దేశ ప్రజలు భావిస్తున్నారు. నదుల ద్వారా సముద్రంలో కలిసిపోయే నీటికి అడ్డుకట్టవేసి అనుసంధానం ద్వారా రాష్ట్రం అంతటా నీరు పారించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం. అందులో భాగంగా గోదావరి-కృష్ణ నదులు అనుసందానం చేశారు. కృష్ణ,పశ్చిమగోదావరి జిల్లాలో 7లక్షల ఎకరాలకు గోదావరి జలాలను అందించారు. ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా చేయిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టుతో తన కలలను సాకారం చేసుకోవాలన్న కృతనిశ్చయంతో ఉన్నారు. దాదావు 30 శాతం పూర్తయిన ప్రాజెక్టును అత్యంత త్వరగా, అవకాశం ఉంటే వచ్చే ఎన్నికలకంటే ముందుగానే 2019 నాటికి పూర్తి చేయాలన్న ధృఢ సంకల్పంతో ప్రభుత్వం ఉంది. స్పిల్‌వే, కాంక్రీట్ వర్క్, డయా ఫ్రం వాల్, కాఫర్‌డ్యాం, ప్రధాన డ్యాం, మట్టి పనులకు అత్యంత ఆధునిక యంత్రాలను ఉపయోగిస్తున్నారు. రేయింబవళ్లు ఈ పనుల వేగం ఇలాగే కొనసాగితే 2019 ఎన్నికలకు ముందే ప్రాజెక్ట్ పూర్తవుతుంది. జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించినా ప్రాజెక్టు త్వరగా పూర్తి కావడానికి నిర్మాణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వానికే వదిలివేసింది. సాంకేతిక విశ్వవిద్యాలయాల నిపుణులు, కేంద్రం లోని అనుభవజ్ఞులు దీని నిర్మాణంలో, డిజైన్లు రూపొందించడంలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఓ ముఖ్యమంత్రి ఎక్కడ ఉన్నా అత్యంత శ్రద్ధతో ప్రతి సోమవారం వీడియో సమావేశంలో లైవ్ ద్వారా, ఏరియల్ వ్యూ ద్వారా ఈ ప్రాజెక్టు పనులను పరిశీలించడం, కొన్ని సోమవారాలు పనులు జరిగే ప్రదేశానికే వెళ్లి సమీక్షించడం, కాంట్రాక్టర్లను, ఇంజనీర్లను పరుగులు పెట్టించే సంఘటనలు చరిత్రలో నిలిచిపోతాయి. అంతే కాకుండా అక్టోబర్ 16న విదేశాలకు బయలుదేరవలసిన సీఎం విశాఖ నుంచి నేరుగా ఢిల్లీ వెళ్లకుండా కేంద్ర జలవనరుల శాఖ మంత్రి గడ్కరీతో ఈ ప్రాజెక్ట్ విషయం మాట్లాడేందుకు నాగపూర్ వెళ్లారంటే ఆయనకు ఇది ఎంత ముఖ్యమైనదో అర్థం చేసుకోవచ్చు.

బహుళార్థ సాధక ప్రాజెక్టు...

ఈ ప్రాజెక్టు ద్వారా ఒడిస్సా, చత్తీస్ గడ్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు లబ్ది పొందుతాయి. విశాఖపట్నం, ఉభయగోదావరి, కృష్ణా జిల్లాలలో 7.21 లక్షల ఎకరాలకు సాగునీరు, 540 గ్రామాల్లోని 28.50 లక్షల మంది ప్రజలకు త్రాగునీటిని, పారిశ్రామిక అవసరాలకు 23. 44 టిఎంసీల నీటి సరఫరాతోపాటు 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. అంతేకాక జలరవాణాకు, చేపల పెంపకానికి ఓ బృహత్తర ప్రాజెక్టు ఇది. గంగా-కావేరి నదుల అనుసంధానంలో పోలవరం పథకం కూడా ఒక భాగం. ఈ పథకంలో భాగంగా 80 టీఎంసీల గోదావరి నీటిని కృష్ణా నదిలోకి మళ్లిస్తారు. మిగులు జలాలు అధికంగా ఉన్న నదుల నుంచి నీటి కొరత ఉండే నదులకు మళ్లిస్తారు. ప్రఖ్యాత ఇంజనీర్ కెఎల్ రావు 1946-47లో నివేదిక ప్రకారం అంచనా వ్యయం రూ. 129 కోట్లు. అప్పట్లో భద్రాద్రి రాముని పేరు మీద రామపాద సాగరం అని పిలిచేశారు. 1985-86లో రు.2,665 కోట్లు కాగా, 2009లో ప్రణాళికా సంఘం 2005-06 ధరల ప్రకారం ఈ ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ. 10,151.04 కోట్లుగా పేర్కొంది. అయితే కేంద్ర జలవనరుల శాఖ సలహా కమిటీ 2011 జనవరిలో అప్పటి ధరలలో ఈ ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ.16,010.45 కోట్లుగా నిర్ధారించింది. నూతన భూసేకరణ చట్టం-2013 ప్రకారం భూసేకరణకు, వునరావాస పథకం వ్యయంతో కలిపి లెక్కిస్తే మొత్తం రూ.58,319 కోట్లకు చేరుతుందని అంచనా. బహుళార్థసాఃధక ప్రాజెక్టు అవడం, భూసేకరణ, పునరావాసాల వ్యయం అనూహ్యంగా పెరగడం వల్ల కూడా ప్రాజెక్ట్ వ్యయం అంచనాలకు మూడు రెట్ల వరకు పెరిగే అవకాశం ఉంది. కేంద్రం నుంచి నిధులు రావడం ఆలస్యం అవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పనులను ఆపకుండా జోరుమీద కొనసాగిస్తోంది.

-ఇస్కా రాజేష్‌బాబు,
'సూర్య' అమరావతి బ్యూరో చీఫ్



దేశం కోసం చావడానికైనా సిద్ధమంటున్న దేశముదురు





స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్, అను ఇమ్మాన్యూయేల్ జంటగా వక్కంతం వంశీ దర్శకుడిగా పరిచయం అవుతూ తెరకెక్కుతున్న చిత్రం 'నా పేరు సూర్య – నా ఇల్లు ఇండియా'. కె. నాగబాబు సమర్పణలో, రామలక్ష్మి సినీ క్రియేషన్స్ బ్యానర్లో శిరీష శ్రీధర్ నిర్మాతగా, బన్నీ వాసు సహ నిర్మాతగా ఈ చిత్రం నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో యాక్షన్ కింగ్ అర్జున్, శరత్‌కుమార్‌లు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ జరుగుతోంది. ఈ చిత్రానికి సంబందించిన ఫస్ట్ ఇంపాక్ట్ జనవరి 1న విడుదల చేశారు. ఈ టీజర్ చూసినవారంతా అల్లు అర్జున్ డెడికేషన్ గురించి, మేక్ ఓవర్ గురించి మాట్లాడుకుంటున్నారు. నీకు సూర్య సోల్జర్.. కానీ ప్రపంచానికి సూర్య అంటే యాంగర్ అనే ఇంట్రోతో స్టార్టయిన ఈ ఇంపాక్ట్ నిజంగానే అన్నివర్గాల ప్రేక్షకులకు ఇంపాక్ట్ కలిగించింది. టైటిల్‌కి తగ్గట్టుగా అల్లు అర్జున్ పాత్ర, సదరు పాత్రలో లీనమైపోయిన నటించిన నటన టీజర్‌లో ఆకట్టుకుంది. ఏ ముహూర్తాన మెట్టమెదటిసారిగా ఫస్ట్ ఇంపాక్ట్ అన్నారో గానీ ఈ విజువల్స్ అంతలా ఇంపాక్ట్ కలిగించాయి. ఈ ఇంపాక్ట్ చూస్తే అల్లు అర్జున్ డెడికేషన్ , దర్శకుడు పనితీరు, కెమెరామెన్ విజువల్స్‌తో పాటు డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. చచ్చిపోతాను కాని ఇక్కడ కాదు బోర్డర్‌లో చచ్చిపోతాను అనే డైలాగ్ రోమాలు నిక్కబొడుచుకునేలా వుందంటున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి సినిమాను 2018, ఏప్రిల్ 27న విడుదల చేస్తున్నారు. బాలీవుడ్ సంగీత ద్వయం విశాల్ – శేఖర్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతం అందిస్తున్నారు!





PRABHAS

అత్యంత ప్రభావశాలి!



మిర్చి వంటి అత్యంత ఘాటైన హిట్ తర్వాత ఎవరైనా ఓ టాప్ హీరో ఒక సినిమా కోసం నాలుగయిదేళ్ళు కేటాయించడానికి కాల్షీట్స్ కేటాయిస్తారా? (ప్రభాస్ బాహుబలిని తన భుజాన మోసేందుకు అంగీకరించే సమయానికి ఆ చిత్రం 2 భాగాలుగా వస్తుందని తెలియదు) ఒకవేళ ఆ సినిమా హిట్టవ్వకపోతే ఏంటి? అనే సందేహం వస్తే చాలు వెన్నులో చలి పుట్టే పరిస్థితి. కానీ ప్రభాస్ తననుతాను నమ్మడంతోపాటు రాజమౌళిని నమ్మాడు. అందుకే ఈరోజు పాపులారిటీలో హిందీ హీరోలను మించిపోయాడు. ఇది మన తెలుగోడు కదా అని అభిమానంతో మనం చెప్పుకొనే అతిశయోక్తి కాదు.. జీక్యూ అనే ఇంటర్నేషనల్ మ్యాగజైన్ కవర్ పేజీ సాక్షిగా మన ప్రభాస్‌ను 'అత్యంత ప్రభావశాలి'గా ప్రకటించింది. 'సాహో ప్రభాస్' అంటూ మన బాహుబలిని బాలీవుడ్ మీడియా సైతం భుజాన మోస్తుండడం మనందరికీ ఎంతైనా గర్వకారణం!

S4 షూటింగ్ షురూ!

సూర్య-సాయి పల్లవి-సెల్వ రాఘవన్-ఎస్.ఆర్.బ్రదర్స్ సినిమా మొదలైంది

గజిని', 'సింగం' చిత్రాల హీరో సూర్య, 'ఫిదా', 'ఎంసిఎ' చిత్రాల హీరోయిన్ సాయిపల్లవి జంటగా.. '7జి బృందావన కాలని', 'ఆడవారి మాటలకు అర్థాలే వేరులే' చిత్రాల దర్శకుడు సెల్వ రాఘవన్ దర్శకత్వంలో రీసెంట్‌గా 'ఖాకి' వంటి హిట్ చిత్రాన్ని అందించిన డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఎస్.ఆర్.ప్రభు, ఎస్.ఆర్.ప్రకాష్‌బాబుల కొత్త చిత్రం షూటింగ్ సోమవారం ప్రారంభమైంది. హీరో సూర్య ఫాదర్ శివకుమార్, బ్రదర్ కార్తీ ఈ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భం హీరో సూర్య మాట్లాడుతూ "నా గత 35 చిత్రాలకు భిన్నంగా ఈ చిత్రం ఉంటుంది. సెల్వ రాఘవన్ చెప్పిన సబ్జెక్ట్ చాలా ఎక్సైటింగ్‌గా ఉంది. కమర్షియల్ వేల్యూస్ ఉంటూ అందర్నీ ఆకట్టుకునే చిత్రమిది. ఇందులో హీరోయిన్ సాయిపల్లవి క్యారెక్టర్‌కి కూడా మంచి ఇంపార్టెన్స్ ఉంటుంది" అన్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: శివకుమార్ విజయన్, ఎడిటింగ్: జి.కె.ప్రసన్న, ఆర్ట్: ఆర్.కె.విజయ్ మురుగన్.



హిట్టు కొట్టడానికి ఛలో





ఊహలు గుసగుసలాడే, దిక్కులు చూడకు రామయ్య, లక్ష్మి రావే మా ఇంటికి, జ్యో అచ్యుతానంద వంటి చిత్రాలతో ప్రేక్షకుల గుండెల్లో తనకంటూ ప్రత్యేకమైన స్థానం ఏర్పరచుకున్న యువ కథానాయకుడు నాగశౌర్య నటించిన తాజా చిత్రం 'ఛలో. రష్మిక మందాని హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో నరేష్, పోసాని కృష్ణ మురళి, రఘుబాబు, వెన్నెల కిషోర్, ప్రగతి, స్వప్నిక తదితరులు ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. త్రివిక్రమ్ శిష్యుడు వెంకీ కుడుముల దర్శకుడుగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని ఐరా క్రియేషన్స్ పతాకంపై శంకర్ ప్రసాద్ మాల్పూరి సమర్పణలో ఉషా మాల్పూరి నిర్మిస్తున్నారు. సుప్రసిద్ధ సంగీత దర్శకుడు మణిశర్మ తనయుడు మహతి స్వర సాగర్ స్వర సారథ్యం వహిస్తున్న ఈ చిత్రంలోని రెండో పాటను న్యూ ఇయర్ సందర్భంగా విడుదల చేశారు. కాసర్ల శ్యామ్ రాసిన ఈ పాటను సీనియర్ పాత్రికేయులు పసుపులేటి రామారావు – ప్రముఖ నిర్మాత–సూపర్ హిట్ పత్రిక అధినేత బి.ఏ.రాజు సంయుక్తంగా ఆవిష్కరించారు. మొదటి పాట వైరల్ అయినట్లుగానే.. రెండో పాట కూడా ప్రజాదరణ పొందాలని వారు అభిలషించారు. ఇంకా ఆడియో ఫంక్షన్ జరగకుండానే 'ఛలో' చిత్రం బిజినెస్ హాట్‌కేక్‌లా జరుగుతుండడం బట్టి.. ఈ సినిమా ఎంత బాగా వచ్చి ఉంటుందో ఊహించవచ్చని ఈ చిత్రంలో ముఖ్య పాత్ర పోషించిన నరేష్ అన్నారు. సినిమాటోగ్రాఫర్ సాయి శ్రీరామ్ అందించిన సహకారం మరువలేనిదని, వెంకీ కుడుముల చాలా పెద్ద దర్శకుడవుతాడని నాగశౌర్య తెలిపారు. ఫిబ్రవరి 2న 'ఛలో' చిత్రాన్నివిడుదల చేయనున్నామని నిర్మాతలు శంకర్ ప్రసాద్ – ఉషా మాల్పూరి అన్నారు. 'ఛలో' చిత్రంతో తనను దర్శకుడిగా పరిచయం చేస్తున్న నిర్మాతలకు కృతజ్ఞతలు తెలిపిన వెంకీ కుడుముల.. ఈ చిత్రం చాలా బాగా రావడానికి నిర్మాతలు ముఖ్య కారణమన్నారు. ఈ చిత్రానికి ఆర్ట్: రామ్ అరసవిల్లి, ఎడిటింగ్: కోటగిరి వెంకటేశ్వరరావు (చంటి) – తమ్మిరాజు.

కదిలే కాలమా.. కాసేపు ఆగవమ్మా

అంటున్న చినరాయుడు!




డా. మోహన్ బాబు ప్రధానపాత్రలో నటిస్తున్న చిత్రం గాయత్రి. ఈ చిత్రంలో విష్ణు మంచు ఓ ప్రభావవంతమైన పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఆయన సరసన మొదటిసారి శ్రీయ నటిస్తుండటం మరో విశేషం. తాజాగా కొత్త సంవత్సరం సందర్భంగా విష్ణు, శ్రీయలు కలిసున్న ఓ పోస్టర్‌ను విడుదల చేసారు చిత్ర బృందం. క్రిస్మస్ కు విడుదల చేసిన గాయత్రి ఫస్ట్ లుక్ పోస్టర్‌లో మోహన్ బాబు లుక్‌కు విశేష స్పందన వచ్చింది. తాజాగా విడుదల చేసిన పోస్టర్‌లో విష్ణు, శ్రీయ ముచ్చటైన జంటగా కనువిందు చేస్తున్నారు. ఈ పోస్టర్‌ను బట్టి గాయత్రి చిత్రంలో మాస్ యాక్షన్‌తోపాటు మంచి కుటుంబ కథ కూడా ఉంటుందని అర్థమవుతోంది. మదన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, ఎస్.ఎస్.తమన్ సంగీతం సమకూర్చారు. అనసూయ భరద్వాజ్, నిఖిల విమల్, బ్రహ్మానందం ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఫిబ్రవరి 9న మన ముందుకు రాబోతున్న గాయత్రి చిత్రాన్ని డా. మోహన్ బాబు తన ప్రతిష్టాత్మక బ్యానర్ అయిన శ్రీ లక్ష్మి ప్రసన్న పిక్చర్స్‌పై నిర్మించగా అరియానా, వివియానా మరియు విద్యా నిర్వాణ సమర్పిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: ఎస్.ఎస్.తమన్, ఛాయాగ్రహణం: సర్వేశ్ మురారి, ఆర్ట్: చిన్న, ఎడిటర్: ఎంఆర్ వర్మ, ఫైట్స్: కనల్ కణ్ణన్, కొరియోగ్రఫీ: ప్రేమ్ రక్షిత్, గణేష్ ఆచార్య, కో–డైరెక్టర్స్: అనిల్ కుమార్ కె.వి.ఎస్.ఎన్, గుణ నాగేంద్ర ప్రసాద్, రవి బయ్యవరపు, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: విజయకుమార్.ఆర్, నిర్మాత: డా. మోహన్ బాబు యమ్. దర్శకత్వం: మదన్ రామిగాని

శ్రీధర్ సీపాన బృందావనం కోసం అందర్నీ ఎంపిక చేసేశారు!

జస్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ తేజ డైమండ్స్ సికింద్రాబాద్ అధినేత శ్రీనివాస్ వంగల, ప్రభాకర్ రెడ్డి కూతురు (యన్.అర్.ఐ.) నిర్మాతలుగా లగడపాటి శ్రీధర్ ఆశీస్సులతో సక్సెస్‌ఫుల్ రచయిత శ్రీధర్ సీపాన దర్శకుడిగా పరిచయం అవుతున్న చిత్రం "బృందావనమది అందరిది". ఈ మూవీ ప్రధాన నటీనటులను ఇప్పటివరకు ప్రకటించలేదు వాళ్ళని జనవరి 1 2018 నూతన సంవత్సరం రోజు ప్రకటించాలని ఈ రోజు మీడియాలో విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు శ్రీధర్ సీపాన మాట్లాడుతూ.. మా "బృందావనమది అందరిది" మూవీకి ప్రధాన తారాగణాన్ని ఈరోజు జనవరి 1 -1- 2018న మీడియాలో విడుదల చేయడం చాలా సంతోషంగా ఉంది. ముందుగా మీడియా మిత్రులకి నా శ్రేయోభిలాషులకు తెలుగు సినీ ప్రేమికులు అందరికి 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు' అన్నారు.

సిద్దు (గుంటూర్ టాకీస్ ఫేమ్) లగడపాటి విక్రమ్ (రేసుగుర్రం ఫేమ్), సీరత్ కపూర్ (రన్ రాజా రన్ ఫేమ్), పృథ్వి (30 ఇయర్స్ ఇండస్ట్రీ), ఆదుర్స్ రఘు, బొద్ద నారాయణ, సత్యం రాజేష్, ఆదర్స్, జూనియర్ రామిరెడ్డి, శివనారాయణ, రజిత, నోబెల్ సురేష్ యాదవ్ నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: మణిశర్మ, కెమెరా: సి. రాంప్రసాద్, ఎడిటర్ : ప్రవీణ్ పూడి, ఆర్ట్ డైరెక్టర్: తిరుమల, పాటలు : సిరివెన్నెల సీతారామశాస్త్రి, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ నాగమధు గిద్దలూరు, కాస్టింగ్ డైరెక్టర్ : వెంకట్ చంద్ర, నిర్మాతలు : శ్రీనివాస్ వంగాల–ప్రభాకర్ రెడ్డి కూతురు, రచన, దర్శకత్వం : శ్రీధర్ సీపాన.





మతి పోగొట్టే భాగమతి

పిల్ల జమీందార్' ఫేమ్ అశోక్ దర్శకత్వంలో యు.వి క్రియేషన్స్ పతాకంపై వంశీ–ప్రమోద్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న చిత్రం 'భాగమతి'. అనుష్క టైటిల్ పాత్ర పోషిస్తున్న ఈ చిత్రం ఇంతకుముందు అనుష్క టైటిల్ రోల్ ప్లే చేసిన 'అరుంధతి' చిత్రం తరహాలో అసాధారణ విజయం సాధిస్తుందనే అంచనాల నడుమ జనవరి చివరి వారంలో విడుదలకు సిద్ధమవుతోంది. యు.వి.క్రియేషన్స్ ఇప్పటివరకు నిర్మించిన చిత్రాలన్నీ ఘన విజయాలు సాధించి ఉండడం, 'బాహుబలి–ది కంక్లూజన్' తర్వాత అనుష్క నటించిన చిత్రం కావడం కూడా ఈ అంచనాలకు కారణమవుతోంది. మరి 'భాగమతి' బ్లాక్ బస్టర్ అవుతుందా లేదా తెలియాలంటే ఇంకో మూడు వారాలు నిరీక్షించక తప్పదు! చిత్ర దర్శకుడు అశోక్ మాట్లాడుతూ.. ఖర్చుకు వెరవకుండా మా నిర్మాతలు ఈ చిత్రాన్ని నిర్మించారు అంటూ అందరూ చెబుతుంటారు. కానీ ఆ మాట అనిపించుకోవడానికి అన్ని విధాలా అర్హతలు కలిగినవారు మా నిర్మాతలు. సినిమా బాగా రావడమే లక్ష్యంగా ఈ చిత్ర రూప కల్పనకు లాభ నష్టాల బేరీజు వేసుకోకుండా ఖర్చు చేశారు. ఆ ఖర్చు తెర మీద కనిపిస్తుంది' అన్నారు!



డ్రంకెన్ డ్రైవ్ వద్దంటూ సల్మాన్ ఫోటోతో పోలీసుల ట్వీట్.. వైరల్



- యూపీ పోలీసుల వినూత్న ప్రచారం
- కండల వీరుడి ఫొటోతో తాగవద్దంటూ ట్వీట్

లక్నో : కొత్త సంవత్సరం వేళ ఉత్తర ప్రదేశ్ పోలీసులు వివాదంలో చిక్కుకున్నారు. న్యూ ఇయర్ జోష్‌లో డ్రంకెన్ డ్రైవ్‌లు వద్దంటూ ట్విట్టర్ ద్వారా ప్రచారం చేసిన పోలీసులు అందు కోసం బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ ఫొటో వాడడం సంచలనంగా మారింది. సల్మాన్ నటించిన 'దబాంగ్' సినిమాలోని చుల్‌బుల్ పాండే ఫోటోతో 'డోంట్ డ్రింక్ అండ్ డ్రైవ్' అని ట్వీట్ చేశారు. ఆ సినిమాలోని ఓ డైలాగ్‌ను మార్చి దానికి 'జర సంభాల్ కే' అని ట్వీట్ చేశారు. గతంలో సల్మాన్ ఖాన్ తాగి కారు నడిపి పలువురి మృతికి కారణమైనట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయన ఫోటోను వాడుకుని వాహనదారులను హెచ్చరించడం వైరల్ అయింది. ఈ ఫోటోపై నెటిజన్లు ఆసక్తికర కామెంట్లు చేస్తున్నారు. కాగా, యూపీ వ్యాప్తంగా పోలీసులు ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ డ్రంకెన్ డ్రైవ్‌లు మాత్రం ఆగలేదు. తనిఖీల్లో పలువురు ప్రముఖులు సహా పెద్ద ఎత్తున పట్టుబడ్డారు. అయితే, వేడుకల సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ చోటు చేసుకోకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

ఈ ఏడాది ఎనిమిది రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు

మోడీ ముందు సవాలే!

- 2019 పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మోడీ ప్రణాళికలు
- 8 రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు
- కర్నాటకలో అధికారాన్ని దక్కించుకోవడమే లక్ష్యం
- దమ్ముంటే మార్చండి చూద్దాం.. మా శక్తి ఏమిటో చూపిస్తాం: దళిత నేత జిగ్నేష్
- సెక్యులర్ అనే పదాన్ని తొలగిస్తామంటూ ఇటీవల కేంద్ర మంత్రి వ్యాఖ్యలు
- మండిపడ్డ దళిత నేత, ఎమ్మెల్యే జిగ్నేష్
- ప్రజల అభీష్టం మేరకే చట్టాల రూపకల్పన జరగాలి
- మీ ఇష్టం వచ్చినట్లు కాదు



న్యూఢిల్లీ : 2014లో తనకు దక్కిన అధికారాన్ని మరి ఐదు సంవత్సరాలు కొనసాగించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్న ప్రధాని నరేంద్ర మోడీకి కొత్త సంవత్సరం సవాళ్ల స్వాగతాన్ని పలికింది. వచ్చే సంవత్సరం పార్లమెంట్ ఎన్నికలు ఉండగా, అంత కన్నా ముందు ఈ ఏడాది డిసెంబర్ లోగా 8 రాష్ట్రాల్లో ఆయన ఎన్నికలను ఎదుర్కోవాల్సి ఉంది. ఈ ఎన్నికల ఫలితాలు పార్లమెంట్ ఎన్నికలను ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున, సాధ్యమైనన్ని ఎక్కువ రాష్ట్రాల్లో పాగా వేయాలన్న లక్ష్యంతో మోడీ ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మొత్తం 8 రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనుండగా, వాటిలో నాలుగు పెద్ద రాష్ట్రాలు ఉన్నాయి. వీటిల్లో రాజస్థాన్, మధ్య ప్రదేశ్, కర్నాటక, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు కీలకమైనవి. ముఖ్యంగా కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్నాటక రాష్ట్రంలో ఎలా అయినా అధికారాన్ని దక్కించుకోవాలన్నది మోడీ ప్లాన్. వీటితో పాటు నాగాలాండ్, మేఘాలయ, త్రిపుర, మిజోరామ్ రాష్ట్రాల్లోనూ ఎన్నికలు జరగనున్నాయి. ఈ రాష్ట్రాలన్నింటిలో బీజేపీకి కాంగ్రెస్‌తోనే ప్రధాన పోటీ. ఆ తరువాత, అంటే 2019లో సాధారణ ఎన్నికలతో పాటు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకూ ఎన్నికలు జరుగుతాయన్న సంగతి తెలిసిందే. రాజ్యాంగాన్ని సవరించి, సెక్యులర్ అనే పదాన్ని తొలగిస్తామంటూ కేంద్ర మంత్రి అనంత కుమార్ హెగ్డే ఇటీవల చేసిన వ్యాఖ్యలు కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో, గుజరాత్‌లోని వాద్‌గామ్ అసెంబ్లీ నియోజక వర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన దళిత నేత జిగ్నేష్ కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై మండిపడ్డారు. పుణెలో నిర్వహించిన ఎల్గార్ పరిషత్‌లో ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగాన్ని గౌరవించని నేతలకు చట్ట సభల్లో కొనసాగే అర్హత లేదని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య పద్ధతిని మారుస్తామని కొందరు వ్యాఖ్యానిస్తున్నారని, వారికి దమ్ముంటే అలా చేయాలని సవాలు విసిరారు. తమ శక్తిని ఉపయోగించి దానిని ఎలా అడ్డుకోవాలో తమకు బాగా తెలుసని హెచ్చరించారు. ప్రజల అభీష్టం మేరకే చట్టాల రూపకల్పన జరగాలని, రాజకీయ నేతలు తమకు ఇష్టం వచ్చినట్లు రాజ్యాంగాన్ని మారుస్తామనడం సరి కాదని ఆయన అన్నారు.

గోవాలో కొత్త సంవత్సర వేడుకలు జరుపుకున్న రాహుల్



పణజి : కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ కొత్త సంవత్సర వేడుకలను తల్లి సోనియా గాంధీతో కలిసి గోవాలో జరుపుకున్నట్లు తెలుస్తోంది. అధ్యక్ష బాధ్యతలు రాహుల్‌కు అప్పగించిన తరువాత సోనియా గాంధీ గోవాలో సేద తీరుతున్న సంగతి తెలిసిందే. దక్షిణ గోవాలోని మోబోర్ ప్రాంతంలో ఉన్న ఫైవ్ స్టార్ హోటల్‌లో వీరిద్దరూ కొంత మంది బంధువుల సమక్షంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఈ వేడుకకు పార్టీ తరఫున ఎవరూ హాజరు కాలేదని ఆయన తెలిపారు.

రజనీ రాజకీయ ప్రవేశం... ఫన్నీ ట్వీట్లు చేస్తున్న నెటిజన్లు



చెన్నై : సూపర్‌స్టార్ రజనీకాంత్ రాజకీయ రంగ ప్రవేశం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయంగా మారిన సంగతి తెలిసిందే. ఇక ప్రతి చిన్న విషయానికి స్పందించే సోషల్ మీడియా లోకం ఊరుకుంటుందా? తమదైన శైలిలో కామెంట్లు, ట్వీట్లు పెట్టి రజనీ వార్తను ట్రెండింగ్ చేస్తున్నారు. వాటిలో కొన్ని ట్వీట్లు విపరీతంగా ఆకట్టుకుని, నవ్వు తెప్పిస్తున్నాయి. కొన్ని మీ కోసం! రజనీకాంత్ రాజకీయాల్లోకి రాలేదు... రాజకీయాలే రజనీకాంత్‌లోకి వచ్చాయి. రజనీ వచ్చేస్తున్నాడు... మిగతా రాజకీయ నాయకులారా! మీ కుర్చీలు జాగ్రత్త మామూలు మనుషులు న్యూ ఇయర్ రోజు పార్టీకి వెళతారు... కానీ రజనీకాంత్ పార్టీ పెడతాడు. రజనీ రాజకీయ ప్రవేశం వార్త విని, రాహుల్ గాంధీ బ్యాంకాక్ పారిపోయాడు. ఎన్నికల సమయంలో ఏ బటన్ నొక్కినా రజనీ పార్టీకే వోటు పడిపోతుంది.. అది తలైవా పవర్ శివాజీ చిత్రాన్ని నిజ జీవితంలో చూసే అవకాశం త్వరలో రానుంది.

ట్రంప్ సంచలన నిర్ణయం




వాషింగ్టన్ : ఇటీవలి కాలంలో తన వ్యాఖ్యలతో కోరి వివాదాలను కొని తెచ్చుకుంటున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. 2017కు వీడ్కోలు పలికి, 2018కి స్వాగతం చెప్పే వేళ, ఆయన, మధ్యంతర ఎన్నికలకు సిద్ధమవుతున్నట్టు సంకేతాలు ఇచ్చారు.

- మధ్యంతర ఎన్నికలకు వెళ్లే ఆలోచన
- 2018కి స్వాగతం చెబుతూ పలు ట్వీట్లు
- యుఎస్ కాంగ్రెస్‌ను నియంత్రించే దిశగా ప్రణాళికలు
- అమెరికన్లు స్మార్ట్ వోటర్లని వెల్లడి
- వారు డెమోక్రాట్లను ఎన్నుకోరని వ్యాఖ్య
- అమెరికా, ఉత్తర కొరియా యుద్ధానికి దగ్గరయ్యాయి

కొత్త సంవత్సరం వేళ, యుఎస్ కాంగ్రెస్‌ను పూర్తిగా తన నియంత్రణలోకి తెచ్చుకునేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలిపారు. యుఎస్ పన్ను వ్యవస్థ, స్టాక్ మార్కెట్లు నష్టపోతున్న తీరును ప్రస్తావించిన ట్రంప్, అమెరి కన్లు స్మార్ట్ వోటర్లు అని వ్యాఖ్యానించారు. 2018లో వారు డెమో క్రాట్లను ఎందుకు ఎంచుకుంటారని ఆయన ప్రశ్నించారు. డెమోక్రాట్ల విధానాలు, అమెరికా గొప్ప చరిత్రను, సంస్కృతిని, సంపదను హరించి వేసేలా ఉన్నాయని ఆరోపించారు. ఐఎస్ఐఎస్, వీఏ, జడ్జస్, స్ట్రాంగ్ బార్డర్, సెకండ్ ఏ తదితర పదాలను పలికేందుకు అమెరికన్లు ఇష్టపడడం లేదని అన్నారు. వీటిల్లో ఆయుధాల నిషేధం దిశగా, రాజ్యాంగ సవరణను సూచించే 'సెకండ్ ఏ'పై ప్రస్తుతం చర్చ జరుగుతోంది. ఆయన మాటల్లో మధ్యంతర ఎన్నిక లకు వెళ్లాలన్న ఉద్దేశం స్పష్టంగా కనిపిస్తోందని రాజకీయ నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా, ఉత్తర కొరియా మధ్య పరిస్థితులు పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా అనిపిస్తున్నాయి. వరుస క్షిపణి ప్రయోగాలు చేస్తున్న ఉత్తర కొరియాను ఎలాగైనా అణచివేయాలని అమెరికా తీవ్ర ప్రయత్నాలు చేస్తుంటే 'మేం ఇలాగే ఉంటాం.. మాలాగే ఉంటాం.. మాకు నచ్చిందే చేస్తాం' అన్నట్లుగా ఉత్తర కొరియా విపరీత చర్యలకు పాల్పడుతూ మరింత ఉడికిస్తోంది. ఇప్పటికే ఈ రెండు దేశాల అధ్యక్షులు ఈ విషయంపై అనేక సార్లు బహిరంగంగానే వాగ్వాదానికి దిగారు. తాజాగా అమెరికా మిలిటరీ మాజీ చీఫ్ ఉత్తర కొరియాను హెచ్చరిస్తూ వ్యాఖ్యలు చేశారు. అమెరికా యుద్ధానికి సిద్ధమవుతోందని పరోక్షంగా హెచ్చరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అమెరికా ఉత్తర కొరియాతో యుద్ధానికి దగ్గరవుతోందని యుఎస్ జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ మాజీ ఛైర్మన్ మైక్ ముల్లెన్ అన్నారు. 'అమెరికా, ఉత్తర కొరియా మధ్య ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటి సమయంలో ఈ సమస్యను దౌత్యపరంగా పరిష్కరించే అవకాశం ఉందని నేను అనుకోవడం లేదు. గతంలో ఎన్నడూ లేని విధంగా అమెరికా, ఉత్తర కొరియాతో యుద్ధానికి దగ్గరవుతోంది' అని మైక్ తెలిపారు. ఇటీవల ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ, ఉత్తర కొరియాను హెచ్చరించిన విషయం తెలిసిందే. ఆ దేశాన్ని పూర్తిగా నాశనం చేయడం తప్ప తమ వద్ద ఎలాంటి అవకాశమూ లేదని ట్రంప్ ఆ సందర్భంగా అన్నారు. అప్పటి నుంచే ఇరు దేశాల మధ్య పరిస్థితులు మరింత తీవ్రంగా మారాయి. ట్రంప్ హెచ్చరికలకు ఉత్తర కొరియా కూడా దీటుగానే బదులిస్తూ వస్తోంది. ఇటీవల నవంబర్‌లో ఆ దేశం అత్యంత శక్తిమంతమైన ఖండాంతర క్షిపణిని ప్రయోగించింది. ఆ ప్రయోగంతో అమెరికా మొత్తం తమ లక్ష్యం పరిధిలోకి వచ్చింది అని ఉత్తర కొరియా చెప్పుకుంది. పైగా 2018లోనూ తాము ఏ మాత్రం మారబోమని, క్షిపణి ప్రయోగాలు చేస్తూనే ఉంటామని తెలిపింది. ఇదంతా చూస్తుంటే భవిష్యత్‌లో యుద్ధ వాతావరణం కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పెళ్లి కొడుకును బలి తీసుకున్న పెళ్లి సంబరం



చండీగఢ్ : వేడుకగా జరుగుతున్న పెళ్లిలో విషాదం చోటు చేసుకుంది. సరదా కాస్తా, పెళ్లి కొడుకునే బలి తీసుకుంది. ఆనందాన్ని వ్యక్తం చేసేందుకు కాల్చే తుపాకీ గురి తప్పి పెళ్లి కొడుకు గుండెలను చీల్చేసింది. హర్యానాలోని కైథాల్ జిల్లా గుల్హా పట్టణంలో ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం, పట్టణానికి చెందిన విక్రమ్ (30) స్విట్జర్లాండ్‌లో స్థిరపడ్డాడు. వివాహం కోసం పట్టణానికి వచ్చిన ఆయన శనివారం వివాహం చేసుకున్నాడు. వరుడు ఎన్నారై కావడంతో పెళ్లి సంబరం అంబరాన్ని అంటింది. స్నేహితులు, కుటుంబ సభ్యులు డ్యాన్సులతో జోష్‌లో మునిగిపోయారు. ఈ సందర్భంగా తమ ఆనందాన్ని చాటుకునేందుకు బంధువుల్లో ఒకరు తుపాకిని గాలిలోకి పలు మార్లు కాల్చాడు. ఈ క్రమంలో ఓ వ్యక్తికి తగలడంతో తుపాకి గురి తప్పింది. తూటా నేరుగా వెళ్లి పెళ్లి కొడుకు గుండెలను చీల్చేసింది. వెంటనే అప్రమత్తమైన బంధువులు విక్రమ్‌ను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే అతడు మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. కాల్పులు జరిపిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు.

అనుకున్నది సాధించిన నితిన్ పటేల్

- అలక వీడిన వైనం
- నితిన్ పటేల్‌కు ఆర్థిక శాఖ కేటాయించినట్లు ప్రకటించిన సీఎం
- అమిత్ షా రంగంలోకి దిగడంతో సమస్య కొలిక్కి
- బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ సీఎం



గాంధీనగర్ : మొత్తానికి గుజరాత్ ఉప ముఖ్యమంత్రి నితిన్ పటేల్ అనుకున్నది సాధించారు. ముఖ్యమైన శాఖలు తనకు దక్కనందుకు అలక బూనిన ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించకుండా ఉండిపోయారు. ముఖ్యమంత్రిగా విజయ్ రూపానీ ప్రమాణ స్వీకారం చేసి వారం రోజులైనా కాక ముందే లుకలుకలు బయటపడడంతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా రంగంలోకి దిగారు. ఆయన నచ్చజెప్పడంతో నితిన్ పటేల్ శాంతించారు. ఆర్థిక శాఖ ఇస్తామని చెప్పడంతో చల్లబడిన ఆయన డిప్యూటీ సీఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించేందుకు ముందుకు వచ్చారు. అమిత్ షా తనతో మాట్లాడారని, డిప్యూటీ సీఎం సహా తన స్థాయికి సరిపడే మరి రెండు మంత్రిత్వశాఖలు ఇస్తానని హామీ ఇచ్చారని నితిన్ పటేల్ మీడియాకు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే తన నియోజకవర్గమైన మెహసానా వెళ్లి మద్దతుదారులను కలిశారు. ఆ వెంటనే సీఎం రూపానీ మాట్లాడుతూ, నితిన్ పటేల్‌కు ఆర్థిక శాఖ కేటాయించినట్టు తెలియజేశారు. కాగా, అంతకు ముందు నితిన్ పటేల్ మాట్లాడుతూ, ఏ మంత్రిత్వశాఖ ఇస్తారన్నది తనకు ముఖ్యం కాదని, ఆత్మ గౌరవమే ముఖ్యమని పేర్కొన్నారు. తనకు గౌరవనీయమైన పదవులు ఇవ్వాలని, లేదంటే కేబినెట్ నుంచి తొలగించాలని అధిష్ఠానానికి తేల్చి చెప్పినట్టు పటేల్ వివరించారు. బీజేపీకి తాను 40 ఏళ్లుగా విశ్వాసపాత్రుడిగా, క్రమశిక్షణ కలిగిన సైనికుడిలా ఉన్నానని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఆర్థిక, పట్టణాభివృద్ధితో పాటు పలు శాఖలు నిర్వహించిన పటేల్‌కు ఈసారి ప్రాధాన్యం లేని శాఖలు కేటాయించారు. దీంతో అలక బూనిన ఆయన బాధ్యతలు స్వీకరించలేదు.

నన్ను రెచ్చగొట్టవద్దు ప్లీజ్.. రాజకీయాల్లోకి వస్తా: ప్రకాశ్ రాజ్

- రాజకీయాలు చాలా కష్టమైన పని అన్న విలక్షణ నటుడు
- రెచ్చగొడితే మాత్రం రాజకీయాల్లోకి రాక తప్పదని వ్యాఖ్య
- బెంగళూరు ప్రెస్ క్లబ్ నుంచి ఉత్తమ వ్యక్తి అవార్డు స్వీకరణ
- 'రండి.. నాతో చేతులు కలపండి'



బెంగళూరు : తనను పదేపదే రెచ్చగొట్టవద్దని, అలా చేస్తే రాజకీయాల్లోకి వస్తానని ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ అన్నాడు. రాజకీయాలంటే తనకు ఏమాత్రం ఆసక్తి లేదని, అవి చాలా కష్టమైనవని, అయితే, ఊరికే రెచ్చగొడితే మాత్రం రాజకీయాల్లోకి వస్తానని అన్నాడు. ఆదివారం బెంగళూరులో ప్రెస్ క్లబ్ ఆఫ్ బెంగళూరు నుంచి 2017 సంవత్సరానికి గాను ఉత్తమ వ్యక్తి అవార్డు అందుకున్న అనంతరం ప్రకాశ్ రాజ్ మీడియాతో మాట్లాడాడు. బెంగళూరును బెందకాళూరు అని కూడా పిలుస్తారని, శాంతికి భంగం కలిగించి అశాంతి సృష్టించాలనుకునే వారి వ్యాఖ్యలు ఇక్కడ సాగవని హెచ్చరించాడు. ప్రకాశ్ రాజ్ ఇటీవల రాజకీయాల గురించి తరచూ మాట్లాడుతున్నాడు. బెంగళూరులో ప్రముఖ జర్నలిస్టు గౌరీ లంకేశ్ హత్య తరువాత రాజకీయాల గురించి మాట్లాడడం మొదలుపెట్టాడు. లంకేశ్ హత్య విషయంలో కేంద్రం ఉదాసీనంగా వ్యవహరిస్తోందంటూ బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించాడు. ఆ తరువాత అడపాదడపా ప్రభుత్వంపై విమర్శలు చేస్తూనే ఉన్నాడు. ఇటీవల జరిగిన గుజరాత్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన తరువాత ప్రధాని నరేంద్ర మోడీకి శుభాకాంక్షలు చెబుతూనే ఈ విజయంతో మీరు నిజంగా హ్యాపీగా ఉన్నారా అని ప్రకాశ్ రాజ్ ప్రశ్నించాడు. రాజకీయ ఆరంగ్రేటం గురించి ప్రకటన చేసి 24 గంటలు గడవక ముందే తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ క్షేత్ర స్థాయి పనులను ప్రారంభించేశాడు. వెబ్‌సైట్, యాప్‌ను లాంచ్ చేస్తూ ఫ్యాన్స్‌కు ఆహ్వానం కూడా పంపాడు. ఈ మేరకు రజనీమంద్రమ్.కామ్ పేరుతో ఓ వెబ్‌సైట్‌ను ప్రారంభించి అందులో రజనీ ప్రసంగం వీడియోను ఉంచారు. తన రాజకీయ ప్రవేశాన్ని స్వాగతించిన అభిమానులను ఆయన ధన్యవాదాలు తెలిపారు. మంచి మార్పు కోసం ఫ్యాన్స్, తమిళ ప్రజలు ఏకతాటిపైకి రావాలని. పార్టీలో వాలంటరీలుగా చేరాలని ఆయన పిలుపు ఇచ్చాడు. రజనీ మంద్రమ్ పేరుతోనే యాప్‌ను కూడా లాంచ్ చేశారు. అన్నీ బాగానే ఉన్నా పార్టీ పేరును ప్రకటించకుండానే ఈ హడావుడి చేస్తుండడం కొసమెరుపు. కాగా, సుమంత్ రామన్ అనే రాజకీయ విశ్లేషకుడు రజనీ పొలిటికల్ ఎంట్రీని స్వాగతిస్తూ అవసరమైతే రజనీకి సలహాలు ఇస్తానని ముందుకు రావడం విశేషం.

టిక్కెట్ లేని ప్రయాణం వల్లే రైల్వేకు నష్టాలు



న్యూఢిల్లీ : జాతీయ రవాణా వ్యవస్థ అయిన రైల్వేల్లో నిత్యం లక్షల మంది ప్రయాణిస్తుంటారు. అయితే, వీరిలో కొందరు టిక్కెట్ లేకుండానే ప్రయాణాలు చేస్తుంటారు. అలా దొరికిన వారికి రైల్వే అధికారులు జరిమానా విధిస్తారు. కొందరైతే అధికారుల కళ్లు గప్పి దర్జాగా ప్రయాణిస్తుంటారు. ఇలాంటి వారి సంఖ్య నానాటికీ పెరిగిపోతోందని పార్లమెంటరీ ప్యానెల్ ఆందోళన వ్యక్తం చేసింది. వీరి వల్లే రైల్వే శాఖకు నష్టాలు వస్తున్నాయని పేర్కొంది. రైల్వే కన్వెన్షన్ కమిటీ ఇటీవల దేశవ్యాప్తంగా రైల్వే జోన్లలో తనిఖీలు చేపట్టి నివేదిక తయారుచేసింది. ఈ నివేదికను రైల్వే శాఖ పార్లమెంట్‌కు సమర్పించింది. దీని ప్రకారం, 2016-17లో రెండు కోట్ల మందికి పైగా టిక్కెట్ లేకుండా రైలులో ప్రయాణించిన వారిని అధికారులు గుర్తించారు. వారి నుంచి రూ. 935.64 కోట్లు జరిమానా వసూలు చేశారు. ఇందులో సెంట్రల్ రైల్వే జోన్‌లో ఎక్కువగా రూ. 125.13 కోట్ల రికవరీ జరిగింది. ఇక ఉత్తర రైల్వే జోన్‌లో రూ. 116.52 కోట్లు, పశ్చిమ రైల్వేలో రూ.8 4.09 కోట్లు, తూర్పు మధ్య రైల్వేలో రూ. 75.52 కోట్లు, ఈశాన్య రైల్వే జోన్‌లో రూ. 60.80 కోట్లు టిక్కెట్ లేకుండా ప్రయాణించిన వారి నుంచి రికవరీ చేశారు. ఇక మిగతా జోన్లలో రూ. 50 కోట్ల కంటే తక్కువ మొత్తం రికవరీ అయింది. ఉత్తర రైల్వేలో ఎక్కువగా 26.40 లక్షల మంది టిక్కెట్ లేకుండా పట్టుబడ్డారు. ఆ తరువాత దక్షిణ మధ్య రైల్వేలో 25.86 లక్షల మంది, సెంట్రల్ రైల్వేలో 24.24 లక్షల మంది, పశ్చిమ రైల్వేలో 20.24 లక్షల మందిని టిక్కెట్ లేని ప్రయాణికులుగా గుర్తించినట్లు నివేదికలో పేర్కొన్నారు. సాధారణంగా ఎవరైనా టిక్కెట్ లేకుండా రైళ్లలో ప్రయాణిస్తే టిక్కెట్ ధరతో పాటు రూ. 250 కలిపి జరిమానాగా విధిస్తారు. ఫ్లాట్‌ఫామ్ టిక్కెట్ లేకపోయినా ఆ ధరతో పాటు రూ. 250 తీసుకుంటారు. అయితే, ఇందులోనూ అవినీతి జరుగుతోందని పార్లమెంటరీ ప్యానెల్ ఆందోళన వ్యక్తం చేసింది. టిక్కెట్ లేకుండా ప్రయాణించేవారిని గుర్తించేందుకు రైల్వే శాఖ వెంటనే అధునాతన చర్యలు తీసుకోవాలని సూచించింది.

న్యూ ఇయర్ వేడుకలకు వెళుతూ మృత్యు ఒడికి చేరుకున్న 12 మంది



శాన్‌యోజె : న్యూ ఇయర్ నేపథ్యంలో సరదాగా గడిపి, పార్టీ చేసుకోవడానికి కోస్టారికాలోని శాన్ యోసె పరిసర ప్రాంతాలకు వెళుతుండగా విమాన ప్రమాదంలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఉన్నారు. గునాక్యాస్ట్ ప్రాంతంలోని ఓ కొండ ప్రాంతంలో విమానం కుప్పకూలిందని అక్కడి అధికారులు చెప్పారు. ఆ విమానం ప్రైవేట్ విమానయాన సంస్థ నేచర్ ఎయిర్ చార్టర్‌కు చెందిందని తెలిపారు. మృతుల్లో పది మంది అమెరికా వాసులు, మరో ఇద్దరు కోస్టారికాకు చెందినవారు ఉన్నారని తెలిపారు.

ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి మరి నలుగురికి తీవ్ర గాయాలు

బెంగళూరు : కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా దేవుడి దర్శనం కోసం వెళుతుండగా కారు అదుపు తప్పి పల్టీలు కొట్టిన ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి చెందారు. మృతులలో ఇద్దరు చిన్నారులు ఉన్నారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన తుమకూరు జిల్లా కుణిగల్ తాలూకాలో ఉన్న గవిమఠం సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. చౌడనకుప్పె గ్రామానికి చెందిన ఒక కుటుంబం ఐదు సంవత్సరాలుగా మాండ్యా నగరంలో నివాసం ఉంటున్నారు. వారు కొత్త కారు కొనుగోలు చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా దైవ దర్శనంతో పాటు కారుకు పూజ చేయించేందుకు సోమవారం ఉదయం కొరటిగెరె తాలూకాలో ఉన్న గురవనహళ్లిలోని మహాలక్ష్మి ఆలయానికి వెళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. గవిమఠం సమీపంలో రోడ్డుపై చిన్న పాప అడ్డంగా రావడంతో డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. దాంతో కారు పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న సిద్దూజీరావు (60), ఉషాబాయి (35), కీర్తన (7), హితేష్ (3), భువన (16) అక్కడికక్కడే మృతి చెందారు. హరీష్‌రావు, సతీష్, నవీన్, అశ్విని తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు క్షతగాత్రులను బెంగుళూరు ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న కుణిగల్ ఎస్ఐ పుట్టెగౌడ, పోలీసు సిబ్బంది సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనలో కారుకు అడ్డంగా వచ్చిన చిన్నారి కూడా తీవ్రంగా గాయపడింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

S & D

పాక్‌తో ఎట్టి పరిస్థితుల్లోనూ ద్వైపాక్షిక క్రికెట్ సీరీస్ ఆడే ప్రసక్తే లేదు

● తేల్చి చెప్పిన సుష్మా స్వరాజ్ ● తటస్థ వేదిక మీద కూడా ఇరు జట్ల మధ్య మ్యాచ్‌లు జరగవు ● సరిహద్దు వద్ద హింస పెరుగుతున్న నేపథ్యంలో నిర్ణయాలు ● ఇరు దేశాలను ఒకే గ్రూపులో పెట్టవద్దని గతంలోనూ ఐసీసీని కోరిన బీసీసీఐ

న్యూఢిల్లీ : పాకిస్తాన్ తరచూ కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడుస్తున్న నేపథ్యంలో ఇప్పటికే భారత్, పాక్‌మధ్య క్రికెట్ మ్యాచ్‌లు జరగని విషయం తెలిసిందే.

గ్లోబల్ టోర్నమెంట్లలోనూ ఇరు దేశాలను ఒకే గ్రూవులో పెట్టవద్దని బీసీసీఐ కూడా గతంలో ఐసీసీని కోరింది. తాజాగా కుల్‌భూషణ్ జాదవ్ విషయంలో పాక్ వ్యవహరించిన తీరుతో మరింత అగ్గి రాజుకుంది. ఆ దేశంతో ఎట్టి పరిస్థితుల్లో ద్వైపాక్షిక క్రికెట్ సీరీస్ ఆడే ప్రసక్తే లేదని విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్వరాజ్ మరోసారి తేల్చి చెప్పారు. తాజాగా ఆమె ఓ సమావేశంలో మాట్లాడుతూ ఈ విషయాన్ని స్పష్టం చేశారు. తటస్థ వేదిక మీద కూడా ఇరు జట్ల మధ్య మ్యాచ్‌లు జరగవని అన్నారు. సరిహద్దు వద్ద హింస పెరుగుతున్న నేపథ్యంలో ఇటువంటి నిర్ణయం తీసుకున్నారు.



పెద్ద కంపెనీలకు పొంచి ఉన్న ముప్పు

- పాస్‌వర్డ్‌లో అంకెలు, పేర్లతో జాగ్రత్త .!
- పాస్‌వర్డ్ మార్చాలంటున్న నిపుణులు
- సైబర్ నేరాల కట్టడికి ప్రత్యేక బృందాలు
- అన్ని దేశాల్లోనూ తప్పని హ్యాకర్ల బెడద



(హైదరాబాద్,క్రైం బ్యూరో): ఒకప్పుడు ఒకే ఊరిలో తరచూ వరుస దొంగతనాలు జరిగితే దొంగలు బాబోయ్ దొంగలు అంటూ బెంబేలెత్తిపోయేవారు. అలాగే ఇటీవల కాలంలో దేశంలో సైబర్ నేరాలను పరిశీలిస్తే హ్యాకర్లు బాబోయ్ హ్యాకర్లు అనక తప్పేలా లేదు. నేరస్తులు ఆత్యాధునిక సాంకేతిక పరిజానంతో మోసాలకు పాల్పడుతున్నారు. కంప్యూటర్ యుగంలో సైలెంట్ సైబర్ నేరాలు చోటు చేసుకుంటున్నాయి. కొత్త పుంతలు తొక్కుతున్న సాంకేతిక విప్లవంలో చోరమహాశయులు కొత్త మార్గాలు వెతుక్కుంటున్నారు. వెరసి విలువైన సమాచారం, కీలకమైన రహస్యాలను చేజిక్కించేకునేందుకు వెబ్‌సైట్లలోకి చొరబడుతున్నారు. ఇటీవల కాలంలో ప్రముఖ కంపెనీలకు చెందిన పేరుతో లక్షలాది రూపాయలు హ్యాకర్లు, సైబర్ నేరగాళ్లు దండుకున్న విషయం విధితమే. పేరుగాంచిన కంపెనీల పేర్లను తారుమారు చేసి నిరుద్యోగులను నిలువునా మోసగించారు. ఇటీవల కాలంలో ఆ ఆర్మీ అధికారికి ఫేస్‌బుక్ ద్వారా ఓ యువతి వలవేసి దేశానికి చెందిన సైనిక రహస్యాలను దక్కించుకునే యత్నాలు చేసిన విషయం తెలిసిందే. ఇలా దేశంలోని కీలక వెబ్‌సైట్లకు హ్యాకర్ల నుంచి ముప్పు పొంచివుంది. ఈ నేపథ్యంలో దేశంలోని కీలక వెబ్‌సైట్లను కష్టకాలం వచ్చిపడింది. ఉగ్రవాదులు వెబ్‌సైట్లపై దాడీ ప్రారంభించారు. హ్యాకర్లను రంగంలోకి దింపారు. బాంబు దాడులే కాదు, కిడ్నాప్‌లు, హత్యలు కాల్పులకు తెగబడటం సారధారణ విషయం. అయితే భారతదేశ ఐటి రంగంపై యుద్ధం చేయడం మాత్రం ప్రత్యేక విషయం. భారత్ వెబ్‌సైట్లలోనికి అక్రమంగా చొరబడి అక్కడి విషయాలను సంగ్రహించడమే కాకుండా అందులో అనసవరపు విషయాలను జొప్పిస్తున్నారు.



ఇలాంటి హ్యాకింగ్‌తో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కాగా హ్యాకింగ్ బెడద అన్నది భారతదేశంలోనే కాదు అగ్రదేశాలల్లో సైతం హ్యాకింగ్ బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కీలకమైన సైనిక దళాలు, దేశ భద్రత వంటి కీలకమైన అంశాలకు సంబంధించిన ముఖ్య రహస్యాలను హ్యాకర్లు తస్కరించడం జరుగుతోంది. హ్యాకింగ్ జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికీ హ్యాకర్లు మరింత రెచ్చిపోతున్నారు. అధునిక సాంకేతిక పరిజానంతో హ్యాకింగ్‌కు పాల్పడుతూనే వున్నారు. గతంలో కంప్యూటర్ వినియోగించే సమయంలో రక్షణ కోసం వాడే పాస్‌వర్డ్స్, ఇతరాత్ర జాగ్రత్తలు ఎలా ఉంటాయో వాటిని కనుగొని వెబ్‌సైట్లలోకి చొరబడే అవకాశాలున్నాయి.

హ్యాకింగ్‌లో ఆరితీరేని వారు ఇతరుల వెబ్‌సైట్లలోకి సులభంగా వెళుతున్నారు. ఇందుకోసం ఎప్పటికప్పుడు ఆధునిక టెక్నాలజీలను వారు ఉపయోగిస్తున్నారు. తొలినాళ్లలో హ్యాకింగ్ అన్నది నేరంగా పరిగణించేవారు కాదు. ఇదేదో సరదాకు చేసిన పనిగా, అకతాయిల పనిగా భావించేవారు. అయితే దేశ భద్రతకు సంబంధించిన అంశాల్లో చొరబడటం, వేరొకరి విలువైన సమాచారాన్ని తస్కరించడం, లేదా వ్యాపార రహస్యాలను బట్టబయలు చేయడం, ఆయా కంపెనీల పేరిట పెద్దఎత్తున ఆర్థిక లావాదేవీలను దారి మళ్లించడంలాంటి నేరాలు చోటుచేసుకుంటున్నాయి. దీంతో కంప్యూటర్ రంగంలోని నిపుణులతోపాటు ప్రభుత్వాలు సైతం హ్యాకింగ్ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే వివిధ దర్యాప్తు సంస్థలు ప్రత్యేకంగా హ్యాకర్ల ఆచూకీ తెలుసుకుని కఠినంగా శిక్షించేందుకు సమాయత్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో హ్యాకర్లను శిక్షించేందుకు కొన్ని కొత్త చట్టాలు సైతం రూపొందించారు. ఆత్యాధునిక సాంకేతిక పరిజానంతో హ్యాకర్లు సమాచారాన్ని తెలుసుకుని శిక్షించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్ర వెబ్‌సైట్లలో చొరబడిన వారి వివరాలు తెలుసుకునేందుకు రెండు రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వాలు సిఐడి విభాగంలో ఉన్న ప్రత్యేక సైబర్ నేరాల విభాగానికి అప్పగించింది. ఇటీవల కాలంలో సైబర్ క్రైంలకు సంబంధించి తెలుగు



రాష్ట్రాల సిఐడి అధికారులు ఉత్తమ ఫలితాలు సాధించారన్నది సమాచారం. ఒక్క భారతదేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో హ్యాకర్ల భరతం పట్టేందుకు ఆయా దేశాలు ప్రత్యేక నిఘా వర్గాలను రంగంలోకి దింపాయి. అలాగే దర్యాప్తు ఏజెన్సీలు సైతం హ్యాకర్ల వేట సాగిస్తున్నాయి. 1990వ దశకంలో ఇంటర్‌పోల్, ఎఫ్‌బిఐ, ఎజిబి, సిఐఎ, ఎం15, యునైటెడ్ నేషన్స్ వింగ్ వంటి అనేక నిఘా విభాగాలు సైబర్ నేరాలపై దృష్టిసారించాయి. అదేవిధంగా నేరం జరిగిన అనంతరం నిందితుల కోసం గాలించడం కంటే ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలన్న దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయి. ప్రోగ్రామ్ క్రాక్ కాకుండా ఉండేందుకు ప్రత్యేక తరహాలు, పాస్‌వర్డ్స్ ముందే రూపొందించుకోవాలి, అలాగే సాధారణ మైన పదాలు, సంఖ్యలు ఉంటే త్వరగా హ్యాకింగ్‌కు గురవుతున్నాయని నిఘా వర్గాల వారు వె ల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొందరు తమ పేర్లు, తాము పనిచేస్తున్న శాఖల పేర్లు, అడ్మిన్, పాలసీ, ఫండ్స్, ఆర్డర్ వంటివి తరచూ ఉపయోగిస్తుంటారు.

దీనిని హ్యాకర్లు తక్కువ కాలంలో గుర్తించి పాస్‌వర్డ్ ఛేదించి వెబ్‌సైట్లలోకి దూరిపోతున్నారు. వైబ్‌సైట్లకు ఫైర్‌వాల్‌ను ప్రత్యేకంగా రూపొందించుకోవాలి. అదేవిధంగా కంప్యూటర్‌పై పూర్తిస్థాయి అవగాహన, ఇంతకూ హ్యాకింగ్ ఏ విధంగా జరుగుతుందన్న అంశంపై పరిజ్ఞానం తప్పనిసరిగ్గా ఉండాలి. వీటి భద్రత ఎంత వరకు ఉందన్న విషయాలను గ్రహించాలి. ప్రస్తుతం కంప్యూటర్ రంగంలో హ్యాకర్స్, నెట్‌వర్క్ గార్డియన్స్‌కు మధ్య ఒక విధంగా చెప్పాలంటే యుద్ధమే జరుగుతోందని చెప్పవచ్చు. వెబ్‌సైట్లను పరిరక్షించుకోవడానికి ఎన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నప్పటికీ హ్యాకర్లు అంతకంటే వేగంగా వెబ్‌సైట్లలోకి చొరబడుతున్నారు. హ్యాకర్ల బెడద నుంచి తప్పించుకోవడానికి అగ్ర రాజ్యాలు కోట్లాది డాలర్లు వెచ్చిస్తున్నాయి. ప్రస్తుత దేశ భద్రత కోసం రక్షణా రగంగానికి ఖర్చు పెడుతున్న విధంగానే కంపూటర్లు, తదితర సాంకేతిక పరికరాలను రక్షించుకోవడానికి అంతే ప్రాధాన్యత ఇవ్వవలసిన పరిస్థితులు దాపురించాయి.

చరిత్ర సృష్టించిన విదర్భ

తొలిసారి రంజీ ట్రోఫీ కైవసం



ఇండోర్: రంజీ ట్రోఫీ చరిత్రలో విదర్భ జట్టు చరిత్ర సృష్టించింది. ఇండోర్‌లోని హోల్కర్ మైదానంలో జరిగిన రంజీ ట్రోఫీ 2017-18 సీజన్ ఫైనల్‌లో ఢిల్లీ జట్టును మట్టికరిపించింది. తద్వారా 83 ఏళ్ల రంజీ చరిత్రలో తొలిసారి ట్రోఫీని కైవసం చేసుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో ఢిల్లీ 295 పరుగులు సాధించగా.. అనంతరం బ్యాటింగ్ చేసిన విదర్భ జట్టు అక్షయ్ వినోద్ వాడ్కర్ అజేయ శతకంతో 547 పరుగుల భారీ స్కోర్ సాధించింది. ఇక సెకండ్ ఇన్నింగ్స్ లో ఢిల్లీ 280 పరుగులు సాధించింది. ఆపై స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన విదర్భ ఒక వికెట్ కోల్పోయి అలవోక విజయాన్ని, తొలిసారి రంజీ ట్రోఫీని సొంతం చేసుకుంది. టోర్నీ ప్రారంభం నుంచే సమిష్టి కృషితో విదర్భ జట్టు తన దూకుడును ప్రదర్శిస్తూ వస్తోంది.

కపిల్16 ఏళ్ల టెస్టు కెరీర్‌లో..

న్యూఢిల్లీ: కపిల్ దేవ్ అంటే ముందుగా గుర్తుకొచ్చేది వన్డే వరల్డ్ కప్. 1983లో కపిల్ దేవ్ సారథ్యంలోని భారత జట్టు వరల్డ్ కప్ గెలుచుకుని యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేసింది. వెస్టిండీస్‌తో జరిగిన ఫైనల్ పోరులో భారత్ 43 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి తొలిసారి ప్రపంచకప్‌ను అందుకుంది. ఇదిలా ఉంచితే, కపిల్ దేవ్‌కు టెస్టు కెరీర్‌లో కూడా ప్రత్యేక స్థానం ఉంది. మొత్తంగా 131 టెస్టు మ్యాచ్‌ల్లో పాల్గొన్న కపిల్ దేవ్.. తన 16 ఏళ్ల టెస్టు కెరీర్‌లో కేవలం ఒకే ఒక్క టెస్టు మ్యాచ్‌ను మిస్సయ్యాడు. 1978 టెస్టు కెరీర్‌ను ఆరంభించిన కపిల్ దేవ్ వరుసగా 66 టెస్టులకు ప్రాతినిధ్యం వహించాడు. ఆపై ఒక టెస్టు మ్యాచ్‌కు దూరమైన తరువాత మళ్లీ వరుసగా 65 టెస్టుల్లో పాల్గొన్నాడు ఈ హరియాణా హరికేన్. అది కూడా సరిగ్గా 33 ఏళ్ల క్రితం. 1984, డిసెంబర్ 31వ తేదీన కోల్‌కతాలో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు మ్యాచ్‌కు కపిల్ దూరమయ్యాడు. అదే అతను మిస్సయిన ఏకైక టెస్టు మ్యాచ్‌గా రికార్డు పుస్తకాల్లోకెక్కింది. మొత్తంగా తన టెస్టు కెరీర్‌లో 8 సెంచరీలు, 27 హాఫ్ సెంచరీలతో 5,248 పరుగులు సాధించాడు. ఇక్కడ అతని స్ట్రైక్‌రేట్ 94.76గా ఉండటం మరో విశేషం. ఇక బౌలింగ్‌లో 29.65 యావరేజ్‌తో 434 వికెట్లను కపిల్ సాధించాడు. 1994లో హమిల్టన్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు మ్యాచ్ కపిల్‌కు చివరి టెస్టు మ్యాచ్.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33 . PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·